అతివల కాంక్షలకు
అత్యంతపట్టీ అతివెత్త ఫ్యాన్సీ
సారీస్, సల్వార్ సూట్స్
నూతనవిధానం
VEEYES
కళాక్షేత్ర, ఆకాంక్షప్రింట్స్, వెల్‌వెట్ డ్రేస్, మైసూర్ సిల్క్,
సౌత్ సిల్క్, విత్‌ఫ్లాజ్, కంచి ప్రింట్స్ మరియు
కాటన్ సారీస్, బిజిలిజీ, డ్రేస్ సల్వార్ సూట్స్
ఆకాంక్ష
సారీస్
మానస మేడపైన
బీసెంట్‌రోడ్, విజయవాడ-2.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

322143

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

విజయవాడ గురువారం 3-8-89 సంపుటం 76 సంచిక 123 పుటలు.8 వెల.రు.1.30పైసలు

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న పురపాలకశాఖామంత్రి శ్రీ వడ్డి రంగారావు, కమీషనర్ శ్రీ రాజీవ్ శర్మ

పట్టణపాలనకుపరిపుష్టి : చట్టంసవరణ

విజయవాడ, ఆగస్టు 2 (నవవార్త): రాష్ట్రంలో పురపాలక సంఘాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సవరణలతో ఒక బిల్లు తీసుకురానున్నట్లు మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ వడ్డి రంగారావు అన్నారు.

బుధవారం విజయవాడ నగరపాలక సంస్థ సమావేశం హాలులో నగరపాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లతో జరిగిన చర్చా సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ, మున్సిపాలిటీలకు ప్రభుత్వ నిధుల గురించేగాక పన్నులు పెంచుకునే అంశం కూడా అందులో వుండవచ్చని తెలిపారు. మున్సిపాలిటీలకు అధికారాల విషయం కూడా ఆ బిల్లులో పొందు పరచడం జరుగుతుందని మంత్రి అన్నారు.

విజయవాడ నగరంలో భూగర్భ డ్రైనేజి పథకానికి 36 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ, రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కూడా 500 కోట్ల రూపాయల వ్యయంతో ఈ భూగర్భ డ్రైనేజి పథకాల అమలుకు కృషి చేస్తున్నామని శ్రీ వడ్డి అన్నారు. వీటన్నిటికీ నిధులు ప్రపంచ బ్యాంకు నుంచి సహాయానికై కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వివరించారు.

సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పామంతపూడి నరసరాజు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం మున్సిపాల్టీల బిల్లు తెచ్చేలోపే ఈ సవరణల బిల్లు వస్తుందని కూడా ఆయన తెలిపారు. రాష్ట్రంలో 232 నీటి సరఫరా పథకాలకు, డ్రైనేజి పథకాలకు కూడా ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయాన్ని కోరామని ఆయన తెలిపారు

సమావేశంలో నగరపాలక సంస్థ పరిధిలోనున్న సమస్యల్ని మంత్రి దృష్టికి తెస్తూ, నగర మేయర్ శ్రీ జంధ్యాల శంకర్ తరపున సభా నాయకుడు శ్రీ మహాదేవు రామారావు, సభాధ్యక్ష స్థానంలోని డిప్యూటీ మేయర్ శ్రీ కొణేజేటి కన్నయ్య ఒక వినతి పత్రం సమర్పించారు

అందులో వివరించిన సమస్యలపై మంత్రి వివరణ ఇస్తూ ప్రతి ఏటా వరదలకు గురిచేస్తున్న బుడమేరు వాగుకు శాశ్వత పరిష్కారం కోసం పార్టీ విభేదాలు విస్మరించి కృషి చేయవలసిందని శ్రీ వడ్డి కోరారు. బుడమేరు వాగును మొదలు నుంచి చివరిదాకా వెడల్పు చేయడం, లోతు తీయడంతోపాటు వాగును ఆక్రమించుకొని నిర్మాణాలు చేసిన ఇళ్లను తొలగించాలని ఆయన సూచించారు. ఈ విషయంలో నగర అభివృద్ధికి తోడ్పడడంలో ఎటువంటి రాజీ పడకుండా కార్పొరేషన్ పాలకులు పని చేయాలని కోరారు

గత వారంరోజులుగా వరద ప్రాంతాల్ని తాను సందర్శించానని, మొత్తం ఒక నివేదిక తయారుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంలోనే మంత్రి మండలి సమావేశంలో బుడమేరు వాగు వరద నివారణకు శాశ్వత పరిష్కారానికై తన వంతు బాధ్యత నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

గాంధీ మున్సిపల్ హైస్కూలును జూనియర్ కళాశాల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేసిందని, అయితే ఈ జూనియర్ కళాశాల సహకార రంగంలో స్థాపించుకోవడానికి అనుమతించిందని వచ్చే విద్యా సంవత్సరంలో ఈ జూనియర్ కళాశాలను ప్రారంభించుకోవ

(మిగతా 8వ పేజీలో)

వంశధారకు వరమివ్వండి

హైదరాబాద్, ఆగస్టు 2: శ్రీకాకుళం జిల్లాలో 40 వేల హెక్టార్ల ఆయకట్టుకు సైగా నీరందించే రు. 253 కోట్ల ఖర్చుతో కూడిన వంశధార ప్రాజెక్టు రెండవదశకు తక్షణం అనుమతి మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1987 జనవరి 15న న్యూఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ ఏర్పాటు చేసిన ఆంధ్ర, ఒరిస్సా ముఖ్యమంత్రుల సమావేశం, అనంతరం న్యూఢిల్లీలో 1988 ఏప్రిల్ 8వ తేదీన అధికార స్థాయి సమావేశం వివరాలను కేంద్ర జలవనరుల శాఖామంత్రి శ్రీ బి. శంకరానంద్‌కు వ్రాసిన ఒక లేఖలో శ్రీ రామారావు ప్రస్తావించారు.

ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో వచ్చిన అవగాహన ఆధారంగా, భవిష్యత్‌లో మరే విధమైన జాప్యం లేకుండా ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వంశధార ప్రాజెక్టు రెండవదశ అమలు వరచడానికి ముందుకు వెడుతున్నదని, 1989 మేలో కేంద్ర జల వనరుల సంఘానికి తెలియపర్చిందని శ్రీ రామారావు పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన పర్యావరణ కార్యాచరణ పథకాలు, పరివాహక ప్రాంత పునరావాస పథకాల గురించి ఇంతకు ముందే గత అక్టోబరులో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, అలాగే వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్యలకు సమాధానాలు కూడా ఈ ఏడాది జనవరిలో సమర్పించామని ముఖ్యమంత్రి తెలియచేశారు.

ఉత్తరాంధ్రకు జీవనదిగా వంశధారకు సమగ్రరూపం ఇవ్వాలని తమ ప్రభుత్వం భావిస్తోందని, ఈ ప్రాజెక్టుపై గత జూన్ నెల నాటికి రు. 4.18 కోట్లు ఖర్చు పెట్టామని ఆయన తన లేఖలో వివరించారు.

ఈ రెండవ దశ క్రింద నెరడి బ్యారేజి నిర్మాణం, 32 కిలో మీటర్ల వరద నీరు పారే కాలువ నిర్మాణం (నెరడి బ్యారేజి నుంచి హిరమండలం రిజర్వాయర్ వరకు), గొట్టా బ్యారేజి కుడివైపున ఉన్న చిన్న పాటి లోయవద్ద హిరమండలం రిజర్వాయర్ నిర్మాణం, 58 82 కిలో మీటర్ల మేరకు కుడికాలువ నిర్మాణం ఉంటుందని ముఖ్యమంత్రి వివరించారు.

హార్సా, ఆగస్టు 2: పోలిష్ మంత్రి జనరల్ జెస్లా కిస్టోజక్ ప్రధాన మంత్రిగా బుధవారం ఎన్నికయ్యారు. ఈయన ఎన్నికతో కమ్యూనిస్ట్ పార్టీకి విజయం లభించినట్లయింది. పార్లమెంటు దిగువసభలో ఆయనకు 273 ఓట్లు రావడంతో జనరల్ కిస్టోవిక్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ ప్రతివ్యూహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీపై విమర్శలు చేస్తూ, పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ, దాని మిత్రపక్షాలు మాజీ ఎం.పి.ల వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతివ్యూహాన్ని రూపొందించే ప్రయత్నంలో ఉందని ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా చేస్తున్న విమర్శలను ప్రజలెంత మాత్రం పట్టించుకోరని కాంగ్రెస్ వారు ధీమాగా చెపుతున్నప్పటికీ, ప్రతివ్యూహం పన్నాలనే నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు సైతం ప్రతిపక్ష నాయకుల వైఖరిని, శ్రీ ఎన్.టి.ఆర్. అనుసరిస్తున్న రాజకీయ వైఖరిని విమర్శిస్తూ కరపత్రాలు వేసి జనానికి పంచిపెట్టాలని, ప్రతిచోటా బహిరంగ సభ జరపాలని యోచిస్తున్నట్లు తెలిసింది

నిరాహారదీక్షలు

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని "దేశద్రోహి" అని అనడం క్షమించరాని నేరమని పేర్కొంటూ, అందుకు నిరసనగా వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు. నాయకులు కార్మికులు సచివాలయం ముందు ఒక రోజు నిరాహారదీక్ష చేస్తారు. నగర శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

పంచాయితీ బిల్లుకుజనతా సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : పార్లమెంటులో పంచాయతీరాజ్ బిల్లును జనతాపార్టీ సమర్థించనున్నది. అయితే రాష్ట్రాలపాక్షుల పరిరక్షణకు బిల్లులో కొన్ని సవరణలు చేయాలని కోరుతున్నది.

పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించబడింది. బిల్లుపై జనతాపార్లమెంటు సభ్యులు ఏ విధంగా ఓటు చేయాలో నిర్ణయించే బాధ్యతను ఆ సమావేశం కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు వదిలివేసినట్లు ఆ పార్టీ నేడు ఒక ప్రకటనలో తెలిపింది.

అధ్యాపకులకు యు.జి.సి. నియమావళి

న్యూఢిల్లీ, ఆగస్టు 2: అఖిలభారత విశ్వ విద్యాలయ, కళాశాల ఉపాధ్యాయసంఘం సమాఖ్య (ఎ.ఐ.ఎఫ్.యు.సి.టి.ఒ.)తో సంప్రదించి విశ్వవిద్యాలయ, కళాశాలలో ఉపాధ్యాయులకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి.) ఒక ప్రవర్తనా నియమావళిని తయారు చేసినట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి శ్రీ పి. శివశంకర్ బుధవారం రాజ్య సభలో తెలియజేశారు.

దాని ఆమోదానికై అన్ని విశ్వ విద్యాలయాలు, కళాశాలలకు పంపిణీ చేసినట్లు ఒక వ్రాతపూర్వక సమాధానంలో ఆయన వెల్లడించారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యార్థులు, కళాశాలలు, సమాజం పట్ల వారి ప్రవర్తన, విధుల గురించి ఆ ప్రవర్తనా నియమావళి మార్గదర్శక సూత్రాలను అందిస్తుందని ఆయన వివరించారు.

పాక్ అణూ కార్యక్రమం

పాకిస్తాన్, ఇజ్రాయిల్ దేశాల అణ్వాయుధ క్షిపణుల కార్యక్రమం వల్ల భారతదేశం తీవ్రంగా ఆందోళన చెందుతున్నదని విదేశాంగ మంత్రి శ్రీ పి వి నరసింహారావు రాజ్యసభలో నేడు ఒక వ్రాతపూర్వక సమాధానంలో చెప్పారు ఇందుకు సంబంధించిన పరిణామాలను ప్రభుత్వం సన్నిహితంగా గమనిస్తున్నదని ఆయన అన్నారు.

నాటో, వార్సా ఒప్పందాలలో లేని ఈ రెండు దేశాలు బాలిస్టిక్ క్షిపణులు, అణూ సాంకేతిక పరిజ్ఞానం రెండింటినీ కలిగి ఉన్నందున అణ్వాయుధ రహిత క్రమానికి పాక్, ఇజ్రాయిల్‌ల ప్రమాదం గురించి ప్రభుత్వం అంచనాపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

1989 ఏప్రిల్ 1వ తేదీ నాటికి సింగపూర్‌లో 1,840 మంది భారతయులున్నారని విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ నట్వర్‌సింగ్ రాజ్యసభలో చెప్పారు

ఏప్రిల్ నెలలో ఉగాండా హైకమిషన్ దౌత్యవేత్త నివాస ఆవరణలో డాట్‌హౌస్ నుంచి పోలీసులు 462 కిలోల చెరస్‌ను స్వాధీనపర్చుకున్నట్లు శ్రీ నరసింహారావు చెప్పారు.

మన దేశానికి అత్యాధునిక క్షిపణుల పరీక్షా సామగ్రిని అమ్మకం చేయడానికి అమెరికా తిరస్కరించినందుకు ఆ పరికరాన్ని దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేయాలని భారతదేశం నిర్ణయించిందని శ్రీ నరసింహారావు వెల్లడించారు.



మరో ఎం. పి. రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : అస్సాం గణ సంగ్రామ పరిషత్‌కు చెందిన శ్రీ భద్రేశ్వర్ తంతి లోక్‌సభ సభ్యత్వానికి నేడు రాజీనామా చేశారు. దీంతో బోఫోర్స్ వ్యవహారంపై రాజీనామా చేసిన ప్రతిపక్ష సభ్యుల సంఖ్య 101 కి చేరింది

తాను రాజీనామా చేయడానికి ముందు తన ప్రశ్నకు కార్మిక శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్ కె. మాలవ్యా సమాధానం కోసం శ్రీ తంతి కొద్దిసేపు వేచి ఉన్నారు మంత్రి సమాధానానికి సంతృప్తి పడని శ్రీ తంతి తాను రాజీనామా చేయడానికి కారణాలను వివరిస్తూ ఒక ప్రకటన చదివారు

ఈ ప్రకటన అధికారయుతం కాదని స్పీకర్ శ్రీ బలరాం జక్కర్ అనగానే శ్రీ తంతి తన రాజీనామా పత్రాన్ని సెక్రటరీ జనరల్‌కు అందజేసి సభనుండి వాకౌట్ చేశారు

చీరాలలోనిషేధఉత్తర్వులు

చీరాల, ఆగస్టు 2 (నవవార్త): చీరాల పట్టణంలో ప్రదర్శనలు, బహిరంగ సభలు నిషేధిస్తూ ఈనెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ పోలీసులు 144వ సెక్షన్ విధించారు

మంగళవారం నాడు ఆందోళన సందర్భంగా అరెస్టు చేసిన వారిలో 36 మందిపై 307 సెక్షన్ క్రింద పోలీసులు కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 15 రోజులుడిటెన్షన్ కస్టడీకి ఆదేశించారు. వీరిని బుధవారం తెల్లవారు జామున ఒక ప్రత్యేక బస్సులో వెల్లూరు తీసుకువెళ్లారు.

అరెస్టయిన వారిలో చీరాల రూరల్ మండల అధ్యక్షుడు శ్రీ దాదురాల శ్రీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎనిగల అశోక్ కుమార్, డి.సి.సి (ఐ) ప్రచార కార్యదర్శి శ్రీ అందే నరసింహారావు 9 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు శ్రీ కె శివరామకృష్ణయ్య శ్రీ అందెకత లింగేశ్వరరావు, తరవోల స్వామి ఉన్నారు. అరెస్టులు గురించి పోలీసులు ఎటువంటి సమాచారం అందలేదు.

పట్టణంలో బుధవారం పరిస్థితి ప్రమాదకరంగా ఉంది

ఇదిలా వుండగా ఎన్ ఎస్ యు ఐ రిక్షా వర్కర్స్ యూనియన్ మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలపై లారీచార్జిని ఖండించారు

శ్రీ రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా శ్రీ దివులా నాగేశ్వరరావు, శ్రీ వెంకయ్య నాయుడు నేతృత్వాన తెలుగుదేశం కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలకు ఆగ్రహావేశాలు కలిగించాయని టి.డి.పి ఉపాధ్యక్షులు శ్రీ కె. శేషయ్య ఆరోపించారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై పాశవిక లాఠీ ఝుళిపించి, వారిపై బనాయిస్తున్న తప్పుడు కేసులను ఆయన ఖండించారు.

శ్రీశైలంవద్ద భయపెడుతున్న నీటిమట్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2. తుఫాన్ తాలూకు భీకర భీభత్సప్రళయం తగ్గినా, ఇంకా శ్రీశైలం ప్రాజెక్టులో వరద నీటి వెల్లువ విపరీతంగా ప్రవహించటం వల్ల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, నీటి మట్టం గంట గంటకు శరవేగంగా పెరుగుతున్నందు వల్ల పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వరద, సహాయ పునరావాస కమీషనర్ శ్రీ టి గోపాలరావు నేడిక్కడ వెల్లడించారు

వెనుతుఫాన్ తాకిడి తగ్గినా, వరదల వెల్లువ తాలూకు భీభత్సం కొంతమేరకు శాంతించగా, రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులలోని నీటి మట్టాలలో పెద్ద మార్పులు రాలేదు రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల నీటి మట్టాల వివరాలు ఈ ఉదయం 6 గంటల సమయానికి ఇలా ఉన్నాయని శ్రీ టి గోపాలరావు బుధవారం విలేఖరులకు తెలిపారు.

అయితే ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో నీటి ప్రవాహం ప్రమాదం గానుందని, నాగార్జునసాగర్‌లో నీటిమట్టం క్రమంగా తగ్గుతోందని శ్రీ గోపాలరావు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా వరదల తాకిడికి మొత్తంలో 1,70,337 ఇళ్లు నాశనమయ్యాయని, అయితే ఇంతవరకు 108 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించామని ఆయన అన్నారు. కాగా వరద సహాయక చర్యల్లో భాగంగా 688 క్యాంపులను నిర్వహించామన్నారు.

వరద ప్రాంతాల నుంచి రక్షిత ప్రదేశాలకు ఇంతవరకు 4,27,054 మందిని చేరవేశామని తెలిపారు రాష్ట్రంలో వరదల వల్ల దెబ్బతిన్న గ్రామాలు 5,677 పట్టణాలు 8. పశ్చిమ గోదావరి జిల్లాలో 6 పట్టణాలు, విజయవాడ, హైదరాబాద్ అని ఆయన అన్నారు.

కాగా వరద నీటిలో పూర్తిగా మునిగిపోయిన గ్రామాలు 545 అయితే, భీమవరం ప్రాంతంలో ఇంకా 3 గ్రామాలు నీటిలోనే ఉన్నాయని చెప్పారు.

వరద బాధితులకు ఇప్పటివరకు 170 టన్నుల బియ్యం సరఫరా చేశామని, ఒక్కొక్క కుటుంబానికి 10 కె జి ల చొప్పున అందించామని అన్నారు వైద్య సదుపాయం కోసం 4,44,075 టీములను ఆయా దెబ్బతిన్న ప్రాంతాలకు పంపామని చెప్పారు పశువుల వైద్యం కోసం 197 ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికపై, శరవేగంతో సాగుతున్నాయని, ఇంతవరకు సహాయక, పునరావాస కార్యక్రమాల కోసం 13 కోట్ల 80 లక్షల రూపాయలను మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు.

నీటి పారుదల శాఖ వారికి రు 44 05 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు రు 81 కోట్లు, పంచాయితీ రాజ్ శాఖకు 137 కోట్లు, మత్స్య శాఖకు 14 లక్షలు నష్టం వచ్చిందని ఆయన చెప్పారు

అష్టపది

అల్లుడెవరు? కొడుకెవ్వరు?
బంధుజనం ఒకమాయ!
ఆత్మానందస్వామికి
సర్వం విష్ణుమాయ!!

పరిసలతో సంబోధన
బ్రహ్మార్థులతాగ్రహం!
పరాజేయికావలెనా
సత్వరమే సమగ్రహం!!

- మధుర

వాజ్‌పేయికి పిల్లను చూడ్డురూ!

న్యూఢిల్లీ, ఆగస్టు 2: పార్లమెంటు వర్షాకాల సమావేశంలో బుధవారంనాడు విమర్శల పిడుగులకు బదులు నరసచతురోక్తుల చిరునగవుల మెరుపులుమెరిశాయి. ప్రస్తుత సమావేశంలో ఇటువంటి ఉల్లాసకరమైన దృశ్యం రాజ్యసభలో కనిపించింది. రాజ్యసభలో చిరునవ్వుల పూలుపూయించిన కీర్తి బి.జె.పి. నాయకుడు శ్రీ అటల్ బిహారీవాజ్‌పేయికి దక్కాలి.

ప్రశ్నోత్తరాల సమయం నడుస్తోంది. మహిళలకోసం జాతీయ ప్రణాళికలో చేసిన సిఫార్సులు గురించి బ్రహ్మచారి అయిన శ్రీ వాజ్‌పేయి అడగడంతో సన్నివేశం ప్రారంభమైంది. శ్రీ వాజ్‌పేయి ఈ ప్రశ్న అడిగి అడగకముందే సభలో కురువృద్ధుడైన శ్రీ ఎ.జి. కులకర్ణి కల్పించుకుంటూ మహిళల్లో శ్రీ వాజ్‌పేయి ప్రశ్నలు అడగడంలోని ఔచిత్యాన్ని ప్రశ్నించారు.

'ఆయన (శ్రీ వాజ్‌పేయి) ముందు వెళ్లి చేసుకొని ఈ ప్రశ్న వేయాలి' అని శ్రీ కులకర్ణి అనగానే అన్ని పక్షాల సభ్యుల ముఖాలపై నవ్వులు విరిశాయి

ఈ ప్రశ్న అడిగినందుకు శ్రీ వాజ్‌పేయిని అనర్హుడిని చేయాలని సభా నాయకుడు శ్రీ పి శివశంకర్ చలోక్తి విసిరారు.

సరిసోక్తులలో అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ భాగం పంచుకుంటూ, శ్రీ వాజ్‌పేయికి అమ్మాయిని చూడవలసిందిగా శ్రీ కులకర్ణిని కోరారు.

ఈ వయసులో నాకు పెళ్లెందుకు? అని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

శ్రీ వాజ్‌పేయి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడా

(మిగతా 8వ పేజీలో)

భావి ప్రధాని ఎన్టీఆర్ : గాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా పరాజయం పాలవుతుందని, జాతీయ ప్రజల ఘనవిజయం సాధిస్తుందనీ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతపు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ నాలి ముద్దు కృష్ణమనాయుడు జోస్యం చెప్పారు

బుధవారం మధ్యాహ్నం సచివాలయంలోని విలేకరుల సమావేశంలో శ్రీ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు భవిష్యత్తులో ప్రధాని కావడం తథ్యమనీ కూడా అన్నారు

మంగళవారం కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్ జనార్దనరెడ్డి శ్రీ రామారావుకు విమర్శించిన దానికి మాజీ మంత్రి బుధవారం స్పందించారు

మోతీలాల్ నెహ్రూ కుటుంబీకులు సంపదను దేశం కోసం త్యాగం చేసారన్న మాట వాస్తవమే అయినప్పటికీ ప్రస్తుతం శ్రీ రాజీవ్‌గాంధీ, ఫర్నాండెజ్ దారం చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా కలిపి చెల్లించవలసి వస్తుందన్నారు దేశాన్ని తాకట్టుపెట్టటంలా సరే అయిన ఖర్చు [illegible] కొట్టివేయమంటారనీ అన్నారు

'రాగ్' [illegible] నిధి వ్యతిరేకంగా [illegible] రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో 'ఫాగ్' [illegible] అంటూ కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ వైఖరిని ఆయన వివరించారు

రోజ్‌గార్ నిధుల పంచాయితీ బిల్లు అంతాపట్టి బూటకమనీ ఎన్నికల స్టంటనీ ఆయన విమర్శించారు

రోజ్‌గార్ నిధుల రాష్ట్రానికి మొత్తం 193 కోట్లు వస్తాయనీ అయితే [illegible] 50 [illegible] 19 [illegible] కోట్లు [illegible]

భూముల పంపిణీకి సమీక్షా సంఘాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 : : ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం 1973 క్రింద ప్రభుత్వ ఆదీనంలో వున్న మిగులు భూముల పంపిణీకి ప్రత్యేక ముమ్మర కార్యక్రమం క్రింద ప్రభుత్వ బంజరు భూముల పంపిణీకి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారి లేక సబ్ కలెక్టర్ అధ్యక్షతన మండల స్థాయి భూమి పంపిణీ సమీక్షా సంఘాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వుత్తర్వులు జారీ చేసింది. ఇంతకు పూర్వం ఈ సందర్భంగా అమలులో వున్న వుత్తర్వులను సవరించి తాజా వుత్తర్వులు జారీచేశారు. మండల స్థాయి సమీక్షా సంఘాలలో మండలాల లోని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ఇద్దరు సాంఘిక కార్యకర్తలు, షెడ్యూల్డ్ కులాల నుండి, షెడ్యూల్డ్ తెగల నుండి ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ఒక్కొక్క సభ్యుడు (గిరిజనులు లేని మండలాలలో ఒక మహిళనుగాని, వెనుకబడిన తరగతుల వ్యక్తిని గాని రెండవ షెడ్యూల్డ్ కులాల వ్యక్తిని నామినేట్ చేస్తారు.) మండలానికి చెందిన మండల ప్రజాపరిషత్తు అధ్యక్షుడు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు సభ్యులుగా వుంటారు. సంబంధిత మండల రెవిన్యూ అధికారి సభ్యుడు- కార్యదర్శిగా వ్యవహరిస్తాడు.

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం 1983 క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1986 జనవరి మండల స్థాయి భూముల పంపిణీ సమీక్షా సంఘాలను ఏర్పాటు చేసింది. మిగుల భూముల పంపిణీని సమీక్షించడం, ప్రత్యేక ముమ్మర కార్యక్రమం క్రింద ప్రభుత్వ బంజరు భూములు కేటాయించడం కొరకు ఈ సమీక్షా సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ సంఘంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు సభ్యత్వం ఇవ్వాలని ప్రభుత్వం విజ్ఞప్తులు అందాయి. వీటిని పరిశీలించి, వివిధ రాజకీయ పార్టీల నాయకులను సంప్రదించిన మీదట ప్రభుత్వం రాజకీయ పార్టీలకు సమీక్షా సంఘాల్లో సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించింది.

లోక్‌సభను రద్దుచేయాలి

విజయవాడ, ఆగస్టు 2 : బోఫోర్స్ తుపాకుల వ్యవహారంపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా చేయాలని లేదా సాధారణ ఎన్నికలకు వీలు కల్పిస్తూ లోక్‌సభను రద్దుచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. బుధవారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లోని ఒక ప్రత్యేక బోగీలో ప్రతిపక్షాలవారు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

లోక్‌సభను రద్దుచేసి , ఎన్నికలను ప్రకటించితే బోఫోర్స్ వ్యవహారం ప్రధాన అంశంగా ఉపయోగించుకుంటామని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, జనతాదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జైపాల్ రెడ్డిలు పేర్కొన్నారు చీరాల రైల్వే స్టేషన్‌లో మంగళవారం ముందుగా వధకం వేసుకుని కాంగ్రెస్‌వారు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపేశారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్(ఐ) కార్యకర్తలు హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని వారు ఖండించారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను కాంగ్రెస్‌వారు చీరాలలో ఆపడానికి ప్రయత్నించినప్పుడు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు శాంతియుతంగా, సంయమనంతో వ్యవహరించారని వీరు పేర్కొన్నారు.

బి.జె.పి. రాష్ట్ర విభాగం అధ్యక్షుడు శ్రీ ఎం.వెంకయ్యనాయుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ విభాగం మాజీ నాయకుడు శ్రీ పి. మాధవరెడ్డి, టి.డి.పి ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక గజపతిరాజు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెట్టెన పాటలతోను, మైక్రోఫోన్‌లతో ప్రత్యేక బోగీ కళకళలాడుతూ కనిపించింది.

టూనిస్, ఆగస్ట్ 2: అమెరికా నౌకాదళాధికారి లెఫ్టినెంట్ కర్నల్ విలియమ్స్ హెగ్గిన్స్ చనిపోవడానికి ఇస్రాయిల్ కారణమని పాలస్తీనా విమోచనాసంస్థ అత్యున్నత సలహాదారుడు ఒకరు వ్యాఖ్యానించారు.

మనుబోలు మండలంలో వేలాది ఎకరాల మునక

వెంకటగిరి, ఆగస్టు 2 (నవవార్త): మనుబోలు మండలంలో కల్లేరు వాగుకు సంబంధించిన ఇరిగేషన్ కాల్వ పొంగడంతో ఆరువేల ఎకరాలలో పంటలు నాశనమయ్యాయి.

మనుబోలు చెర్లపల్లి, ఒ పిడూరు లక్ష్మినారాయణపురం, కాగితాలపూర్ చెరువుల కింద ఈ పొలాలు ఉన్నాయి.

తమ పంటలను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతంలో రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తెనాలిలో రైళ్ళనిల్పివేత

గుంటూరు, ఆగస్టు 2 : (నవవార్త) : రాజీనామాలు చేసిన ప్రతిపక్ష పార్టీల ఎం.పి.లు, ప్రతిపక్ష పార్టీల నాయకులు వస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలును చీరాల ప్రాంతంలో కాంగ్రెస్‌కు చెందినవారు నిల్పివేసారన్న ఆరోపణతో తెనాలి రైల్వే స్టేషన్‌లో గంటల తరబడి నేతల కోసం ఎదురుచూస్తున్న వేలాది కార్యకర్తలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ నేటి సాయంత్రం 3 గంటల ప్రాంతంలో లొకాలో, తదితర రైళ్లను నిల్పివేశారు.

నాయకులకు స్వాగతం పల్కేందుకు నేటి ఉదయం 11 గంటలకే తె.దే., బి.జె.పి.లకు చెందిన వేలాది కార్యకర్తలు తెనాలి రైల్వే స్టేషన్‌కు చేరుకొన్నారు. గుంటూరు జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు, నాయకులు అక్కడికి చేరుకొన్నారు.

తమ నాయకులు వస్తున్న రైలును నిలిపివేశారని తెలిసి పట్టాలపై బైరాయింపు జరిపారు. పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో నాయకుల కోసం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

మాజీ మంత్రులు శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ, డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వర రావు, ఎం.ఎల్.ఏ. శ్రీ కొడాలి వీరయ్య ఉడా మాజీ చైర్మన్ శ్రీ నెల్లూరు గాంధీ, సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ శ్రీ మాలేతు సీతారామయ్య, బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు జిల్లా కార్యదర్శి శ్రీ భీమిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు శ్రీ గాలి సూర్యనారాయణ, శ్రీ జొన్నాదుల బాలసుబ్రహ్మణ్యం, శ్రీ అన్నవరపు మాణిక్యరావు తె.దే. నాయకులు శ్రీ రావి పాటి ఆంజనేయులు శ్రీ సంకురాత్రి రామారావు, శ్రీమతి కొల్లూరి దమయంతి, శ్రీ నన్నపనేని లింగారావు తదితరులు స్టేషన్‌కు పోజరైనారు.

తె.దే. మిత్రపక్షాల నాయకులు వస్తున్న రైలు నిల్పి వేయుట పట్ల తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి శ్రీమతి పాత్తూరి సీతమహాలక్ష్మి తీవ్రంగా విమర్శించారు.

రాజీవ్‌తో లంక మంత్రి మరోదఫా చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీలంక విదేశాంగమంత్రి శ్రీ రంజన్ విజేరత్నేతో నేడు రెండవసారి సమావేశమయ్యారు. భారత శాంతి దళాలను దశలవారీగా ఉపసంహరించుకోవడానికి తేదీలను నిర్ణయించడంలో ఏర్పడ్డ స్థబ్దతను ఛేదించడానికి వారిద్దరు నేడు సమావేశమయ్యారు.

ఇక్కడ జరుగుతున్న మంత్రిత్వ స్థాయి చర్చలకు సంబంధించి శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ఆర్. ప్రేమదాస ఒక సందేశాన్ని పంపించారు. ఆ సందేశాన్ని స్వీకరించిన కొద్ది సేపటికి శ్రీ రాజీవ్‌గాంధీని పార్లమెంటులోని ఆయన కార్యాలయంలో శ్రీ విజేరత్నే కలుసుకున్నారు.

శ్రీ విజేరత్నే వెంట ఉన్నత విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. పి. ఎస్. హమీద్‌కూడా ఉన్నారు.

ఘర్షణ తప్పింది

కొలంబో, ఆగస్టు 2: శ్రీలంక ప్రభుత్వం వివేకం, దౌత్యనీతి ప్రదర్శించి ఉంటే భారత్‌తో ఘర్షణ నవో ఇటీవల దేశంలో పలు సమస్యలు తొలగింపబడి ఉండేవని ఆ దేశ ప్రధాన ప్రతిపక్షమైన శ్రీలంక ఫ్రీడంపార్టీ అధినేత, మాజీ ప్రధాన మంత్రి అయిన శ్రీమతి సిరిమావో బండారు నాయకే అన్నారు.

చిట్ట చివరి క్షణంలో భారత్‌తో పెద్ద ఘర్షణ నివారింపబడినందుకు సంతోషంగా ఉన్నదని కొలంబోలో మంగళవారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

బాధితులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

ఏలూరు, ఆగస్టు 2 : వరదలు వచ్చి వారం రోజులు దాటినా బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎలాంటి సహాయం లభించలేదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అన్నారు.

శ్రీ రెడ్డి ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాధితులకు సహాయం త్వరితంగా అందాలంటే, ముఖ్యమంత్రి, తన సమాచార మంత్రులతో సహా వరద పీడిత ప్రాంతాల పర్యటిస్తూ అప్పటికప్పుడు. అధికార్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లోగడ ముఖ్యమంత్రిగా తాము ఉన్నప్పుడు ఒంగోలు, నెల్లూరు జిల్లాలకు ఇంతకంటే నష్టం హెచ్చుగా సంభవించింది. అప్పుడు తాము నడుంలోతు నీటిలో అధికార్ల కంటె ముందు నడుస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించామన్నారు.

చెన్నారెడ్డి ఆవేదన

ముఖ్యమంత్రి నిధులు కావాలని కేంద్రాన్ని అడగడం అసమర్థత అవుతుంది. ఆర్థికసహాయ సంఘం ఈ రాష్ట్రానికి రు. 7.5 కోట్లు ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపోయిన వార్ని ఆదుకునేందుకు ఇచ్చింది. ఆ సొమ్ము వెంటనే ఖర్చు చేయాలి. అందుకు వివిధ శాఖల ద్వారా నిబంధనల ప్రకారం ఎంత ఖర్చుచేస్తే అంత కేంద్రం ఇస్తుంది. అంతేకాని మొదటి నుండి కేంద్రం ఇవ్వటంలేదు అనే విమర్శ చేయడం ముఖ్యమంత్రికి అలవాటైందన్నారు. ఇళ్లపట్టాలున్నవారికి సహాయం అందుతుంది అంటున్నారు. అది సరికాదు బాధితులందరికీ విచక్షణ లేకుండా ప్రభుత్వం పూర్తిగా సహాయం అందించాలన్నారు.

తగిన నిధులిచ్చి స్వేచ్ఛ ఇస్తే అధికారులు చురుగ్గా సహాయ కార్యక్రమాలు అమలు చేస్తారు.

జరిగిన వరద నష్టం గురించి అంచనా వేసేందుకు కేంద్ర అధికారులు పర్యటిస్తున్నారని శ్రీ రెడ్డి చెప్పారు.ప్రధాని నిధి నుండి రు.40 లక్షలు శ్రీ రాజీవ్ గాంధీ ఇచ్చారని ఎంత సొమ్ము ఇచ్చినా ఇక్కడ సరిగ్గా యంత్రాంగం పనిచేయకపోతే ఆ సహాయం బాధితులకు అందే అవకాశం లేదన్నారు.

వరద సహాయ కార్యక్రమాలకు నెహ్రూ రోజ్‌గార్ నిధులు వాడితే అంత దుర్మార్గం ఏదీ వుండదని శ్రీ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఏలూరులోని పలు వరద బాధిత ప్రాంతాలను మంగళవారం ఉదయం సందర్శించి బాధితులను పరామర్శించారు.

విరక్తితో ఆత్మహత్య

పాల్వంచ, ఆగస్టు 2 (నవవార్త) : జీవితం మీద విరక్తి కలిగి, పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లారి గూడెంకి చెందిన కేశబోయిన శ్రీనివాస్ (24) అనే వ్యక్తి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతడు భద్రాచలంలోని ఎలక్ట్రికల్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంటుగా పని చేస్తున్నాడు. స్వార్థంతో నిండిన ఈ లోకంలో బ్రతకాలని లేదని, తనకు పోలీసు వ్యవస్థమీద నమ్మకంలేదని కాబట్టి ఈ విషయంలో వారి జోక్యం వద్దని శ్రీనివాస్ చనిపోయేముందు రాసిన ఒక లేఖలో పేర్కొన్నాడు. తన భార్యను, కుమారుడిని కూడా తనతో తీసుకెళ్లాలనిపించినా, వారి ప్రాణంతీసే హక్కు తనకు లేదని అతడు ఆ లేఖలో రాశాడు.

24, 25 తేదీల్లో ఉట్లు ఉత్సవం

తిరుపతి, ఆగస్టు 2 : వార్షిక గోకులాష్టమి స్నానం, ఉట్లు ఉత్సవాలను శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఈ నెల 24, 25 తేదీల్లో జరుగుతాయి. అందువల్ల ఆగస్టు 25న బ్రహ్మోత్సవం, ఉయ్యాలసేవ, వాలిన సేవ, వసంతోత్సవం వంటి ఆర్జిత సేవలు జరుపబడవు. ఆగస్టు 24న ఈ సందర్భంగా ధర్మ ప్రచార పరిషత్ 'హరికథ' ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది.

తగ్గిన బియ్యం కోటా

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : గత ఫిబ్రవరి నుండి చాల రాష్ట్రాలకు బియ్యం కేటాయింపులను కేంద్రం 20 శాతం తగ్గించింది. గోధుమ కేటాయింపులను 5 శాతం తగ్గించింది.

బుధవారంనాడు రాజ్యసభలో ఆహారం-పౌరసరఫరాల శాఖ సహాయ మంత్రి శ్రీ సుఖ్‌రామ్ ఈ విషయం వెల్లడించారు.

తగినంతగా బియ్యం, చక్కెర, ఇతర నిత్యావసర సరుకులు సరఫరా కానందున ప్రజలు పడుతున్న ఇబ్బందులపై సభ్యులడిగిన సావధాన తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ, ఖరీఫ్‌లో పంటలు బాగా పండినందున కేంద్రం కేటాయింపులను తగ్గించిందన్నారు. గత రెండేళ్ళలో కరవు పరిస్థితులవల్ల హెచ్చు కేటాయింపులు చేయవలసివచ్చిందని, అందువల్ల బియ్యం నిల్వలు తగ్గాయనీ ఆయన చెప్పారు.

గతసంవత్సరం కంటె 88-89లో ధాన్యం ఉత్పత్తి హెచ్చుగా వున్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. 87-88లో 564.3 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా 88-89లో 7 కోట్ల టన్నులకుపైగా వున్నట్లు అంచనా. ఈ ఏడాది ఖరీఫ్ ఉత్పత్తి నుండి మార్కెట్లలో దాదాపు 150 లక్షల టన్నుల బియ్యం లభిస్తాయని శ్రీ సుఖ్‌రామ్ అన్నారు.

చౌకదుకాణాలకు చక్కెర సరఫరాను తగ్గించలేదనీ, అటువంటి ఉద్దేశ్యం కూడా లేదని ఆయన చెప్పారు.

సమగ్ర గిరిజనాభివృద్ధి పథకాల క్రింద ఏ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సబ్సిడీ బియ్యం సరఫరాలో ఇబ్బందులుండవన్నారు.

1988-89లో మూడెనెలలఉత్పత్తి బాగా జరిగినందున మార్కెట్‌లో మూడెనెలు బాగా లభ్యమవుతున్నాయనీ, ధరలు కూడా తగ్గాయనీ శ్రీ సుఖ్‌రామ్ తెలిపారు.

కాంగ్రెస్‌లోచేరే మాటవట్టిదే: జానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2: తెలుగునాడు పార్టీకి చెందిన పలువురు నాయకులతో సహా తాను కాంగ్రెస్(ఐ)లో చేరుతున్నట్లు ఇటీవల కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిరాధారమైనవని తెలుగునాడు పార్టీ ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జానారెడ్డి ఖండించారు. బుధవారం ఆయన ఈ మేరకు ఇక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంతవరకు 13 జిల్లా కార్యవర్గాలను ప్రకటించామని మిగిలిన వాటిని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

మిత, అతివాద పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ద్వారా ఒక నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒకే ప్రతిపక్ష అభ్యర్థిని నిలిపి, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పతనం చేయడానికి, నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఏ విధంగా ప్రయత్నిస్తున్నారో అలాగే ఆ పార్టీ కూటమికి చెందిన పార్టీలన్నీ రాష్ట్రంలో టి.డి.పి. పతనానికి కృషి చేయాలని శ్రీ జానారెడ్డి కోరారు. దానికి తెలుగునాడు మద్దతు ఇస్తుందని -ఆయన స్పష్టం చేశాడు.

రాజుపాలెంలో రైజరీ కార్యాలయం

గుంటూరు, ఆగస్టు 2 : (నవవార్త) : గుంటూరు డివిజన్ రాజుపాలెం మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఎం.రాజయ్య 17వ రైజరీకి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి శ్రీ రాజయ్య మాట్లాడుతూ మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రజల ఇళ్ల ముంగిటకు వెళ్లగలినదని క్రొత్తగా 53 సబ్ రైజరీ కార్యాలయాలు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 295 సబ్ రైజరీలు పని చేస్తున్నాయన్నారు. రైజరీలలో డబ్బు రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకొనటం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ. డాక్టర్ కె.సదాశివరావు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ డబ్బు అందచేశారు.

సభలో రైజరీస్ డైరెక్టర్ శ్రీ రామకృష్ణారావు, జిల్లా రైజరీ అధికారి శ్రీ ప్రసాదరావు తదితరులు ప్రసంగించారు.

రు. 20 ల కోసం కత్తిపోట్లు

దుగ్గిరాల, ఆగస్టు 2 : (నవవార్త) : దుగ్గిరాల మండలం శృంగారపుర గ్రామంలో సోమవారం రాత్రి అదే గ్రామానికి చెందిన గాండ్లపాటి లక్ష్మయ్య అనే వ్యక్తి కేవలం రు. 20ల తగాదాతో గాండ్లపాటి రాఘవులను కత్తితో పొడిచాడు. తీవ్ర గాయాలకు గురైన రాఘవులను చికిత్స నిమిత్తం తెనాలికి తరలించారు. దుగ్గిరాల ఎస్.ఐ. శ్రీ కె.హనుమంతరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పొన్నూరులో ఘనస్వాగతం

పొన్నూరు, ఆగస్టు 2 : (నవవార్త) : బోఫోర్స్ కుంభకోణాలకు నిరసనగా రాజీనామా చేసి విజయవాడలో జరుగు బహిరంగ సభలో పాల్గొనడానికి తిరుపతి నుండి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్న మాజీ పార్లమెంటు సభ్యులకు నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో తె.దే దాని మిత్రపక్షాల వారు పెద్ద సంఖ్యలో పోజరై ఘన స్వాగతం పలికారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అవినీతికి నిరసనగా రాజీనామా చేసిన ఎం.పీ. లను శ్రీ చంద్రబాబునాయుడు ప్రజలకు పరిచయం చేశారు.

మాజీలకు స్వాగతం పలికి అభినందించిన వారిలో రెవిన్యూ మంత్రి శ్రీ ధూళిపాళ వీరయ్య చౌదరి, శాసనసభ్యులు శ్రీ రత్తయ్య, శ్రీ పుష్పరాజ్ తదితర తె.దే. నాయకులు మిత్రపక్షాల నాయకులు వున్నారు.

రాజ్యసభలో జెత్మలానీగొడవ

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : జనతాదళ్ సభ్యుడు శ్రీ రామజెత్మలానీ విదేశీ పర్యటనలపై రాజ్యసభలో మంగళవారం కాంగ్రెస్ (ఐ) ప్రతిపక్ష సభ్యుల మధ్య మళ్లీ తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఇరుపక్షాలు మాటామాటా అనుకున్నారు.

సభలో ఇటీవల శ్రీ రామ్‌జెత్మలానీపై కొందరు సభ్యులు అన్న మాటలు సభ రికార్డుల నుండి తొలగిస్తామని అధ్యక్షస్థానంలోని డిప్యూటి చైర్మన్ డాక్టర్ సజ్మా హెప్తుల్లా హామీ ఇచ్చారు. ఏ ఒక్క సభ్యుని మీద ఎలాంటి అభాండాలను రికార్డు కానీయమని ఆమె అన్నారు.

విదేశాలలో పంజాబ్ వేర్పాటువాదులను శ్రీ రామ్‌జెత్మలానీ కలుసుకున్నట్లు చేసిన ఆరోపణలపై ఈ వాగ్వాదం జరిగింది.

పంజాబ్ ద్రవ్యవినియోగం బిల్లుపై చర్చలో పాల్గొంటూ తనపై చేయబడిన ఆరోపణలను రికార్డుల నుండి తొలగిస్తే తాము ఇంకేమీ మాట్లాడమని శ్రీ రామ్‌జెత్మలానీ అన్నారు. దానిపై అధ్యక్ష స్థానంలోని డా.హెప్తుల్లా పై విధంగా హామీ యిచ్చారు. దేశ విభజన వల్ల తామే నష్టపోయామని, అందువల్ల యింకేమాత్రం దేశ విభజననైనా తాను పూర్తిగా వ్యతిరేకిస్తానని, తమ రాజకీయ మనుగడకు అవసరమనుకుంటే అత్యున్నత స్థానంలోని వారే మరో విభజనతో సహా దేనికైనా సిద్ధపడతారని శ్రీ జెత్మలానీ అన్నారు.

అందుకు కాంగ్రెస్ (ఐ) సభ్యులు స్పందిస్తూ సభ్యుడు యితరులపై అభాండాలు వెస్తున్నారని అన్నారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి జోక్యం చేసుకుని ఏ సభ్యుడు అభాండాలు వేసినా వాటిని రికార్డులనెక్కనివ్వరాదన్నారు. ఈ సందర్భంగా జరిగిన గందరగోళంలో శ్రీ జెత్మలానీ మాట్లాడుతూ ప్రభుత్వం, దాని ప్రతినిధులు తనపై అబద్ధాలు సృష్టిస్తున్నారని, పంజాబ్‌లో అసలు సమస్యలను గుక్కదోపపట్టిస్తున్నారని అన్నారు.

పంజాబ్ పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొన్న తీరును విమర్శిస్తూ "గర్వపడాల్సిందేమీ లేదు. ప్రతిదీ సిగ్గుపడాల్సిందే" అని ఆయన అన్నప్పుడు సభలో మళ్లీ గొడవ జరిగింది. 1984 అల్లర్లకు కారకులైన వారిని శిక్షించే వరకు సమస్య పరిష్కారం కాదని, తమకు న్యాయం జరిగిందనే భావం సిక్కులకు కలిగించాలని ఆయన అన్నారు.

ముగ్గురు నక్సలైట్ల లొంగుబాటు

నిజామాబాద్, ఆగస్టు 2 (నవవార్త) : జిల్లాలోని డిచ్‌పల్లి ప్రాంతం నక్సలైట్ సభ్యుడు శేఖర్ లేదా కుమార్, తన ఇద్దరు అనుచరులతో కలిసి జిల్లా ఎస్.పి. ఎదుట మంగళవారం లొంగిపోయారు

బతుకుమీద ఆశ చిగిరించినందువల్లే తుపాకులను నక్సలైట్ నాయకులకే అప్పగించి స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయినట్లు శేఖర్ ఏలేఖరులతో చెప్పాడు. "నాకు నిజంగా రక్షణ లభిస్తుందా?" అని అతడు పదే పదే బేలగా అడిగాడు. శేఖర్‌తో పాటు లొంగిపోయిన మరో ఇద్దరు నక్సలైట్లు శంకర్, చిన్న గంగారాం అని ఎస్.పి. శ్రీ రఘువీర్‌ప్రసాద్ మీనా తెలిపారు.

ధరమ్‌వీర్‌కు మంత్రి పదవి రాజ్యాంగ విరుద్ధం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: హర్యానామంత్రి మండలిలో శ్రీ ధరమ్‌వీర్‌ను మంత్రిగా నియమించడం అప్రజాస్వామికమనీ, రాజ్యాంగ వ్యతిరేకమని కాంగ్రెసు (ఐ) ఖండించింది.

శ్రీ ధరమ్‌వీర్ ఎన్నికను పంజాబ్ హర్యానా హైకోర్టులు త్రోసిపుచ్చాయని, దీనిపై సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్ళగా శాసన సభ చర్చలలో శ్రీ ధరమ్‌వీర్ పాల్గొనడానికిగాని, ఓటు హక్కును వినియోగించుకోవడానికిగానీ వీల్లేదని తీర్పు చెప్పిందని కాంగ్రెసు (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ గులాంనబి ఆజాద్ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. శాసన సభ పోజరు పట్టీలో సంతకం చేయడానికి మాత్రమే అతనికి అర్హత ఉన్నదని సుప్రీంకోర్టు చెప్పిందని శ్రీ ఆజాద్ అన్నారు.

దోపిడీకి గురయిన ట్రక్కు డ్రైవరు

బీజాపూర్, ఆగస్టు 2: ఇక్కడకు సమీపంలోని ఇల్‌కల్ వద్ద జాతీయ రహదారిపై ఒక ట్రక్కు డ్రైవరుపై కొందరు దుండగులు దౌర్జన్యం చేసి అతనివద్దనుండి కొంత డబ్బుని, విలువఖిన వస్తువుల్ని మంగళవారం దోపిడీ చేసారు.

నీటికోసం రైతన్నల ప్రదర్శన

రేపల్లె, ఆగస్టు 2 (నవవార్త): రేపల్లె మండలంలోని వివిధ గ్రామాలలో నార్లు వేసినా వరిపైరు ఎండిపోతున్నదనీ, తక్షణం పంటకాల్వలకు నీరు వదలాలనీ డిమాండ్ చేస్తూ సుమారు 500 మంది రైతులు మంగళవారం రేపల్లె మండల ప్రజాపరిషత్ వద్ద పెద్ద ప్రదర్శన జరిపారు.

కాల్వలలో నీరు చుక్క కూడా లేదని పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయనీ, రైతన్నలు రెండుగంటల సేపు నినాదాలు చేశారు.

పెనుమూడి, బ్యాంక్ కెనాల్‌కు లాకులు కట్టివేశారు. దరిమిలా దిగువున గల 20 గ్రామాల ఎంట బు-ములకు నీరు అందడంలేదని రైతులు అన్నారు. కొందరు రైతులు తల పాగలు తీసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ ప్రదర్శనకు సుమారు 25 గ్రామాల రైతులు పాల్గొన్నారు. మండల ఉపాధ్యక్షుడు శ్రీ జి.వి.ఎస్. దొరస్వామి, సర్పంచ్‌లు శ్రీ సీతాపతిరావు, శ్రీ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన జరిపిన రైతులకు మండలాధ్యక్షుడు శ్రీ ప్రకాష్‌రావు, తక్షణం నీటిసరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

వరదల వల్ల రైళ్ల రాకపోకలలోమార్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ఆగ్నేయ రైల్వేలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగడం కొనసాగడంతో కొన్ని రైళ్లను గమ్యస్థానం వరకు నడపడం లేదని మరికొన్నిటిని రద్దు చేశామని సోమవారం విడుదల చేసిన ఒక అధికార ప్రకటనలో వెల్లడించారు.

హైదరాబాదు వెళ్లే 21-22 దక్షిణ్ ఎక్స్‌ప్రెస్, 131-132 మద్రాస్- జమ్ముతావి-ఎక్స్‌ప్రెస్, 907-908 జమ్ముతావి-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నాగ్‌పూర్ వరకు నడుపుతారు.

139-140 వారణాసి-మద్రాస్ గంగా కావేరి ఎక్స్‌ప్రెస్, 911-912 గోరఖ్‌పూర్-కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్, 989-990 గోరఖ్‌పూర్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, 991-992 వారణాసి - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లు తిరిగి ఈ నెల 15వ తేదీ వరకు రద్దు చేశారు.

విద్యార్థులు తరగతుల బహిష్కరణ

గుంటూరు, ఆగస్టు 2 : (నవవార్త) : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారంకై మంగళవారం నాడు ఏ.సి. కళాశాల, టి.జె.సి.ఎస్. కళాశాల, ఆంధ్రాముస్లిం కళాశాల, తదితర కళాశాలకు చెందిన దాదాపు 10 వేల మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు రీవాల్యుయేషన్ సౌకర్యం కల్పించాలని వెంచిన సీట్లను వెంటనే భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని, బి.సి. విద్యార్థులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో హాస్టల్స్ నడపాలని, నినాదాలు చేశారు.

ఈ ఆందోళన కార్యక్రమానికి నగర శాఖ అధ్యక్షులు శ్రీ డి. విజయకుమార్, ఉపాధ్యక్షులు శ్రీ ఎం.వి. ఆంజనేయులు, డి. నాగేశ్వరరావు, శ్యామ్, సహాయ కార్యదర్శులు శ్రీ పై. అనిల్‌రెడ్డి, చెన్నకేశవులు తదితరులు నాయకత్వం వహించారు.

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం భద



"రంభ - రాంబాబు"కోసం రంభ సెలక్షన్‌లో బిజీగావున్న నిర్మాత ఎ. ఎస్. ప్రసాద్, రేలంగి నరసింహారావు, దాసరి, రాజేంద్రప్రసాద్.

'రంభ - రాంబాబు' కోసం రంభను సెలక్ట్ చేస్తున్న దాసరి!

ఎవర్‌గ్రీన్ హీరో రాజేంద్రప్రసాద్ హీరోగా ప్రముఖనిర్మాత ఎం. ఎస్. ప్రసాద్ మినిమమ్ గ్యారంటీ చిత్రాల దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వంలో నిర్మిస్తున్న భారీచిత్రం "రంభ - రాంబాబు"లో 'రంభ'

సినిమా

పాత్ర పోషించడానికి కొత్తహీరోయిన్ కావాలని నిర్మాతప్రకటించారు. ఆ వార్త చదివి 'రంభ'గా నటించడానికి ఎంతోమందిఆర్టిస్టులు ఉత్సాహంతో ముందుకొచ్చారు. అయితే రంభగా ఎవరు నటించేది ఆ సెలక్షన్‌ను గురువుగారు దర్శకరత్న దాసరి నారాయణరావుగారితో చేయిస్తున్నట్లు రేలంగి నరసింహారావు చెప్పారు.

'రంభ - రాంబాబు' కథవిన్నాను. దేవలోకంనుండి రంభ భూలోకానికి దిగివచ్చి మానవుడ్ని ప్రేమించడం అన్నది ఈ సబ్జెక్ట్‌లో పెరైటీ. ఈ కథ రేలంగి నరసింహారావు నంవత్సరం క్రితమే నాకు చెప్పారు. ఆరు నెలల క్రితం ట్రీట్‌మెంట్‌తో సహా వినిపించాడు. ఇంద్రలోకం - యమలోకం సెట్స్ వేయాలి. కొన్ని పౌరాణిక గెటప్స్ కూడా కంపల్సరీగా వేయాలి. చాలా కాస్ట్ అవుతుంది అన్నాను. నిర్మాత ఎం. ఎస్. ప్రసాద్‌గారు ఖర్చుకు వెనకాడకుండా ఇదే సబ్జెక్ట్ తీయాలని ఉత్సాహంతో ఉన్నారు. సెట్స్ నిర్మాణం కూడా ప్రారంభించారు అని చెప్పారు.

తప్పకుండా రాబోయే చిత్రాలలో "రంభ - రాంబాబు" ఓ పెరైటీ చిత్రం అవుతుంది. రంభగా నటించే ఆర్టిస్ట్‌కు తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంటుంది. ఆ పాత్రలో నటించడానికి మంచి స్కోప్ ఉంది. రంభగా ఎవరు నటించేది త్వరలోనే తెలియచెరుస్తాను" అన్నారు దర్శకరత్న డా. దాసరి నారాయణరావు.

"రంభ - రాంబాబు" రికార్డింగ్ ఆగస్ట్ 7న, షూటింగ్ ఆగస్ట్ 12న ప్రారంభం అవుతుందని నిర్మాత ఎం. ఎస్. ప్రసాద్ చెప్పారు.

ఆగస్ట్ 4న "బ్లాక్ టైగర్"

సెన్సేషనల్ స్టార్ రమేష్‌బాబు కథానాయకుడిగా దర్శకరత్న డా. దాసరి నారాయణరావు దర్శకత్వంలో పద్మాలయా ఫిలిమ్స్ డివిజన్ పతాకంపై సూపర్‌స్టార్ కృష్ణ సమర్పిస్తున్న భారీ చిత్రం "బ్లాక్ టైగర్" ఆగస్ట్ 4న విడుదలవుతుంది.

భారీఎత్తున హాలీవుడ్‌లో చిత్రీకరించిన క్లైమాక్స్ సన్నివేశాలు ఈ చిత్రానికి హైలైట్. సవరసభరితమైన పాత్రలో 'బ్లాక్‌టైగర్'గా సెన్సేషనల్ స్టార్ రమేష్‌బాబు విభిన్నంగా నటించిన ఈ చిత్రంలో ఉత్తమనటి భానుప్రియ కథానాయిక. మిగిలిన ముఖ్యపాత్రలను మోహన్‌బాబు, - జయసుధ, చరణ్‌రాజ్, శివకృష్ణ, గీత, ప్రభాకరరెడ్డి, అన్నపూర్ణ, కోట శ్రీనివాసరావు, అల్లురామలింగయ్య, మాతన్‌ప్రసాద్, ప్రదీప్‌శక్తి, త్యాగరాజు, గోకిన రామారావు, మాగంటి సుధాకర్ తదితరులు పోషించారు.

ఈ చిత్రానికి సంగీతం: రాజ్‌కోటి, కెమెరా: కె.యస్. హరి, కళ: భాస్కరరాజు, కూర్పు : బి. కృష్ణంరాజు, నృత్యాలు : తార, రఘురామ్, ఫైట్స్, విజయన్, అసిస్టెంట్ డైరెక్టర్స్: నందగోపాల్, కామేశ్వరరావు, శ్రీనివాస్, అసోసియేట్ :చల్లపల్లి వెంకటేశ్వరరావు, కో-డైరెక్టర్: ఉప్పలపాటి సత్యనారాయణ, ప్రొడక్షన్ కంట్రోలర్ : జి. సత్యనారాయణరాజు, ప్రొడక్షన్ : వెంకట్రావ్, వర్మ.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : జి. వరప్రసాద్

నిర్వహణ : జి. హనుమంతరావు

నిర్మాత : జి. ఆదిశేషగిరిరావు

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం : దాసరి నారాయణరావు.

- బి. ఎ. రాజు

కన్నడచిత్రానికి వినోదపుపన్ను రాయితీ కొట్టివేత

బెంగుళూరు, ఆగస్టు 2 : : ప్రముఖ కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ బంగారప్ప పుత్రరత్నం నటించిన 'శర్వెగద సరదర' చిత్రానికి 50 శాతం వినోదంపన్ను మినహాయింపు యిస్తూ ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వును మంగళవారం హైకోర్టు కొట్టివేసింది.

'వినోదపుపన్ను మినహాయింపు'పై కర్నాటక సినీజానియర్ నటుల అసోసియేషన్ వేసిన రిటిపిటిషన్‌ఆధారంగా హైకోర్టు జడ్జి శ్రీ ఎస్.ఆర్. రాజశేఖర్ మూర్తి ప్రభుత్వ ఉత్తర్వును కొట్టి వేశారు.

కాంగ్రెస్‌దుష్ప్రచారం: వి.పి.సింగ్- ఖండన

కాన్పూరు, ఆగస్టు 2: బోఫోర్స్ శతఘ్నుల కొనుగోలు వ్యవహారంలో అసలు నేరస్థులను రక్షించేందుకు కాంగ్రెస్ (ఐ) పార్టీ తనపై దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు.

శ్రీ సింగ్ మంగళవారం ఇక్కడ ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. ఆర్థిక మంత్రిగా తుపాకుల కొనుగోలుకు నిధులు సమకూర్చడమే తను చేసిన పని అని ఆయన అన్నారు. బోఫోర్స్ అవినీతిలో తనను కూడా ఇరికించాలని కాంగ్రెస్ (ఐ) నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

గురువారం 3-8-89

ఉదయం

7-00 ఉదయం ప్రసారాలు

మధ్యాహ్నం

12-45 యు. జి. సి.
1-45 మధ్యాహ్న ప్రసారాలు
4-00 యు. జి. సి.

సాయంత్రం

5-35 శాస్త్రీయ సంగీతం
6-10 ఉద్యోగవార్తలు
6-30 గర్భిణీ స్త్రీలకు వచ్చే జబ్బులు-తీసుకోవలసిన జాగ్రత్తలు
7-00 నమర్పిత కార్యక్రమం
7-30 వార్తలు
7-45 అంజుమన్
8-10 సాహిత్య కార్యక్రమం

జాతీయ కార్యక్రమాలు

8-40 హిందీలో వార్తలు
9-00 ముఖ్రం పాతీర్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 సన్సద్ సమాచార్
10-00 దిల్ దరియా (సీరియల్)
10-30 పార్లమెంట్ వార్తలు
10-40 పొరుడు- చట్టము
11-10 పాశ్చాత్య సంగీతం
11-30 ముఖ్యాంశాలు

ఆకాశవాణి 3-8-89 గురువారం

ఉదయం

6-10 శ్రీ కృష్ణస్తుతి
7-00 సూక్తిమధ
8-30 శ్రీ అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయోలిన్
11-40ఉన్నత పాఠశాలలకి

మధ్యాహ్నం

12-05 రాధా, జయక్కిమ్మి గాత్ర యుగళం
12-40 కార్మికుల కార్యక్రమం
1-30 గ్రామలక్ష్మి

సాయంత్రం

5-30 యువవాణి
6-26 పల్లె సీమలు
7-15 వంటసీమలు
7-45 వయోజనవిద్య
8-15 శ్రీ డి. బాబూరావు ప్రవచనం.
9-15 సంస్కృత పరిచయం

ముఖ్యమంత్రి శ్రీ. ఎన్.టి. రామారావు, ప్రధాన మంత్రిని దేశద్రోహి అని వ్యాఖ్యానించినందుకు నిరసనగా హైదరాబాదులో సచివాలయంవద్ద ఈ నెల ఒకటవ తేదీన కాంగ్రెసు (ఐ) కార్యకర్తలు ధర్నా జరిపినప్పుడు పోలీసులు అరెస్టు చేసినప్పటిచిత్రం.

వోల్వా టెన్నిస్ రెండవ రౌండులో అగస్సీ, నోవా

వెరిమౌంట్, ఆగస్టు 2: ఇక్కడ జరుగుచున్న వోల్వా అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులో ప్రస్తుత ఛాంపియన్ ఆండ్రీ అగస్సీ, కెనడాకు చెందిన గ్లెన్‌మిచి బటాను ఓడించాడు. మరొక పోటీలో యానిక్‌నోవా, బ్రిటన్‌కు చెందిన జిర్మీబేట్స్‌ను ఓడించి రెండవ రౌండులో ప్రవేశించారు.

మిచి బటాతో జరిగిన పోటీలో అగస్సీ 6-2, 6-2 స్కోరుతో ఓడించాడు. నోవా 4-6, 7-6 (8-6), 6-2 స్కోరుతో తేడాతో జర్మిబేట్స్‌ను ఓడించాడు.

మంగళవారంనాడు జరిగిన మొదటి రౌండు పోటీల్లో కెవిన్ కురిన్ (4), డాన్ డోల్డ్ బెర్గ్‌ను 7-6 (7-3) 6-4తో ఓడించాడు. రాబర్ట్ పెగుసో (12) రూర్క్ క్రాట్జ్‌మన్‌ను, స్కాట్ డేవిస్ (16) లేక్రాట్స్‌ను, డెర్రిక్ రోస్టగ్‌నో-మాన్‌రూర్కెన్‌ను, బెర్టర్-జోప్ తారంగోను, అన్నాకోన్-నికోలస్ పెరీరియాను, పగ్-ఆల్‌పార్కర్‌ను ఓడించి రెండవ రౌండులో ప్రవేశించారు.

ద.ఆఫ్రికాకు రెబెల్ క్రికెట్ జట్టు

లండన్, ఆగస్టు 2: మాజీ ఇంగ్లండ్ క్రికెట్ కాప్టన్ మైక్ గాటింగ్ ఆధ్వర్యాన ఒక క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాలో వచ్చే ఏడాది ఆడేందుకు బయలుదేరి వెళ్ళబోతోంది. ఈ జట్టుకు ఆఫ్-స్పిన్నర్ డేవిడ్ గ్రావెనీ మేనేజరుగా వ్యవహరిస్తాడు. ఈ పర్యటన జనవరి 24 ప్రారంభమై 6 వారాలపాటు సాగుతుంది.

ఈ 16 మంది జట్టులో ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా జట్టుతో ఆడుతున్న వారు ఉన్నారు. ఫాస్ట్ బౌలర్లు గ్రాహం డిల్లీ, నీల్ ఫాస్టర్, జాన్ ఎంబురే, ఓపెనర్ క్రిస్‌బ్రాడ్‌లు ఉన్నారు. జట్టు తరుపున మేనేజరుగా వ్యవహరిస్తున్న గ్రావెనీ మాట్లాడుతూ ఈ పర్యటన సందర్భంగా తమను 5 సంవత్సరాలపాటు బహిష్కరణకు సర్దుగానే ఉన్నామని చెప్పారు.

ఈ వార్త తెలిసిన అనంతరం బ్రిటిష్ క్రీడామంత్రి కోలిన్ మొయిని హాన్ ప్లేయర్లను ఈ పర్యటన విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ద.ఆఫ్రికా వారు ఎంత ఇస్తామని కాదు, వారితో క్రీడా సంబంధమైన తెగతెంపులవల్ల వెళ్ళరాదని వారికి విజ్ఞప్తి చేసారు.

ఈ పర్యటనవల్ల జనవరిలో జరిగే కామన్‌వెల్త్ క్రీడలపై గ్రహణం పట్టవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. బ్రిటిష్ కామన్‌వెల్త్ సెక్రటరీ శ్రీ దత్ రాంఫాల్ పర్యటనపై వ్యాఖ్యానిస్తూ గ్లెనీ ఈగిల్స్ అగ్రిమెంట్‌ను వీరు వ్యతిరేకించి వెళ్ళడంద్వారా ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు.

రాంప్రతాప్ చందల్ జనతాదళ్‌లో చేరిక

సిమ్లా, ఆగస్టు 2 : హిమాచల్ ప్రదేశ్ శాసన సభకు, అధికార కాంగ్రెస్ (ఐ)పార్టీ సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేసిన శ్రీరాం ప్రతాప్ చందల్‌ను జనతాదళ్‌లో చేర్చుకున్నారు. రాష్ట్ర జనతాదల్ అధ్యక్షులు శ్రీ విజయ్ సింగ్ మంకోటియా ఈ విషయాన్ని సోమవారం నాడు ప్రకటించారు.

సోలాన్ జిల్లాలోని దూన్ నియోజకవర్గానికి శ్రీ చందల్ 1977 నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

రెండవ రౌండులో బెట్టీనా బుంగి

సాన్‌డిగో, ఆగస్టు 2: ఇక్కడ ప్రారంభమైన 2 లక్షల డాలర్ల గ్రేట్ అమెరికన్ బ్యాంక్ టెన్నిస్ క్లాసిక్ పోటీలో ఒకప్పుడు ప్రపంచ స్త్రీల ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో ఉన్నబెట్టీనా బుంగి మరల ప్రవేశించింది. మంగళవారంనాడు జరిగిన పోటీలో బుంగి 5వ సీడ్‌లో రిమెక్‌సీల్‌ను 6-2, 6-0 స్కోరుతో ఓడించింది.

మరొక పోటీలో జినాగారిసన్ జెన్నీ చైర్నీని 6-1, 7-5 స్కోరుతో మొదటి రౌండు పోటీలో గెలిచింది. మొదటి రౌండు మ్యాచ్‌లో గెలుపొందిన స్టెఫీగ్రాఫ్ రెండవ రౌండులో బెట్స్‌నగెల్సన్‌తో ఆడుతుంది.

సెమీస్‌లో బొంబాయి

గ్వాలియర్ ఆగస్టు 2: బర్దన్ ట్రోఫీ కోసం బుధవారం నుండి ప్రారంభమైన క్వార్టర్ ఫైనల్స్‌లో 8 జట్లు పోటీ పడుతున్నాయి. గత ఏడాది ఛాంపియన్లు రైల్వే జట్టు తన టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు శతవిధాల ప్రయత్నించవచ్చు. అలాగే రన్నర్లు ఇండియన్ ఎయిర్ లైన్స్ ట్రోఫీకై అర్రులు చాస్తోంది.

బుధవారంనాడు జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో బొంబాయి-సర్వీసెస్ జట్టుతోను, ఇండియన్ ఎయిర్ లైన్స్-మధ్యప్రదేశ్‌తోను, పంజాబ్-హైదరాబాద్ జట్టుతో, రైల్వే-ఉత్తరప్రదేశ్‌తో పోటీ పడతాయి. ఇది జాతీయ ఛాంపియన్‌షిప్ అయినా అనేక అంతర్జాతీయ ఆటగాళ్లు ఆడటంతో ఈ టోర్నమెంట్‌కు ప్రాముఖ్యత సంతరించుకుంది.

క్వార్టర్ ఫైనల్స్ మొదటి మ్యాచ్‌లో బొంబాయి జట్టు సర్వీసెస్‌కు 2-0తో ఓడించింది.

ఆట మొదటి అర్ధ భాగంలోలభించిన పెనాల్టీ కార్నర్‌ను 23వ నిమిషంలో డిఫెండల్ హరీందర్ సింగ్ గోలు చేసాడు. రెండవ అర్ధ భాగంలో మూడవ నిమిషంలో లెఫ్ట్ హాఫ్ జాన్ ఫెర్నాండేజ్ మరొక గోల్ సాధించడంతో సర్వీసెస్ ఆశలు వమ్ము అయ్యాయి.

పంజాబ్ ద్రవ్య వినియోగ బిల్లుకు పార్లమెంటు ఓ.కె.

న్యూఢిల్లీ, ఆగస్టు 2: 1989-90 పంజాబ్ ద్రవ్య వినియోగ బిల్లును రాజ్యసభ మంగళవారం ఆమోదించింది. లోక్‌సభ ఈ బిల్లును ఇంతకుముందే ఆమోదించింది.

పంజాబ్ సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంతో సహకరించడంలేదని ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి.కె. గఢ్వీ ఆరోపించారు. ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొనేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా క్యాబినెట్ ఉపసంఘం గతనెలలో ఛండీఘర్‌లో వివిధ రాజకీయపార్టీల నాయకులతో చర్చలు జరిపిందని ఆయన పేర్కొన్నారు.

రాజీవ్-లోంగోవాల్ ఒప్పందాన్ని అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. హర్యానాలో ప్రస్తుత ప్రభుత్వం కేంద్రానికి ఈ విషయంలో సహకరించడం లేదని ఆయన ఆరోపించారు.

వీలైనంత త్వరలో పంజాబ్‌లో ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని ఆయన అన్నారు.

దక్షిణమధ్యరైల్వే

టెండరు నోటీసు నెం. /Catg/89

విజయవాడ వద్ద డిపార్టుమెంటల్ కేటరింగ్ యూనిట్లలో రిసేల్ నిమిత్తం లేయర్ కేక్స్, కాజా బిస్కట్సు, బన్‌విత్ షుగర్ వంటి బేకరీ ఐటములు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లను డివిజనల్ రైల్వే మేనేజర్, దక్షిణ మధ్యరైల్వే విజయవాడ వారు కోరుతున్నారు.

కంట్రాక్టు విలువ రు. 40000/- కంట్రాక్టు ప్రారంభించడానికి ముందు కంట్రాక్టు విలువలో 10% మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిటుగా చెల్లించాలి. ధరావతు డిపాజిటు రు. 1000/-లను డివిజనల్ క్యాషియర్ (పే), ద.మ.రైల్వే, విజయవాడ వారికి చెల్లించి, సదరు రసీదును మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండరుఫారంతో జతపర్చవలెను. టెండరుఫారం అమ్ముకం/ జారీకి ఆఖరు తేది 21.8.89 సా. 3గం.లు. ధరావతు సొమ్మును 24.8.89 మధ్యాహ్నం 1.00 గంటలోపు చెల్లించవలెను. టెండర్లుగల సీల్డు కవరుపైన "Tender for Bakery items, Vijayawada" అని వ్రాయవలెను.

టెండర్లు 25.8.89 ను. 12.00గం.లోపు దాఖలు చేసుకొనవలెను. టెండర్లు 25.8.89 సా. 4గంటలకు తెరువబడును.

టెండర్లు 90రోజులు చెల్లుబాటులో వుంచబడును. షరతులు నిబంధనలు మొదలైనవి టెండరుఫారంతో సరఫరా చేయబడును.

టెండరును పూర్తిగాగాని లేక పాక్షికంగాగాని అంగీకరించుట, లేదా నిరాకరించుటకు కారణము చూపనవసరం లేకుండా రైల్వే అడ్మినిస్ట్రేషన్ హక్కు కలిగి వుంటుంది.

పోస్టల్ సర్వీసులతో సహా ఏ విధమైన ఆలస్యానికిగాని రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు.

టెండరుఫారాలు (యితరులకు మార్చరాదు) ఖరీదును సీనియర్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణమధ్య రైల్వే, విజయవాడవారికి రు. 11.60పై వంతున (సేల్సు టాక్స్ చేర్చి) ప్రతి ఫారంకు రసీదు దాఖలు చేసుకొని పొందవలెను. టెండరు ఫారం ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారికి చెల్లించాలి. డివిజనల్ క్యాషియర్ (పే) వారు జారీ చేసిన రసీదును టెండరు ఫారం కోసం దాఖలు చేసుకొనాలి.

స్థానికులై వుంటు, ఈ రంగంలో పూర్వానుభవం వున్న వారికి ప్రాధాన్యత చూపబడుతుంది. పై తెలిపిన గడువు తేదీలు శెలవు దినములుగా ప్రకటించినపుడు, తరువాతి పని దినాలను గడువు తేదీలుగా పరిగణిస్తారు.

విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్
తేది 28.7.89. కమర్షియల్, విజయవాడ
No.B/C.84/Bakery / BzA/89/28-7,89

దినఫలం

3-8-1989 గురువారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. శ్రావణ మాసం శు. విదియ : గురువారం.

1989వ సం. ఆగస్టు 3, గురువారం. గురు : శు. విదియ : రా. 11-12, మఘ : రా. 2-30, వర్జ్యం : ప. 1-31 మొ. 3-20 వరకు.

1989వ సం. ఆగస్టు 4, శుక్రవారం : శుక్ర : శు.: తదియ : రా. : 12-47, పూ.ష. తె: 4-46, వర్జ్యం: ప.: 11-15 మొదలు 1-0 వరకు.

మేషం: ధనరూపంగా లభానుకూలతలేదు. వ్యాపారం సాఫీగా సాగుటం గమనించదగిన అంశం. లభ్యపరుంటే తిరిపోగలవని ఆశ జనిస్తుంది. మేలైన దినమే.

వృషభం: ఎంతో కాలంగా స్నేహపాత్రులయిన మిత్రులు దూరమవుతారు. బంధుమిత్రులతో అనేక విషయాలు చర్చించగలరు. దూరప్రాంతాల నుండి పరిచితులు మీ సహాయం అపేక్షించిరానున్నారు.

మిధునం: సభాగౌరవం, ధనవృద్ధి, వ్యాపారానుకూల్యత, ఉత్సవములతో పరిచయం, రాజకీయరంగాన మేలు చెప్పదగిన దిన ముఖ్యాంశాలు.

కర్కాటకం: దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది. రాజకీయాలందు మేలు జరుగవచ్చు యత్నించండి. కవులకు, గాయకులకు సన్మానాలు కూడా దినం. కుటుంబానందమున్నది.

సింహం: బంధువులు యింటికి రానున్నారు. దైవకార్యాచరణం, అతిథి అభ్యాగతులను ఆదరించుట, అధికవ్యయాన్ని భరించుట గమనిస్తారు.

కన్య: దూరబంధువులుగాని, మిత్రులుగాని యింటికి రానున్నారు. ప్రసిద్ధులతో పరిచయం ఏర్పడుతుంది. తద్వారా ఏదో మేలు చేకూరనున్నది.

తుల: అన్ని రంగాలవారికి మేలు. మీ ఆదాయమందు వృద్ధి చెప్పదగిన దినం. విద్యాచేత్తులవలన మేలు చేకూరుట దిన విశేషం

వృశ్చికం: ఆదాయమందు అభివృద్ధి చెప్పదగిన దినం. వ్యాపార సంబంధంగా వస్తువులు కొనుగోలుచేయుటకు దూర ప్రాంతాలకు వెళ్లగలరు.

ధనుస్సు: రాజకీయవాదులకు మేలు గ్రాదు. విరివిగా కలసి మిత్రులు పాటాత్తుగా రాక ఇబ్బందుకొనుట గమనింపదగిన అంశం.

మకరం: ధనవిషయంలో విమాత్రం లోపంలేదు. సహకారంగాన అనుకూలత. విద్యావేత్తల, ధనవంతుల సహాయమున్నది.

కుంభం: ఆదరించేవారుంటారు. అభిమానించేవారున్నారు. అప్రయత్నంగా ఆదాయముంటుంది. ఆస్తి వ్యవహారాలగూర్చిన చర్చలుంటాయి.

మీనం: రాజకీయంగా మేలున్నది. లభ్యపడ్డికి ఎక్కడ దూరప్రాంతాలకు వ్యాపారనిమిత్తం వెళ్లాలని సంకల్పిస్తారు.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

నావరంనుంచి వరుడు వచ్చాడన్నది అక్షరాల నిజం! దక్షిణేశ్వర్‌లో మేకను మేపుతున్న కోతి

నగరపాలకసంస్థ-విశాఖపట్నం

టెండరు నోటీసు నెం 14730/EE-II/89-90

తేది 31-7-89 ఆర్.సి.నెం. 14730/89/

1. విశాఖపట్నం నగరపాలక సంస్థ కమీషనరుగారు ఈ దిగువ పేర్కొనబడిన పనులకు సీలువేసిన టెండర్లు తేది 18-8-89 సాయంత్రం గం. 3-00లకు వరకు తీసుకొని అదే తేది సాయంత్రం గం. 3-30 వి.లకు వారుగాని, వారిచే అధికారము పొందినవారుగాని, నగరపాలక సంస్థ కార్యాలయమునందు టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు తెరచురోజు సెలవురోజు అయినచో ఆమరునటిదినమున టెండర్లు తెరువబడును. మరల అట్టి టెండరులను సమకాలములో చేరునట్లు భావించబడును.
2. టెండరు షెడ్యూలు ధర రిఫండురాదు, ఇంకొకవనికి సర్దుబాటు కాదు.
3. టెండరు ధరావత్తు సొమ్ము నగరపాలక సంస్థ ట్రెజరీలోనే తేది 17-8-89 లోగా చెల్లించి టెండరుతో జతపరచవలెను. డిమాండు డ్రాఫ్టులు, చెక్కులు, అంగీకరించబడవు.
4. టెండరు షెడ్యూలు ఫారం ఖరీదు చెలానా ద్వారా పైసంస్థ ట్రెజరీలోనే చెల్లించవలెను.
5. కమీషనరుగాని, స్థాయీ సంఘము అధ్యక్షులుగాని ఏ టెండరునైనా ఏ కారణము ఉదహరించకనే పాక్షికంగాగాని, పూర్తిగా గాని, తిరస్కరించే అధికారము పొందియున్నారు.
6. టెండరు రేట్లు అక్షరములలోనూ, అంకెలలోనూ విపులముగా వ్రాయవలెను.
7. ఇతర వివరములకొరకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డ్రైనేజి, ఆఫీసు పనివేళలో సంప్రదించవలెను.
8. టెండరు షెడ్యూలు సప్లయి తేది 14-8-89 నుండి 16-8-89 వరకు.
9. టెండరు షెడ్యూలు దరఖాస్తు తీసుకొను ఆఖరు తేది 12-8-89.
10. జి.ఓ. నెం. 633, ఎం.ఏ. తేది 10-7-73 ప్రకారము నమోదయిన కాంట్రాక్టర్లు మాత్రమే అర్హులు.
11. కార్పొరేషనుగాని, టెండరు ఆమోదించు అధికారి గాని, అవసరమని భావించిన యెడల కాంట్రాక్టు మొత్తములో 5 శాతము నుండి 10 శాతము వరకు అదనపు ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. అనగా ఈ క్రింది వివరించిన పట్టికలోని 5వ కాలమునకు బదులుగా అదనపు ధరావత్తు సకాలములో చెల్లించని యెడల ఇ.యం.డి. సొమ్ము కార్పొరేషను నిధులకు జమచేయబడును, తిరిగి యివ్వబడదు.
12. నూతన స్థోమత పత్రములు మరియు, ఇన్‌కంటాక్స్ సర్టిఫికెట్లును జి. ఓ.నెం. 633/ఎం.ఏ. తేది 10-7-89 ప్రకారము దాఖలుచేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే షెడ్యూలు ఇవ్వబడును.
13. కాంట్రాక్టు తీరు ఎల్.ఎస్.

పనుల పట్టిక

వ. నం	పనిపేరు	అంచనా మొత్తం రూ	ఇ.ఎం.డి. 2 1/2% రూ.లు	ఎ.ఎస్.డి. 2 1/2% రూ.లు	టెండరు ఫారము ఖరీదు.రూ	అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి	పనిపూర్తి చేయువలసిన కాలము
1	2	3	4	5	6	7	8
1.	స్ట్రీట్‌లైటింగ్‌వర్క్స్‌కి సేప్టీ(Saptey)మెటీరియల్స్ సప్లై చెయునిమిత్తము.	81,800/-	2045/-	2045/-	50/-	నాణ్యతగల సంస్థల నుండి	10 దినములు

కమీషనరు తరపున
నగరపాలక సంస్థ,విశాఖపట్నం

డైలీ సీరియల్

పిలిచినోడికి

39

తెలుగు నిర్మాణ పరిశ్రమకు తొలి తెలుగులు ప్రవేశపెట్టిన పెన్నేటి అవిభాతం

చల్లాసుబ్రహ్మణ్యం

"రమణిగారూ ! మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి...ఎమీన్ నా గతం గురించి మీకు చెప్పాలి..." అన్నాడు గంభీరంగా.

అప్పటివరకూ అతని గొంతులో ధ్వనించిన చిలిపితనం మచ్చుకి కూడా కనబడకపోవడంతో -

"చెప్పండి..." అంది ఆసక్తిగా.

వైభవ్ మెల్లగా తన కథ చెప్పడం ప్రారంభించాడు.

తన తండ్రి జీవితం -మరణం - తల్లిపడ్డ కష్టాలు- ఆమె చేసిన త్యాగాలూ- త్రిభువనరావు మీద తిన్న పోటు నుంచీ తనకున్న కక్ష . .అంతా వివరంగా చెప్పాడు. అతని కథ విన్న రమణి కదలిపోయింది.

"ఇప్పుడు చెప్పండి రమణీ ! నేను త్రిభువనరావుని సాధించాలను కోవడం తప్పేమీకాదుగా ? అతని టెండర్ వివరాలు నా వద్దతుల్లో నేను తెలుసుకోవడం నేరమా ?"

"లేదు వైభవ్‌జీ ! లేదు...త్రిభువనరావు ఎన్ని మోసాలు చేస్తున్నా-ఎంతమంది కంట్రాక్టర్లని అన్యాయంగా వదుగొడుతున్నా ఇన్నాళ్లుచూస్తూ ఊరుకోవడం మించి ఏమీ చెయ్యలేక పోయాను. ఇంతకాలానికి అతన్ని ఢీకొనే వ్యక్తి ఈ కాంట్రాక్టర్ల ప్రపంచంలో పుట్టినందుకు ఆనందంగా ఉంది..."అంది రమణి ఎక్సైటింగా.

త్రిభువనరావు భవిష్యత్ ప్లాన్‌లూ -తను కొట్టేసిన టెండర్ పనిని ఎలా అడ్డుకోబోతున్నాడో చెప్పమని వైభవ్ ఇంకా ఎందుకడగలేదా అని ఆలోచిస్తూ -

"త్రిభువనరావు మీ పనికి అడ్డు తగలబోతున్నాడు."అంది.

"ఇందాకే చెప్పాగుగా ? ఈ విషయంలో మీరు నాకేమైనా సాయం చెయ్యగలరా ? నా కేరీర్‌ను దృష్టిలో పెట్టుకొని చెప్పండి..." . అన్నాడు.

అతనంత డైరెక్ట్‌గా అడిగేసరికి కంగారుపడింది రమణి. ఇది తన లాస్ట్ కుట్రలు తనకి నచ్చకపోయినా -ప్రొఫెషనల్ సీక్రెట్స్ బయటపెట్టాలంటే క్షణం భయపడిందామె మనసు. తన సిన్సియారిటికి సంబంధించిన విషయం, త్రిభువనరావు ఎలాంటివాడైనా మూడేళ్లుగా అతని ఉప్పు తింటోంది తను. ఈరోజు వైభవ్ తనకి స్నేహితుడయ్యాడు గదా అని ఆ రహస్యాలు బట్టబయలు చెయ్యడం న్యాయమా? ఎదురుతిరిగిందామె మనసు.

"ఏమిటి రమణీ ఆలోచిస్తున్నారు ?"

"సారి వైభవ్‌గారూ ! నేను స్వామిద్రోహం చెయ్యలేను..." అంది. "దట్స్‌గుడ్ మిస్‌రమణీ! మీ నిజాయితీ నాకు నచ్చింది. మీ మనసు " తెలుసుకొనేందుకే నేనలా అడిగాను. నాకు సాయం చెయ్యాలని మీ మనసు ఎంత ఉవ్విళ్లూరుతోందో కూడా నేనూహించగలను. మీ వ్యక్తిత్వానికిదో చిన్న పరీక్షనుకోండి..." అన్నాడు.

"మరి...ఆ ఆపదని ఎలా ఎదుర్కుంటారు మీరు ?" ఆందోళనగా అడిగింది.

"ఆ టెండర్ రేట్లు ఎలాతెలుసుకున్నానో -మీ బాస్ కుట్రలు కూడా అలాగే తెలుసుకుంటాను. నా వద్దతులేవో నాకున్నాయి. ఈ గొడవల్లో మిమ్మల్ని ఓ పావుగా చేసి -మన స్నేహాన్ని కలుషితం చేసుకోవడం నాకిష్టంలేదు..." చెప్పాడు వైభవ్ సిన్సియర్‌గా.

నిజానికి ఆమెతో స్నేహం స్టేటజీ తోనే మొదలుపెట్టాడు. వైభవ్. అయితే అమయకత్వంతో కూడుకున్న ఆమె మంచితనం అతన్ని స్టేటజిగా ఉండనివ్వలేదు. రమణి పట్ల అతనికోవిధమైన ఆపేక్షలాంటిది. వీర్పడింది.

ఇంటిముందు బైక్ దిగుతూ -

"ఓసారి ఇంట్లోకి రండి...మా అమ్మను పరిచయం చేస్తాను..."అంది.

"ఇప్పుడు కాదు...మరోసారి...వస్తాను రమణీ... గుడ్‌నైట్ ! "అంటూ ముందుకి దూసుకుపోయాడు వైభవ్.

అతను వెళ్లినవేపే ఆరాధనగా చూస్తూ నిలబడిపోయింది రమణి.

** ** **

సరిగ్గా అదే సమయానికి -

రోడ్స్ అండ్ బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీర్ పణిభూషణరావు ఇంటిముందు ఆగింది త్రిభువనరావు టయోటా.

వరండాలో కూర్చుని మేగజైన్ తిరగేస్తున్న పణిభూషణరావు కారుదిగి లోనికొస్తున్న త్రిభువనరావునిచూసి -

"హాలో... రండి... రండి... ఏమిటింత రాత్రి వేళ వచ్చారు?"

"మా విషయం మీకు తెలియందేముంది? మొన్నటి కాంట్రాక్టు విషయమే! అది రానందుకు నాకేం బాధ లేదుగానీ - ఎస్టేజ్ ప్రాబ్లం వచ్చింది. ఆ కాంట్రాక్టుని మీరెలాగయినా ఆపుచెయ్యాలి?"

"ఎలా సాధ్యం? టెండర్స్ ఓపెన్‌చేసి డిక్లేర్ చేశాగా?"

ఆశ్చర్యంతో అడిగాడు పణిభూషణరావు.

"అఫ్‌కోర్స్! కానీ - తిరిగి ఆ వర్క్ డిజైన్‌లో మార్పులు అవసరమని మీరు భావిస్తున్నట్లూ - టెక్నికల్‌గా ఆ పని స్వరూపం మారడంతో తిరిగి వర్క్‌లోడ్‌నూ - సేవర్‌నూ 'రిడిజైన్' చేస్తున్నట్లూ - అందుకే ఆ టెండర్‌ని కాన్సిల్‌చేసి తిరిగి

అని అడిగాడు ఆప్యాయంగా.

"మరేంలేదు. మిమ్మల్ని చూసి చాలాకాలమైంది కదా... ఓసారి చూడాలని వచ్చాను. అన్నట్లు ఈ మధ్య ఎవరో స్టేట్స్‌నుంచి వస్తూ రాయల్ సెల్యూట్ తెచ్చిచ్చారు. నా బ్రాండ్ అదికాదుగా? అందుకే మీకోసం తెచ్చాను..." అని డ్రైవర్‌వేపు చూశాడు.

మరునిమిషం ఒరిజినల్ ప్యాకింగ్‌లో ఉన్న రాయల్ సెల్యూట్ విస్కీ బాటిల్ చీఫ్ ఇంజనీర్ పణిభూషణరావు కిచ్చి బయటికెళ్లి పోయాడు డ్రైవర్.

లక్షలు కుమ్మరించినా కలగని ఆనందం - ఇలాంటి విస్కీ బాటిల్స్ ఇస్తే కలుగుతుంది కొందరికి. పణిభూషణరావు ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

"థాంక్స్! ఇప్పుడు చెప్పండి. మీరొచ్చిన పనేంటో... పనిలేందే మీరు రారని నాకు తెలుసు..."

త్రిభువనరావు నవ్వేసి -

"మా విషయం మీకు తెలియందేముంది? మొన్నటి కాంట్రాక్టు విషయమే! అది రానందుకు నాకేం బాధ లేదుగానీ - ఎస్టేజ్ ప్రాబ్లం వచ్చింది. ఆ కాంట్రాక్టుని మీరెలాగయినా ఆపుచెయ్యాలి?"

"ఎలా సాధ్యం? టెండర్స్ ఓపెన్‌చేసి డిక్లేర్ చేశాగా?"

ఆశ్చర్యంతో అడిగాడు పణిభూషణరావు.

"అఫ్‌కోర్స్! కానీ - తిరిగి ఆ వర్క్ డిజైన్‌లో మార్పులు అవసరమని మీరు భావిస్తున్నట్లూ - టెక్నికల్‌గా ఆ పని స్వరూపం మారడంతో తిరిగి వర్క్‌లోడ్‌నూ - సేవర్‌నూ 'రిడిజైన్' చేస్తున్నట్లూ - అందుకే ఆ టెండర్‌ని కాన్సిల్‌చేసి తిరిగి కొత్త టెండర్లు పిలుస్తున్నట్లూ చెప్పాలి!" చెప్పాడు త్రిభువనరావు.

నోరు తెరిచాడు పణిభూషణరావు.

"వాడ్డూయూ మీన్? ఇది నా చేతిలోని పని అనుకుంటున్నారా? రోడ్లు భవనాలశాఖ సెక్రటరీ - అడిషనల్ సెక్రటరీ - మంత్రి - ఈ ముగ్గురూ కలిసి ఎక్స్‌పర్ట్ కమిటీ నిర్ణయాన్ని అడిగి టెండర్ ఆపుచేస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చెయ్యాలి. ఇదంతా పెద్ద తతంగం. ఇందులో ఏ ఒక్కరు అనుచితంగా ప్రవర్తించినా ఉద్యోగాలూడిపోతాయ్. దిసీజ్ డి పార్టుమెంటల్ మేటర్! పైగా పని విజయవాడ వర్కిల్లోనిది. నేను బుధవారంనాడు విజయవాడవెళ్ళి - అక్కడ డిజైన్ చెక్‌చేసి సైనల్ కాపీని వర్క్‌స్పాట్‌లో కాంట్రాక్టర్‌కి అందజేస్తాను. అలాగే వర్క్‌స్పాట్‌లో కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్‌కూడా ఇవ్వాలి... ఇంత తతంగం ఉండగా...ఆ

అతని మాటల్ని కట్‌చేస్తూ -

"అనండి పణిభూషణరావుగారూ! నేను ఫీల్డ్‌కి కొత్తకాదు. ఈ తతంగాలన్నీ నాకూ తెలుసు. చిన్నపిల్లలడికి చెప్పినట్లు చెప్పనక్కర్లేదు. నాకు మీరు చెయ్యాల్సిన సాయమల్లా ఒక్కటే! డిజైన్స్‌కికూడా మీరే చీఫ్ ఇంజనీర్ గనుక మీరు తలుచుకుంటే అంత కష్టమైనపనేంకాదు. మీకష్టానికి తగిన ఫలితం ఉంటుంది..."

"ఫలితం మాట అలా ఉంచండి... ఈ విషయంలో నేనేరకంగా సాయం చెయ్యగలను?" అయోమయంగా అన్నాడు.

"చెప్తాను. మీరు విజయవాడకి బుధవారంకాకుండా మంగళవారమే బయల్దేరండి. పాత డిజైన్ ప్రకారం వర్క్ పూర్తిచేస్తే ఆశించినంత ప్రయోజనం ఉండదనీ - డిజైన్‌లో మార్పు అనివార్యమనీ - ఈ విషయం వర్క్‌స్పాట్ చూశాక నిర్ణయించుకున్నాననీ - నివునులు వెంటనేవచ్చి 'స్పాట్'ని ఓసారి పరిశీలించాలనీ - తమ మాచన వచ్చకపోతే యథావిధంగా వర్క్ ప్రారంభిస్తాననీ ఓ టెలిగ్రాం కొట్టండి.

వీలైతే అక్కడ మావరిందెండెంట్ ఇంజనీర్‌ని మేనేజ్ చెయ్యండి. ఖర్చులు నేను భరిస్తాను. ఇక్కడ నేను మంత్రినీ - సెక్రటరీలనీ - మనుమల కమిటీనీ - నేను మేనేజ్ చేస్తాను. మీకెలాంటి శ్రమా లేదు. ఆ మేరకు టెలిగ్రాం ఇవ్వడమే!ఈ నివులంగా చెప్పాడు త్రిభువనరావు.

"అవునమకోండి! అయివార్క్..." నసిగాడు పణిభూషణం.

"ఆ రిస్క్‌కి తగ్గనట్టుగా మిమ్మల్ని గౌరవిస్తాను... ఐదులకారాలతో - చాలా?" అన్నాడు త్రిభువనరావు.

మడుతుపట్టిన చెమటని తుడుచుకుని గుటకనేశాడు పణిభూషణం. తాను చెయ్యాల్సిన పని ఒక్క టెలిగ్రాంకొట్టి వర్క్ 'డిలే' అయ్యేలా చూడడమే! వ్యతిపేలం ఎక్కువ - అలాగే 'రిస్క్'కూడా ఎక్కువే! రిస్క్ అనుకుంటే అదనపు సంపాదన ఎలా వస్తుంది?

"ఏంటి సార్ ఆలోచిస్తున్నారు? మీరు ఓకే అనండి -"

(ఇంకావుంది)

రెండు పార్టీలలోనూ అంతర్గత విభేదాలు

ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు చోటు చేసుకున్నాయి. ఈ విభేదాలు నానాటికీ చిలికి చిలికి గాలివానగా తయారయ్యే ప్రమాదముంది. ఇటీవల జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులను ఎంపిక చేసిన లగాయితూ ఈ విభేదాలు మొదలయి రాను రాను ఉపాధ్యాయ ట్రాన్స్ఫర్లలో కూడా ఈ విభేదాలు పొడచూపి ఒక వర్గానికే ప్రాధాన్యత నిచ్చి ప్రత్యర్థి వర్గానికి ఏ మాత్రం విలువ నీయకుండా చూచుచున్నారని ఆ వర్గంవారు ఆరోపిస్తున్నారు. అయితే ప్రత్యర్థి వర్గం వారిలోని శాసనసభ్యులు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో స్వయంగా కలియుటకు ఆసక్తివి కనబరచక వారి పనులు వారి అనుచరుల ద్వారా జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలుకి పంపించు చున్నట్లు తెలియుచున్నవి. ఇటీవల ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు శాసన సభ్యులు వారి నియోజక వర్గాల్లో అవసరమగు ఉపాధ్యాయ బదిలీల పట్టీలను వారి అనుయాయుల ద్వారా పంపినపుడు ఆ వాత్తాహరునికి ముఖస్తుంగా చెప్పుటకు వీలు కాకుండా



శ్రీకాకుళం జిల్లా లేఖ

ఇంటర్వ్యూ ఇవ్వమండా జవాను ద్వారా లిస్టులను తీసుకొని పంపించి వేసినట్లు తెలియుచున్నది. జిల్లాలో ఈ ప్రత్యర్థి వర్గం బలం నానాటికీ హెచ్చు కాగా అధికార వర్గం తమ పట్టుని క్రమేణా కోల్పోవుచున్నట్లు తెలియుచున్నది. అధికార వర్గాలలో తమకు తెలుగుదేశం అధిష్టాన వర్గంలో హెచ్చు సన్నిహితంగా ఉన్నామనే భావం వారిలో కలుగుటమే ఇందుకు కారణాలు. అయితే ప్రస్తుత జిల్లా మంత్రి మాత్రం ఈ వ్యవహారంలో తలదూర్చక అందరికీ సమానమగు ప్రాతినిధ్యం వహించి అందరి అభ్యర్థనాలను మన్నించి కార్యక్రమాలను కొనసాగించుచున్నారు.

ముఖ్యంగా అసమ్మతి వర్గంలో యున్న మాజీ మంత్రులికి కూడా ఎటువంటి సహకారం అందీయక నిరాకరించుచున్నట్లు తెలియుచున్నది. అసలు మొత్తం జిల్లా యంత్రాంగం అంతా అధికారయుతమైన కార్యక్రమాలు ఒక కుటుంబంలో కేంద్రీకృతమై ఉన్నట్లు పరిపాలన యంత్రాంగాన్ని వారే నడుపుతున్నట్లు నిరసనలు వినవచ్చుచున్నవి. త్వరలో రాబోవు ఎన్నికలలో టిక్కెట్టు ఎవరికి యిస్తారో లేదో అన్నది నిశ్చితం కానప్పటికీ 75 శాతము విద్యాధికులైన యువకులకు తెలుగుదేశం అధిష్టానవర్గం టిక్కెట్లు ఇవ్వనున్నట్లు తెలియుచున్నది. ఆయా ప్రాంతాలలోని వ్యక్తులయొక్క గుణ గణాలను, పార్టీ పట్ల తమ విధేయతను యితర అర్హతలను కూడా అప్పుడే సేకరించినట్లు తెలియుచున్నది.

పోతే కాంగ్రెసు పార్టీలో కూడా ఈ నిరసన ధోరణులు యిటీవల జిల్లాలో పి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఎం. చెన్నారెడ్డి పర్యటన సందర్భంలో వ్యక్తమైనాయి. మాజీ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు, ప్రస్తుత కాంగ్రెసు నాయకులు శ్రీ బగ్గు లక్ష్మణరావు, జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధర్మాన ప్రసాదరావు, మరి కొంత మంది కాంగ్రెసు నాయకులు శ్రీ చెన్నారెడ్డి కార్యక్రమానికి హాజరు కాకపోవడం విశేషం. ముఖ్యంగా జిల్లాలో పార్టీ పదవులు అన్నియును కావులకు, కాళింగులకే పరిమితమైనవని, వెలమలకు తగిన ప్రాధాన్యత లేకపోవడమే యిందుకు కారణము.

అయితే జిల్లాలో వెలమజాతికి చెందిన నాయకులలో ప్రముఖులు కొందరు యిటీవల కాంగ్రెసులో చేరినందున వారిని ఎంతవరకు నమ్మవచ్చుననే అనుమానాలు కూడా జిల్లా కాంగ్రెసు వాదులలో కలిగియున్నది.

జిల్లాలో రోజ్‌గార్ యోజన నిధులు కొన్ని పంచాయతీలకు రెండో విడత కూడా విడుదల అయినవి. అనేక పంచాయతీలలో తొలివిడత నిధులు మంజూరీ అయిన తరువాత ఆయా పంచాయతీలు చేపట్టవలసిన పనులు మంజూరీ నిమిత్తం మండల ప్రజాపరిషత్ అధికారులకు పంపిననూ, అవి యింకా తిరిగి రాలేదు. కొన్ని పంచాయతీలలో చేపట్టవలసిన పనులలో గ్రామ ప్రజల్లో విభేదాలు కలిగి ప్రత్యామ్నాయ పనులను సూచించుచున్నారు. కొన్నిచోట్ల మంజూరీ అయిన పనులు చెల్లించుటకై చెక్‌పవర్ సర్పంచ్ మరియొక నభ్యునికి కలిగియున్న వారిలో వారికి విభేదాలు కలిగి డబ్బు డ్రా చేయుటకు అనాసక్తత చూపుతున్నారు. ఈ నిధులు వినియోగించుటలో చూపిన మార్గదర్శక సూత్రాలను కొన్ని పంచాయతీలలో విస్మరించి వారి వారి ఇష్టానుసారంగా పంచాయతీ సర్పంచులు ప్రవర్తించు చున్నారని బదుగువర్గాల ఉపాధి కల్పనకు వినియోగించ వలసిన నిధులు గ్రామంలో అందరికీ సమంగా ఉపాధికల్పనకు వినియోగించు చున్నారని కొన్ని చోట్ల అభియోగాలు వినవచ్చుచున్నవి. ఈ రోజ్‌గార్ నిధులు సక్రమంగా వినియోగించే కార్యక్రమం జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం గ్రామాలలో పర్యటించి నవురు సర్పంచులకు సరైన సలహాలు ఈయవలసి యున్నది.

జిల్లాలో చెంతుఒరియా జాతికి చెందినవారు సుమారు 16 వేల మంది కలరు. వీరు ముఖ్యంగా ఇచ్ఛాపురం, మందస, పలాస, టెక్కలి, పిరుగుట్టా, పాలకొండ మున్నగు మండలాల్లో అత్యధిక సంఖ్యాకులు ఉన్నారు. వీరిని తొలుత ఎస్.టి.లుగా గుర్తించి ఉద్యోగాలు యితర విద్యా రాయితీలు ఈయబడినవి. అయితే దరిమిలా వీరిని ఎస్.టి.గా గుర్తించుటకు అధికారులు నిరాకరించి జిల్లాలో మండల రెవెన్యూ అధికారులు వారికి సర్టిఫికేట్సు ఇవ్వడం నిరాకరించినందువలన వీరు తీవ్ర అసంతృప్తికి లోనగుచున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో ఈ జాతివారు హెచ్చుగా ఉన్న గ్రామాల్లో పంచాయతీ మెంబర్ల స్థానాలను ఎస్.టి.లుగా రిజర్వు చేయబడినవి. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అటు రాష్ట్ర ప్రభుత్వం సముచితమగు చర్య తీసుకొని వారిని ఎస్.టి.లుగా మరల గుర్తించే అవశ్యకత ఎంతైనా ఉంది.

-ఆర్. పద్మనాభరావు, టెక్కలి.

విశ్వదర్శనం

చైనా సెటిలైట్స్‌కి గిరాకి

అమెరికా, యూరప్‌లు మాత్రమే ఇంతవరకు గుత్తాధిపత్యం వహించిన ఉపగ్రహాల (సెటిలైట్) ప్రయోగాల మార్కెట్‌లోకి చైనా కూడా ప్రవేశించి అంతర్జాతీయ ఆర్డర్‌లను సంపాదిస్తున్నది.

విశ్వసనీయమైన కారియట్ రాకెట్లు, ఉపగ్రహాల ట్రాకింగ్ అండ్ కంట్రోల్ విజ్ఞానం కలిగి వున్న చైనాకు గత ఏడాది నుండి కువ్వతెప్పలుగా ఆర్డర్లు వచ్చిపడుతున్నాయి.

మొదటి ఆర్డర్ 1987లో స్వీడన్ కంపెనీ నుండి లభించింది. ఈ కంపెనీ తయారుచేసిన వైజ్ఞానిక ఉపగ్రహాన్ని 1991లో కక్ష్యలో ప్రవేశపెడతారు. కాగా గత నవంబర్‌లో ఆస్ట్రేలియా కంపెనీతో చైనా మరో ఒప్పందం చేసుకున్నది. ఈ ఆస్ట్రేలియా కంపెనీ తరపున కమ్యూనికేషన్‌ల ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చైనా ప్రయోగించి పెడుతుంది.

ఈ ఏడాది హాంగ్‌కాంగ్‌కు చెందిన కమ్యూనికేషన్‌ల కంపెనీ నుండి "ఆసియా ఉపగ్రహం" ప్రయోగానికి సంబంధించి చైనాకు కంట్రాక్టు లభించింది. ఈ ఉపగ్రహాన్ని వచ్చే ఏప్రిల్‌లో ప్రయోగిస్తారు.

"ఉపగ్రహాలను ప్రయోగించే అంతర్జాతీయ వేలంలో మేము పాల్గొంటున్నాం. ఈ రంగంలో ఫ్రెంచ్ ప్రయోగసంస్థ నుండి మాకు పోటీ ఎదురవుతున్నది" అని చైనా సంస్థ ఉపాధ్యక్షులు ఉకెరి తెలిపారు.

బ్రెజిల్, సౌదీ అరేబియాల ప్రాజెక్టుల కంట్రాక్టులు తమకే లభించవచ్చునే ఆశాభావాన్ని ఉకెరి వ్యక్తం చేశారు. థాయిలాండ్, పాకిస్తాన్‌ల నుండి ఆర్డర్‌లను సంపాదించేందుకు చైనా తమ ప్రతినిధి వర్గాలను ఈ దేశాలకు పంపించబోతున్నది. కాగా తమ కొరకు ఉపగ్రహాన్ని తయారుచేసి ప్రయోగించి పెట్టవలసిందిగా దక్షిణ కొరియా కోరింది.

చైనా అంతరిక్ష పరిశోధన పరిశ్రమలో ఇప్పుడు దాదాపు లక్షమంది పనిచేస్తున్నారు. వీరిలో వాలుగవ వంతు మంది ఇంజనీర్లు, పరిశోధనవేత్తలువున్నారు.

ఏడాదికి నది ఉపగ్రహాలను తయారు చేసి, ప్రయోగించగల స్థితిలో చైనా రోదసి పరిశ్రమ వున్నదని చైనా అంతరిక్ష పరిశోధన వ్యవహారాల మంత్రి రాన్ కొటాంగ్ తెలియచేశారు. అయితే ప్రయోగ వాహకాలను తయారు చేయుటమే కొంత అవరోధంగా వున్నదని ఆయన అన్నారు. వాణిజ్య పరంగా ఉపగ్రహాలను ప్రయోగించే మార్కెట్‌లోకి చైనా ప్రవేశాన్ని అమెరికా, యూరప్ అంతరిక్ష కార్యక్రమాలకు ముప్పుగా చూడరాదని వీరు కోరారు.

హెగ్గిన్స్‌ను ఉరితీశారు

ఇజ్రాయిలీలు షేక్ అబ్దుల్‌కరీం ఒబీద్ అనే ముస్లిం మతాచార్యుని అపహరించినందుకు ప్రతీకారంగా అమెరికా మెరైన్ లెఫ్టినెంట్ కర్నల్ విలియం ఆర్. హెగ్గిన్స్‌ను తాము ఉరి తీశామని ఆయనను పోలిబందీగా లోగడ నిర్బంధించిన, ఇరానియన్ అనుకూలవియిట్ ముస్లిం తీవ్రవాదులు సోమవారం తెల్పారు. లె. కర్నల్ హిగ్గిన్స్‌ను ఉరి తీసిన దృశ్యం చూపించే ఒక వీడియో టేప్‌ను కూడా వారు విడుదల చేశారు.

లె. కర్నల్ హిగ్గిన్స్ అని చెప్పబడుతున్న ఒక మనిషి, ఉరిమ్రానుమంచి, కండ్లకు తెల్లని గంతలు కట్టివుండి కాళ్ళూ చేతులూ కట్టివుంచబడి తలముందుకు వంగి వ్రేలాడుతున్న ఒక దృశ్యం, వీడియో టేప్‌లో కనిపించింది.

అరబిక్ భాషలో టైపు చేయబడిన ఒక ప్రకటనలో 44 ఏళ్ళ యీ పోలీబందీని, మధ్యాహ్నం 3 గంటలకు ఉరితీసినట్లు భూమిపై అలగార్చబడిన వర్గం సమబ్రదరణ సంస్థ వారి సంతకాలతో ఆ ప్రకటన అందజేయబడింది. ఈ ప్రకటనా వీడియో టేప్, నిర్దేశించిన గడువుకు ఒక గంట తర్వాత ఒక పాశ్చాత్య వార్తా సంస్థకు అందజేయబడింది.

ఒబీద్ సమీపబంధువులపై పోలీసు

విదేశీ పోలీ బందీలను, హత్యచేస్తామని చెదిరింపులను, లెక్కచేయకుండా, ఆ చెదిరింపులకులయినా, తాము అపహరించిన ఇరానియన్ అనుకూల ముస్లిం మతాచార్యుడు "హెజ్‌బుల్లా" నాయకుడుగా చెప్పబడుతున్న షేక్ అబ్దుల్ కరీం ఒబీద్‌ను వదిలిపెట్టబోమని, ఇజ్రాయెల్ ఉప విదేశాంగమంత్రి బెంజమిన్ నెతాన్యహూ ప్రకటించాడు.

ముగ్గురు ఇజ్రాయెలీ సైనికులనూ, విదేశీ పోలీబందీలనూ, షియైట్ పోరాటవాదులు విడుదలచేసిన క్షణంలో, హెజ్‌బుల్లా నాయకుడు షేక్ అబ్దుల్ కరీం ఒబీద్‌ను, ఇతర షియైట్ ఖయిదీలనూ తాము విడుదల చేయగలమని, షియైట్ తీవ్రవాదులకు శ్రీ నెతాన్యహూ తెలియచేశారు. అమెరికా మెరైన్ లె. కర్నల్ హిగ్గిన్స్‌ని అపహరణకు తానే మార్గదర్శకత్వం ఇచ్చినట్లు ఒబీద్ ఒప్పుకున్నట్లు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు ఎవరు నిర్బంధించి వుంచారో కూడా ప్రశ్నించిన ఇజ్రాయెల్ వర్గాలకు ఒబీద్ గుర్తులు చెప్పారని ఆ సైనిక ప్రతినిధి పేర్కొన్నారు.

తాము సోమవారం కర్నల్ హిగ్గిన్సిని హత్యచేశామని ఆయనను నిర్బంధించిన వారు ప్రకటించారు.

హిగ్గిన్స్‌ను అపహరించిన వారిపై చర్యతీసుకొనాలని యోచిస్తున్నారా అని అడగ్గా, చెప్పటానికి ఇజ్రాయిలీ అధికార్లు నిరాకరించారు.

విప్లవ భారతం

పోలీస్‌అధికారి సస్పెన్షన్

జూలై 15 న భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ ఉద్యోగి బసుదేవ్ రవాని పోలీస్ స్టేషన్‌లో మరణించిన సంఘటనపై ధన్‌బాద్‌లోని లోయాబాద్ పోలీస్ స్టేషన్ అధికారిని దక్షిణ బీహార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సస్పెండ్ చేశారు. బసుదేవ్ రవానిని పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసల పాల్జేయటమే కాక, అతనిని దహనం చేసిన పద్ధతి కూడా అనేక అనుమానాలు తావిచ్చింది. ఈ లాకప్ మృతిపై జూలై 20 న బీహార్ శాసనసభలో పెద్ద ఎత్తున వివాదం చెలరేగింది. జీరో అవర్‌లో పాలక పక్షానికి చెందిన ధన్‌బాద్ శాసనసభ్యుడు ఎస్.సి. రే ఈ విషయాన్ని ప్రస్తావించారు.

సాధారణంగా పోలీస్ స్టేషన్ అధికారి అవధేశ్వర్‌పై ధన్‌బాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకున సస్పెండ్ చేయాలి. కాని ఆ పోలీస్ స్టేషన్ అధికారిపై చర్య తీసుకోవడానికి పోలీస్ సూపరింటెండెంట్ నిరాకరించడంతో, అసాధారణ పరిస్థితుల్లో పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

లోయాబాద్ పోలీస్ స్టేషన్ అధికారిపై చర్య తీసుకోవడానికి పాట్నాలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో పలువురు సుముఖంగా లేరని తెలుస్తున్నది. ఆ అధికారికి మద్దతునిస్తున్న పోలీసు సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకుంటే వారు వ్యతిరేకత వ్యక్తం చేసే పరిస్థితి వున్నది. జూలై 13న స్థానిక దినపత్రిక సంపాదకుడు బి.యన్. శర్మను పోలీస్ సూపరింటెండెంట్ అరెస్ట్ చేసినప్పుడు పాత్రికేయులమంచి తీవ్ర విరసన ఎదురైంది. ఆ పోలీసు సూపరింటెండెంట్‌ను తక్షణం బదిలీ చేయాలని పాత్రికేయులు ఆందోళన చేసారు.

లాకప్‌లో మరణించిన బసుదేవ రవాని రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘంలో క్రియాశీల కార్య కర్త. జూలై 15వ అతనిని పోలీసులు అరెస్టు చేసి విర్రక్షిణ్యంగా కొట్టారని, పేలీసులకు లంచం ఇవ్వనందువల్ల అతనిని అరెస్ట్ చేసారని బసుదేవరవాని సోదరుడు ఆరోపించాడు. పోలీసు లాకప్‌లో మృతి చెందిన బసుదేవరవాని మృత దేహాన్ని. లోయాబాద్ సెంట్రల్ హాస్పిటల్‌లో పోస్ట్ మార్టమ్‌కోసం తరలించారు. అనంతరం తెలివరలో దహనం చేసారు. ఈ సంఘటన జరిగిన తెల్లవారి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొన్నది. కాలరీ కార్మికులు లోయాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి రోడ్డు రాకపోకలను అటకాయించారు.

రాజకీయరచ్చకెక్కిన కుటుంబ తగాదా

సిక్కింలో భార్యాభర్తల తగాదా కుటుంబ స్థాయిని దాటి రాజకీయ స్థాయికి ఎదిగింది. ఆ భార్యా భర్తలు ఎవరో కాదు రాష్ట్ర ముఖ్యమంత్రి నరబహదూర్ భండారీ , ఆయన శ్రీమతి లోక్‌నథ వభ్యురాలూ ఆ యిన దిల్‌కుమారీ భండారీ. జూలై 18వ దిల్‌కుమారి భండారీ కాంగ్రెసు (ఐ) లో చేరిపోయినట్లు గాంగ్‌టక్ నుండి ప్రకటించారు. అవిడ ఆ సమావేసంశం సిక్కిం సంగ్రాం పరిషత్‌ను బాగా దుయ్యబట్టారు. సిక్కిం సంగ్రాం పరిషత్ రాజీనామా చేసారా ? అని అడిగితే అదే ఒక లంచగొండి పార్టీ అయితే దానినుండి రాజీనామా ఏమిటి? అని అన్నారు. కాని ముఖ్యమంత్రి నరబహదూర్ భండారీ మాత్రం సిక్కిం సంగ్రాం పరిషత్‌కు రాజీనామా చేయకుండా కాంగ్రెసులో చేరే అధికారం లేదని స్పష్టం చేశారు.

భార్యా భర్తల మధ్య తగాదాకు కుటుంబ సమస్యలే కారణమని ఆ తర్వాత అవి రాజకీయ తగాదాలకు దారితీసాయని అంటారు.

శ్రీ నరబహదూర్ భండారీ సరళా రాయీ అనే ఆమెను వివాహం చేసుకున్నప్పటినుండి గొడవలు ప్రారంభం అయ్యాయి. శ్రీమతి దిల్ కుమారి పిల్లలతో సహా ఢిల్లీకి మకాం మార్చి రాజీవ్ గాంధీతో సంప్రతింపులు ప్రారంభించారు. ఆమె కాంగ్రెసులో చేరే ముందు రాజీవ్ గాంధీని, ఆర్.కె. ధావన్‌ను అనేక సార్లు కలిసినట్లు వార్తలు వెలువడ్డాయి.

దిల్‌కుమారి భండారీని కాంగ్రెసులో చేర్చుకోవటం వల్ల ఆ పార్టికి కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ఆమె కాంగ్రెసులోకి వస్తే సిక్కిం సంగ్రామ్ పరిషత్ క్రింద ఉన్న 32 మంది శాసన సభ్యుల్లో నగం మందికిపైగా కాంగ్రెస్‌లోకి మారే అవకాశం ఉంది. మొదటి నుండి శ్రీమతి భండారీ మొగ్గు కాంగ్రెసు వైపునే ఉంది. అందుకే బోఫోర్స్ కుంభకోణానికి సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీలో ఆమెను కూడా ఒక సభ్యురాలిగా ఎన్నుకున్నారు. ఆమె ప్రతిపక్షాల వాదనను ఖండిస్తూ చాలా తీవ్రంగా వాదించింది.

అటు నరబహదూర్ భండారీకి కూడా కాంగ్రెసులో చేరే ఉద్దేశ్యాలు వుండేవి. కాని ప్రధాని రాజీవ్‌గాంధీ మాత్రం సిక్కిం సంగ్రాం పరిషత్‌ను అలాగే

ఒరులేయవి యొనరించిన పరవర యపియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

బీరేంద్ర నిష్క్రమణ

మాజీ కేంద్ర మంత్రి శ్రీ రావుబీరేంద్రసింగ్ లోక్‌సభ సభ్యత్వానికి, కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజినామా చేసి సోమవారంనాడు లోక్‌సభ నుంచి మౌనంగా నిష్క్రమించిన ఉదంతం కాంగ్రెస్‌పార్టీ అగ్ర నాయకత్వాన్ని అమితంగా కలవరపెట్టినట్టు అవగతమౌతున్నది. వారి కలవరపాటు అర్థం చేసుకోదగినదే. దెబ్బ చిన్నదే అయినా తగిన సమయంలో తగలకూడనిచోట తగిలితే దాని వల్ల ప్రాణాలుకూడా పైకెగిరిపోతాయి. శ్రీ బీరేంద్రసింగ్ రాజీనామావల్ల కాంగ్రెస్‌పార్టీకి అటువంటి అరుదైన దెబ్బ తగిలిందని అనుకోవడంలో తప్పు లేదు.

హర్యానాకు చెందిన శ్రీ బీరేంద్రసింగ్ మంచివాడు, నిజాయితీవరుడని పేరు గడించుకొన్నవాడు. హర్యానాలోని రేవార్, మహేంద్రగఢ్ లోక్‌సభా నియోజకవర్గాలలో గెలుపు, వోటములను నిర్ణయించగల అహిర్ తెగ వారి నాయకుడు. కాంగ్రెస్‌పార్టీలో నైతిక విలువల, ప్రజాస్వామిక పద్ధతుల పతనంపట్ల అమితంగా ఆవేదన చెందిన కొద్ది మంది కాంగ్రెస్ వారిలో ప్రముఖుడు. అటువంటి వ్యక్తి ఎన్నికలకు ముందు పార్టీ నాయకత్వ వ్యవహార సరళివల్ల మరొక్కసారి మరింత బిగ్గరగా ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీ నుంచి నిష్క్రమించడం, అందులోనూ పన్నెండు పార్టీలకు చెందిన వంద మందికిపైగా ప్రతిపక్ష పార్లమెంటు సభ్యుల రాజీనామాల వరంవర సాగుతున్న సమయంలోనే శ్రీ బీరేంద్రసింగ్ వంటి ప్రముఖుడు కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిపోవడం ఆ పార్టీకి తీవ్ర విఘాతమేనని చెప్పక తప్పదు. బీరేంద్రసింగ్‌ను బుజ్జగించి పార్టీలో కొనసాగేటట్టు చేయడానికి అధిష్ఠానవర్గం చివరి నిముషంలో చేసిన ప్రయత్నం ఫలించలేదు. పోయిన బీరేంద్రసింగ్ పోతే పోయాడుగాని, ఆయన అడుగుజాడలలో మరి కొంతమంది పార్లమెంట్‌సభ్యులు పార్టీని వీడిపోకుండా చూసుకోవాలనే జాగ్రత్త పార్టీ నాయకత్వంలో ఇప్పుడు చోటు చేసుకొన్నట్లు కనుపిస్తున్నది. బీరేంద్రసింగ్ రాజీనామా ఉత్తరాది రాజకీయాలలో రాగల పరిణామాలకు దిక్సూచివంటిదని అనుకోవడంలో తప్పు లేదు. శ్రీ రాజీవ్‌గాంధీ వ్యవహార ధోరణి గిట్టక లోలోపల అసంతృప్తి చెందిన మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ నుంచి బయటపడడం ఖాయమనిపిస్తున్నది. అక్కడ గాలి నెమ్మదిగా ప్రతిక్షణం వైపు మొగ్గుతున్న సూచనలు కనుపిస్తున్నాయి. బోఫోర్స్ ఒప్పందంలో అవకతవకలను ఎత్తి చూపిన వి.పి.జి. నిపేదిక ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బ తీయగా, వి.పి.జి. పై కాంగ్రెస్ దండు దాడి చేసిన తీరు కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజాస్వామిక సంస్థలకు రక్షణ, మనుగడ బొత్తిగా కరువు అనే సంగతిని చాటి చెప్పింది. వి.పి.జి.కి దురుద్దేశాలు అంటగడుతూ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు కొందరు చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి మరింత అప్రతిష్ఠ సమకూర్చి పెట్టాయి.

"వి.పి.జి.ని సభలో విమర్శించడం రాజ్యాంగం ఆయనకు కల్పించిన సమున్నత స్థానాన్ని దిగజార్చి వేయడమే. వి.పి.జి. తన విధి బాధ్యతలను నిర్భీతిగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించడాన్ని కష్టతరం చేయడమే"- ఈ మాటలు అన్నది ఎవరో కాదు. నవ భారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇరవై ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో అన్న మాటలివి.

ఇప్పుడు శ్రీ రావు బీరేంద్రసింగ్ కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి తప్పుకొంటూ రాసిన రాజీనామా లేఖలో వి.పి.జి.కి పట్టిన దుర్గతి పట్ల అమితమైన ఆవేదన వ్యక్తం చేశారు. వి.పి.జి.ని తప్పు పట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తనను తాను దిగజార్చుకొన్నదని బీరేంద్రసింగ్ చేసిన వ్యాఖ్య అక్షరసత్యం.

కాంగ్రెస్ అసమ్మతి నాయకుడు శ్రీ చిమన్‌భాయ్ మెహతాకు ఇటీవల రాజ్యసభలో సాటి కాంగ్రెస్ సభ్యుల నుంచి ఎదురైన 'సత్కారం' కూడా శ్రీ బీరేంద్రసింగ్‌ను బాధించి ఉంటుంది. అంతేకాదు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకుని తన మనసులోని నాలుగు మాటలూ వెళ్లబోసుకోవాలని శ్రీ బీరేంద్రసింగ్ రెండున్నర మాసాలుగా ప్రయత్నిస్తున్నారట. అయినా ప్రధాని దర్శనమివ్వలేదట.

ఏడాది క్రితం శ్రీ బీరేంద్రసింగ్, శ్రీ నావల్ కిశోర్ శర్మ శ్రీ రాజ్‌మంగళ్ పాండే, శ్రీ చిమన్‌భాయ్ మెహతా, శ్రీమతి ప్రభావతి గుప్తా మున్నగు పదిమంది కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి ఒక లేఖ రాస్తూపార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లుప్తం కావడం పట్ల బాధను, అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తమ లేఖాంశాలను పార్టీ నాయకత్వం గుర్తించకపోవడం కూడా శ్రీ బీరేంద్రసింగ్‌ను తీవ్రంగా బాధించింది.

శ్రీ రావుబీరేంద్రసింగ్ సుదీర్ఘ రాజకీయ యాత్రలో తదుపరి మజిలీ జనతాదల్ అని వేరే చెప్పనక్కరలేదు. ఆయన కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టడం వల్ల హర్యానా ముఖ్యమంత్రి, జనతాదళ్ అగ్ర నాయకుడు శ్రీ దేవీలాల్ హర్షం వెలిబుచ్చడం శ్రీ బీరేంద్రసింగ్‌కు, పెద్ద ఎత్తున స్వాగత సన్నాహాలు జరపడం గమనించదగిన అంశాలు. శ్రీ బీరేంద్రసింగ్ రాజీనామా చేసిన తీరు కాంగ్రెస్ పార్టీని కీలక సమయంలో గట్టి దెబ్బ తీయాలని ఉద్దేశించినదేనని రూఢి అవుతున్నది. ఇటువంటి మరి కొన్ని రాజీనామాలకు ఆస్కారం కలగకుండా ఉండడానికి కాంగ్రెస్ నాయకత్వం చేయవలసింది అసమ్మతి ఎం.పీలను కొంత కాలంపాటు బుజ్జగించడం కాదు. శ్రీ రావుబీరేంద్రసింగ్ వంటివారు పార్టీ నాయకత్వంపై చేసిన విమర్శలలోని చేదు వాస్తవాలను గమనించి ఆయా లోపాలను సరిదిద్దుకోవడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించడమే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం తక్షణ కర్తవ్యం.

కాంగ్రెస్‌పార్టీ గత కీర్తి ఘనమైనది. దానిని పునరుద్ధరించడానికి చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నం జరపకపోవడమే శ్రీ రాజీవ్‌గాంధీకి నేడు ఎదురౌతున్న దుస్థితికి కారణం. గత లోక్‌సభ ఎన్నికలలో అపూర్వమైన మెజారిటీని, తల్లి తాతలకు సైతం సాధ్యంకాని వోటు విజయాన్ని సాధించుకొన్న శ్రీ రాజీవ్‌గాంధీ మళ్లీ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాటి మహోన్నత స్థితిని పార్టీకి సాధించి పెడతారని ఆశించాము. ప్రజాస్వామ్య వికాసాన్ని కోరేవారందరిలో గూడు కట్టుకొన్న ఈ ఆశను అడియాస చేస్తున్న ఘనత మాత్రం శ్రీ రాజీవ్‌గాంధీకే దక్కుతుంది.

మంచిమాట

*తత్వశాస్త్ర అధ్యయనమంటే మరేమీ కాదు... మరణానికి మనల్ని మనం సిద్ధం చేసుకోవడానికి ప్రయత్నించడమే.

- సిసిరో

దృశ్యశ్రవణ విద్యాబోధన

విద్యారంగంలో అభివృద్ధి సామాజిక అభివృద్ధికి గల ముఖ్యమైన సాధనాలలో ఒకటి. గత నాలుగు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి మార్గంలో అనేక ఆలోచనలు చేస్తున్నాయి. ఈ ఆలోచనలలో ఒకటైన దృశ్యశ్రవణ విద్యాబోధన గురించి వివరిస్తున్నారు

సోమేశ్వరరావు మన్నె

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నలభై సంవత్సరాలు గడిచినప్పటికి, పెరుగుచున్న జనాభాకు అనువుగా అక్షరాస్యత మాత్రం పెరుగుటలేదు. విద్యా వ్యాప్తికోసం కోట్లాది రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నా నిరక్షరాస్యుల సంఖ్య మాత్రం తగ్గకుండా రోజు రోజుకు పెరుగుచూనే ఉన్నది. 1951 నాటికి 6 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అది 1981 నాటికి 24 కోట్ల స్థాయికి పెరిగింది. ప్రజలలో అక్షరాస్యత పెంపుదల కోసం కేంద్ర ప్రభుత్వం "నూతన జాతీయ విద్యా విధానాన్ని" 1986లో ప్రవేశపెట్టింది. ఈ నూతన జాతీయ విద్య విధానంలో విద్యారంగాన్ని సమూలంగా సంస్కరించటానికై కొన్ని ప్రతిపాదనలు చేసింది దీనిలో భాగంగా ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి దృశ్యశ్రవణ విద్యాబోధన, మరియు కంప్యూటర్ విద్యాబోధన కార్యక్రమాలను విద్యారంగంలో ప్రారంభించాలని తలపెట్టింది.

వైజ్ఞానికంగా అభివృద్ధి చెందిన కొన్ని దేశాలలో, ఎలక్ట్రానిక్ రంగంలో వచ్చిన మార్పుల కనుగుణంగా విద్యాబోధనలో కూడా రకరకాలు మార్పులు వస్తున్నాయి. వర్తమాన దేశాలలో పోస్టల్, రేడియో, ఆడియో, టెలివిజన్‌ల ద్వారాను, అభివృద్ధి చెందిన దేశాలలో వీడియో, కంప్యూటర్, టెలిఫోన్, ఉపగ్రహాల ద్వారాను విద్యాబోధన జరుగుచున్నది. అభివృద్ధి చెందిన అమెరికావంటి దేశాలలో కంప్యూటర్లద్వారా విద్యాబోధనే కాక పరీక్షల నిర్వహణ కూడా జరుగుచున్నది. ఇందుకు ఉదాహరణ అమెరికాలోని "కార్నీ-మెలాన్" యూనివర్సిటీలో కంప్యూటర్ పద్ధతి అమల్లో ఉన్నది. కాగా మన దేశంలో "ఇన్‌శాట్- 1బి" ద్వారా టెలివిజన్‌లో ఉన్నత విద్యా కార్యక్రమాలు ప్రసార మగుచున్నవి. భారతదేశంలాంటి వర్తమాన దేశాలలో "దృశ్యశ్రవణ విద్యాబోధన" విద్యారంగంలో నిమాత్ను మార్పుకు దోహదకారి అయింది.

ప్రాథమిక స్థాయిలో "దృశ్యశ్రవణ విద్యాబోధన"ను దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1986-87 విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టింది. పిల్లలకు బొమ్మలంటే ఇష్టం గనుక కదిలే బొమ్మలంటే మరి ఇష్టపడతారని, దృశ్య, శ్రవణ సాధనాలతో కూడుకొని ఈ విద్యాబోధన చిన్నారి లేత మనసులలో చెరగనిముద్ర వేయగలదన్న ఉద్దేశ్యంతో ప్రాథమిక పాఠశాలల్లో తొలుతగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విద్యాబోధనల వలన బాల బాలికలు పాఠాలను తేలికగా అవగాహన చేసుకుని, చదువుపట్ల ఆసక్తి పెంచుకోవానికి వీలుంటుంది. ఎక్కువగా గ్రామప్రాంతాలలోని బాలబాలికలను ఈ విద్యాబోధన ఆకర్షించవచ్చు. దీని వలన గ్రామీణ ప్రాంతాలలో కొంత అక్షరాస్యతాశాతం కూడా పెరగవచ్చు. ఇంతేగాక బాలబాలికలకు బోధన ముగిసిన పిదప ఈ సాధనాలను అనియత విద్య, వయోజన విద్యావ్యాప్తికి ఉపయోగించి, వీటి ద్వారా గ్రామీణ ప్రజలలో విద్యపట్ల ఆసక్తిని రేకెత్తించి, వారిని చైతన్యవంతులను కూడా చేయవచ్చు.

మన రాష్ట్రంలోని నల్గొండ, చిత్తూరు, కృష్ణా జిల్లాల్లోని 600 ప్రాథమిక పాఠశాలల్లో ఈ పథకాన్ని 1986-87 విద్యా సంవత్సరంలో ప్రారంభించారు. ఈ దృశ్యశ్రవణ విద్యాబోధన విధానాన్ని ఒకటి, రెండు తరగతులకు మాత్రమే మొదటిసారిగా అమలు చేయటం జరిగింది. తదుపరి మూడు, నాలుగు, ఐదు తరగతులకు కూడా దీనిని విస్తరించటం జరిగింది. ఈ పథకం కింద ఎంపిక కాబడిన పాఠశాలలన్నిటికి ఒక కలర్ టెలివిజన్, ఒక వి.సి.పి. (వీడియోక్యాసెట్ ప్లేయర్) ఒక స్టైబిలైజరును మంజూరు చేయటం జరిగింది. ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు చొప్పున మొత్తం 600 మంది ఉపాధ్యాయులను ఎంపికజేసి వీరికి దృశ్యశ్రవణ సాధనాలను నిర్వహణకు కావలసిన శిక్షణను ఎస్.ఇ.ఆర్.టి. వారితో ఇప్పించడం జరిగింది. 1987-88 విద్యా సంవత్సరంలో మరొక 377 ప్రాథమిక పాఠశాలలను, 23 ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను ఎంపికజేసి దృశ్యశ్రవణ సాధనాలను మంజూరు చేయటం జరిగింది. ఈ పాఠశాలలోని ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇప్పించటం జరిగింది. 1988-89 విద్యాసంవత్సరంలో 10,000 ప్రాథమిక పాఠశాలల్లో దృశ్యశ్రవణ విద్యాబోధనను అమలు పరచడం జరిగింది. దీనికోసం ఈ విద్యాసంవత్సరంలో రు. 21.29 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ పాఠశాలకు కావలసిన దృశ్యశ్రవణ సాధనాలను, ఉపాధ్యాయులకు కావలసిన శిక్షణను ఇప్పించడం జరుగుచున్నది. ఈ వర్తమాన విద్యాసంవత్సరంలో 11,000 ప్రాథమిక పాఠశాలల్లో దృశ్యశ్రవణ విద్యాబోధనను అమలు జరపాలని నిర్ణయించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దశలవారీగా ఈ పథకాన్ని విస్తరించవలసిన మొత్తం 40,000 ప్రాథమిక పాఠశాలల్లో అమలు జరిపేందుకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు జరపటానికి రు. 164.35 కోట్లు ఖర్చు కాగలదని, 1990 నాటికి సుమారు 90 లక్షల మంది బాలబాలికలు లాభం పొందగలరని ప్రభుత్వ అంచనా. ఇప్పటివరకు ఈ పథకం అమలు జరపటానికి సుమారు రు. 26 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. ఇప్పటి వరకు ఈ దృశ్యశ్రవణ విద్యాబోధన ద్వారా పదిలక్షల మంది బాలబాలికలు విద్యనభ్యసించ గలిగి వుంటారు. ఈ పథకం ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన ప్రాంతాలలోని పాఠశాలల్లోని బాలబాలికలకు ప్రాధాన్యత నిచ్చి వారిని విద్యావంతులను చేయటానికై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

దృశ్యశ్రవణ సాధనాలద్వారా విద్యాబోధనను అమలు జరపటంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో ఉన్నట్లుగా ఇటీవల ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి కూడా తెలిపారు. ఈ పథకం సత్ఫలితాలనిస్తున్నట్లుగాను, దీనివలన పాఠశాలలు పోజరయ్యే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుచున్నట్లుగాను, డ్రాపౌట్స్ వారిసంఖ్య కూడా తగ్గినట్లుగాను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఇటీవల తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో మాత్రమే అమలు జరుగుచున్న ఈ పథకాన్ని క్రమేపీ కళాశాల స్థాయి దాకా అమలు జరపాలని ప్రభుత్వ నిర్ణయం.

విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలన్న సదుద్దేశంతో ప్రారంభింపబడిన దృశ్యశ్రవణ విద్యాబోధన ఒక వినూత్న పథకంగా పేర్కొనవచ్చు. కేవలం సాంప్రదాయ పద్ధతుల ద్వారా జరుగుతున్న విద్యాబోధన కన్నా ఆధునిక పద్ధతుల ద్వారా అమలుజరిగే 'దృశ్యశ్రవణ విద్యాబోధనే' హెచ్చు ఫలితాల నిస్తున్నది. ఈ పథకం అమలు జరిగే పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుచున్నట్లుగా తెలుస్తున్నది. ఈ పథకం అమలు విషయంలో ఎప్పటికప్పుడు రాష్ట్ర విద్యాశాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ జరుగుతుంది.

ఈ పథకం అమలులో మొదటి కొన్ని ఇబ్బందులను ప్రభుత్వం, ఉపాధ్యాయులు ఎదుర్కొనవలసి వచ్చినది. దృశ్యశ్రవణ విద్యాబోధన అమలు జరపాలంటే పాఠశాలలకు పక్కా భవనం, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా వుండాలి. ఈనాడు మనదేశంలో ఎన్ని పాఠశాలలు విద్యుత్ సౌకర్యం కల్గి ఉన్నవి? ఎన్ని పాఠశాలలు వీధి బడులుగాను, చెట్లక్రింద పాఠశాలలుగాను నడపబడుచున్నవి. విద్యుత్ సౌకర్యం కూడా లేని గ్రామాలు ఈనాడు దేశంలో ఎన్నిలేవు. ఇంతేగాక దృశ్యశ్రవణ సాధనాలను ఉపయోగించటంలో ఉపాధ్యాయులకు సరి అయిన శిక్షణ లేనిచో అవి నిరర్థకంగా నడిచేయక పోవచ్చు. ఈ సాధనాలు ఎలక్ట్రానిక్ పరికరములు అగుటవలన వాడకంలో జాగ్రత్తలేనిచో తొందరలోనే పాడైపోయే ప్రమాదముంది. ఒకవేళ టి.వి.గాని వి.సి.పి.గాని పనిచేయనిచో వాటిస్థానే వేరే పెట్టను జిల్లా విద్యాశాఖాధికారులు సమకూర్చేయాలి. ఇటీవలి కాలంలో విద్యుత్‌కోత మన రాష్ట్రంలో హెచ్చుగా వుంటున్నది. గ్రామాలలో విద్యుత్ వాడకంలో కూడా కోత విధింపు ఉండుటచే ఈ దృశ్యశ్రవణ విద్యాబోధన అమలు జరుగుట కష్టసాధ్యమైనది. ఈ కారణంగా ఈ విద్యాబోధన కొంతవరకు కుంటువడినది.

దృశ్యశ్రవణ విద్యాబోధనకు ప్రారంభదశలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి ప్రస్తుతం వున్న విద్యాబోధనకు ప్రత్యామ్నాయంగా ఉపయోగకారి అయింది. ఈ పథకం వలన పాఠశాల భవనాలు, పక్కా భవనాలుగాను రూపొందటానికి ఆస్కారం ఉంది. దీనివలన అన్ని పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం తప్పని సరిగా కల్పించ బడుతుంది. ఈ విద్యాబోధన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగితే రాష్ట్రంలోని అన్ని పాఠశాల భవనాలు మెరుగయ్యే అవకాశముంది. ఈ దృశ్యశ్రవణ విద్యాబోధన వలన అనియత విద్య, వయోజన విద్యావ్యాప్తికి కూడా ఉపయోగకారి కాగలదు. దీనివలన గ్రామీణ లలో అక్షరాస్యతశాతం పెరుగుతుంది. ఈ దృశ్యశ్రవణ సాధనాల వలన విద్యార్థులకు పాఠశాలలపై ఆసక్తికల్గి విద్యపట్ల శ్రద్ధాసక్తులు కల్గి ఉంటారు. ప్రస్తుతం ఈ విద్యాబోధన అమలు జరుగుచున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుచుండటమే దీనికి ఉదాహరణ. ఈ పథకం ఇంతవరకు సత్ఫలితాలను ఇస్తున్నట్లుగా అధికారులు తెల్పుచున్నారు. కాబట్టి ఈ పథకాన్ని ప్రాథమిక పాఠశాలల స్థాయినుంచి హైస్కూలు స్థాయికి, ఇంకను కళాశాలల స్థాయికి పెంచవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వం వారు ఈ పథకాన్ని విస్తృతపరచి అన్ని పాఠశాలలలోను, కళాశాలలోను ఈ విద్యా బోధనను అమలుపరచి విద్యార్థులకు వివిధంతో పాటు విజ్ఞానాన్ని కూడా అందించ వలసిన అవసరం వుంది. ఈ వైజ్ఞానిక యుగంలో "దృశ్యశ్రవణ విద్యాబోధన" ఎంతైనా అవసరం. దీని వలన మన బాలబాలికలు విజ్ఞాన దీపికలు కాగలరని ఆశిద్దాం.

మాదకద్రవ్యాలను న్యాయసమ్మతం చెయ్యాలా?

కొద్ది సంవత్సరాల క్రితం ఇటువంటి ప్రతిపాదనను గురించి చర్చించడం, అందులో ప్రింట్‌లో కవిపించడం అమాన్యమైన విషయం. కాని ఇటీవల అమెరికాలోను, కొన్ని ఇతర దేశాలలోను కొంతమంది మేధావులు, రచయితలు, వ్యాయశాస్త్రవేత్తలు, ఆర్థికశాస్త్రవేత్తలు మాదక ద్రవ్యాలను న్యాయసమ్మతం చెయ్యడం వల్ల కొన్ని ప్రయోజనాలను పొందించవచ్చునవే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగం, పరిసరాల దుర్వినియోగంతో సమానస్థాయిలో అంతర్జాతీయ సమస్యగా తయారయింది. ఈ పదార్థాల ఉత్పత్తి, దొంగచాటు రవాణా చాలా లాభదాయకమైన, ప్రసంచవ్యాప్తమైన వ్యాపారం. ఈ వ్యాపారం చేసే నేరస్తుల బృందాలు చాలా నేర్పుగా, పకడ్బందీగా తమ పని చేసుకుంటున్నారు. వారికి దేశాల మధ్య సరిహద్దులతో పని లేదు. ఒక దేశ ప్రభుత్వం కట్టుదిట్టం చేస్తే, ఇంకో దేశంలో తమ వ్యాపారం కొనసాగించుకుంటున్నారు. కనుక వీరి మీద దెబ్బతీయాలంటే అంతర్జాతీయ సహకారం అవసరం. ఇది ఎంతో వ్యయంతో కూడినవని. అయినా ఇంత వరకు ఈ నేరస్తుల మీద సాధించిన విజయాలు గణనీయంగా లేవనే చెప్పాలి. దొంగ చాటుగా ఈ ద్రవ్యాలను సేవించే వారి సంఖ్య పెరుగుతూనే వుంది గాని తగ్గటం లేదు.

పై అంశాల దృష్ట్యా మాదకద్రవ్యాల దొంగచాటు ఉత్పత్తి, రవాణా, వినియోగాలను ఎదుర్కోడానికి ఇప్పటున్న విధానాలు కాక వేరే విధానం ఏదైనా వుందా అని కొంతమందికి సందేహం కలిగి, తీవ్రంగా ఆలోచించి మాదకద్రవ్యాలను న్యాయసమ్మతం లేదా చట్టబద్ధం చేయడం వల్ల చాలా రంగాలలో చెలరేగుతున్న అవినీతిని అంతం చేయవచ్చునేమో అని మాచించారు.

వ్యక్తికి, సమాజానికి హానికరమైన వ్యసనాలు చాలా వున్నాయి. వీటిలో మద్యపానం, ధూమపానం, జూదం, వ్యభిచారం మొదలైనవి పేర్కొనవచ్చు. మద్యం, పొగాకు కూడా ఆరోగ్యానికి హానికరమైనవి, అలవాటుగా పిర్చడేనే! వాటిని నిషేధించవప్పుడు ఈ మాదకద్రవ్యాలను ఎందుకు నిషేధించాలి ? అయితే మాదకద్రవ్యాలలో అనేక రకాలున్నాయి. ఉమారిజువానా, హెరాయిన్, కొకైన్ మొదలగునవి. వీటిలో మొదటిదాని కన్న మిగిలి రెండు ఆర్గర్యిత్వ ఎక్కువ హానికరమైనవి. కనుక కొన్నింటినే నిషేధించి కొన్నింటిని చట్టబద్ధం చెయ్యడమా? లేకపోతే అన్నింటినీ చట్టబద్ధం చెయ్యడమా? చట్టబద్ధంచేసినా ప్రస్తుతం మద్యం విషయంలోవలెనే వాటి వినియోగం గురించి కొన్ని నిబంధనలు విధించవచ్చు. చిన్నపిల్లలకు అమ్మకుండా కట్టుదిట్టం చెయ్యవచ్చు.

అయితే మాదకద్రవ్యాలను చట్టబద్ధం చెయ్యడం వల్ల కలిగే లాభాలేమిటి? ప్రస్తుతం జరుగుతున్న అక్రమ వ్యాపారం అంతమవుతుంది. మాదకద్రవ్యాల దొంగచాటు రవాణా చేసే వారు ఇంకా అనేక ఇతర నేరాలకు కూడా పాల్పడుతూ వుంటారు. పైగా దీనివల్ల ప్రభుత్వ శాఖలలో అవినీతికి అస్కారం కలుగుతుంది. దొంగచాటు మాదకద్రవ్యాలను సేవించే నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు వీటిని కొనడం కోసం డబ్బు లేక దొంగతనాలు, ఇతర నేరాలు చేస్తూవుంటారు. ఈ ద్రవ్యాల ప్రభావంలో మరికొన్ని నేరాలు చేస్తారు. వీటన్నింటిని చట్టరీత్యా శిక్షించడం చాలా దుస్సాధ్యమైనవని. అయితే మాదకద్రవ్యాలను చట్టబద్ధంచేస్తే ప్రజలు మరీ విచ్చలవిడిగా ఇంకా అధిక సంఖ్యలో వాటికి దాసులవరా అనే సందేహం కలగకమానదు. అయితే ఈ సంఖ్య మొదట్లో కొంత పెరిగినా తరువాత ఒక స్థిరస్థాయికి రావచ్చు. అయితే ఇవి మద్యపానం, ధూమపానం అంత జవరంజకం కాకపోవచ్చు. ఎందుకంటే వీటికి ప్రజానీకంలో, సమాజంలో వాటికున్నంతస్థానం లేదు.

మాదకద్రవ్యాలను చట్టబద్ధం చేయడం అంటే వాటిని ఆమోదించినట్లు కాదు. వాటి వినియోగాన్నుంచి ప్రజలను మళ్లించడానికి, నిరుత్సాహపరచడానికి, ఎటువంటి రిగి వాటికి బానిసలయిన వారికి చికిత్స చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలి సిందే.

చట్టబద్ధం చేయాలనే వాదాన్ని వ్యతిరేకించే వారి అభిప్రాయాలు సరిశీలిద్దాం. ఈ పదార్థాలు మానసికంగా ప్రభావం చూపిస్తాయి. ఇవి మద్యం కన్న ఎక్కువ ప్రమాదకరమైనవి. ఎక్కువ అలవాటు చేసుకునే ప్రమాదం వుంది. హెరాయిన్ ఇంజక్షన్ ద్వారా తీసుకోవడం వల్ల ఎయిడ్స్ వ్యాధి ప్రబలతుంది. మద్యపానం చాలా దేశాలలో శతాబ్దాల నుంచి చలామణిలో వుంది. కాని మత్తు మందుల వాడకం రమారమి 1962 నుంచే ప్రారంభమైంది. మద్యం తాగేవారిలో మరి ఎక్కువ తాగి, మత్తులోకి దిగజారిపోయే వారి శాతం తక్కువ. కాని మాదక ద్రవ్యాల విషయంలో అలా కాదు. అవి సేవించినవారు తప్పనిసరిగా మామూలు మానసిక ప్రవృత్తిని తాత్కాలికంగా కోల్పోతారు. మద్యపాన నిషేధం ఎత్తివేసాక మద్యం సేవించే వారి సంఖ్య 3 రెట్లు పెరిగింది. అలాగే మాదకద్రవ్యాల విషయంలో జరిగితే ఫలితాలు విషాదకరమవుతాయి. వీటి మీద నిషేధం తొలగించడం కన్నా జనాభాలో అమమానితులకు మూత్ర పరీక్ష జరపడం, నిందితులను అరెస్ట్ చేయడం వంటి చర్యలు అమలు జరిపితే ఫలితాలు ఇంకా ఆశాజనకంగా వుంటాయి.

మొత్తం మీద చట్టబద్ధం చేయకూడదనే వారు అమెరికాలో 75 శాతం దాకా వున్నారు. కనుక ప్రజాభిప్రాయాన్ని బట్టి చూస్తే ఇప్పట్లో ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కాదనే అనుకోవాలి.

-డాక్టర్ ఆర్.ఎల్.ఎన్.శాస్త్రి

శ్రీకృష్ణుని రాజ్యార్హత సమస్య

"కృష్ణుడు క్షత్రియుడే" అని పులివెందు రామారావు యాదవ్ గారి శేష చదివితివి. యదువంశంవారు యాదవులు. యదువు యయాతి కొడుకు యయాతి చంద్రువి వారసుడు. యాదవులు క్షత్రియులే యాదవవంశంవారు (వృష్ణి కుటుంబంవాడు) అయిన శ్రీకృష్ణుడు క్షత్రియుడమటలో సందేహంలేదు.

కాని యయాతి "యదువంశంబువారు రాజ్యంబునకు యోగ్యులు"గా శపించినాడు. ఇది మహాభారతం ఆదిపర్వంలో చెప్పబడింది. యదువు పెద్ద కొడుకైనా, పితృవాక్య పరిపాలన చేయలేదు కనుక వానిని కాదని, కడగొట్టు, వాల్గవ కొడుకైన పూరునికి పట్టం కట్టినాడు. పూరుడు "పశ్చిమదిక్కు సామ్రాజ్యంబునకు" అభిషిక్తుడైనాడు. ప్రజల కోరికపై యయాతి "యదు ప్రభృతుల (అంటే తక్కిన ఇద్దరు కొడుకుల ద్రుహ్యాడు, తుర్వసుడు) బ్రత్యంత భూములకు రాజులం జేసినాడు" (మహాభారతం) అంటే వీరిని ఏదో కొండ ప్రాంతాలకు రాజులుగా చేసినాడు.

దీనివల్ల తేలేదేమంటే యాదవులు క్షత్రియులే కాని మంత్రాభిషిక్త పింపో సనాధిపులు కారు. అందుకే ధర్మరాజు రాజసూయ యాగమప్పుడు శిశుపాలుడు శ్రీకృష్ణుణ్ణి అధిక్షేపిస్తూ "భూనాథుడ వియెడు బుద్ధి బూటంచితే, యాదవుల్ రాజులే యువమీద?" అంటాడు. కంసుడు రాజే కానీ యదువంశంవాడు కాదు. వాడు యాదవుడే అయి వుంటే, యాదవులంటే మండిపడే మగధరాజు జరాసంధుడు వానికి తన కూతురును ఎందుకిస్తాడు? యాదవ కుటుంబాలు (వృష్ణి, భోజ, అంధక) అన్నీ ద్వారకా నగరమందే శేంద్రీకృతమై ఉండేవాయి. జరాసంధుని బెడదవల్ల శ్రీకృష్ణుడు సముద్ర మధ్యంలో నేటి జామ్‌నగర్ (గుజరాతు) ప్రాంతంలో ద్వారకను కట్టుకొన్నాడు. ద్వారక ఒక పట్టణం మాత్రమే. ఒక కాలనీవంటిది. ద్వారక ఒక దేశంకాదు. అది ప్రాచీన "పన్నెండు" రాజ్యాలలో ఒకటికాదు. శ్రీకృష్ణుడు ద్వారకా నగరాధీశుడు మాత్రమే. మంత్రాభిషిక్త రాజాకాదు.

యాదవులంటే ఆ కాలంలో అందరికీ తాత్సారమే. రుక

జంక్షన్‌లో ఘర్షణ

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 2 : (నవవార్త) : జంక్షన్ సెంటర్ విజయవాడ రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి ఒక హోటల్ యజమానికి జంక్షన్ ట్రాఫిక్ ఎస్ ఐ కి మధ్య జరిగిన ఘర్షణ తీవ్రమై సోమవారం ఉదయం జంక్షన్ పోలీసు స్టేషన్ ఎదుట నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేసే స్థితి వరకు వచ్చింది

రాత్రి 11 గంటల వరకే హోటల్ నడపాలని, కానీ 12 గంటలు దాటిన తరువాత కూడా తెరచి ఉంచారని దానిని కట్టివేయాలని యజమానిని కోరినట్లు ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీ ఖాన్ పేర్కొన్నారు

హోటల్ మూసివేసే ప్రయత్నంలో ఉండగా ఎస్ ఐ హోటల్ లోకి జొరబడి వచ్చి "ఎవ్రా హోటల్ యజమాని ?" అని నానా దుర్భాషలాడి హోటల్ ఫర్నిచర్‌ను చెదరకొట్టి తనను లాఠీలతో కొట్టి తన వంటిపై ఉన్న బట్టలను విప్పివేసి స్టేషనుకు తీసుకు వెళ్ళారని హోటల్ యజమాని శ్రీ చలమలశెట్టి రమేష్ ఆరోపించారు

తల్లవారేసరికి రమేష్ పోలీసు స్టేషను ఎదుట నిరాహారదీక్ష శిబిరం ఏర్పాటుచేసి, గుడివాడ రోడ్డులో దర్నా నిర్వహించారు

రెవెన్యూ మంత్రి పర్యటన ఉండటంతో వీరవల్లి ఎస్ ఐ శ్రీ ఎం సత్యనారాయణ చొరవ తీసుకుని ఎస్ ఐ తో క్షమాపణ చెప్పించే ప్రయత్నం చేసారు వి పులపాడు సర్పంచ్ డాక్టర్ రామచంద్రరావు, శ్రీ కొల్లిపర్ల భగవంతరావు కలుగజేసుకుని ఎస్ ఐ ఖాన్‌తో క్షమాపణ చెప్పించడంతో ఉత్కిక్తతతొలగిపోయింది

మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు

టెండరు నోటీసు

రి.క.నెం. 6746/89సి 2, తేది. 28.7.89

ఒంగోలు పురపాలక సంఘ కార్యాలయమునకు కావలసిన సుమారు రు. 1,00,000 /-లు విలువ కలిగిన స్టేషనరీ సామానులు సరఫరా చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు (నిర్ణీత షెడ్యూలు ఫారములో) శ్రీ కమీషనరు వారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని ది. 21.8.89వ తేదీ సాయంత్రము 4.00గంటల వరకు స్వీకరించబడి నదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4.30గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరుదారు పురపాలక ఖజానాలో చెల్లించి షెడ్యూలు ఫారము పొందవలెను. ది. 19.8.89వ తేదీగాని అంతకు ముందుగాని ధరావత్తు రు. 2,000/-లు పురపాలక ఖజానాలో చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలెను.

టెండరు షరతులు తదితర వివరములు కార్యాలయము పనివేళలలో తెలుసుకొనవచ్చును. నిర్ణీత గడువులో రాని టెండర్లు నిరాకరించబడును. టెండర్లు ఆమోదించుటకుగాని లేక ఎట్టి కారణములు లేకయే తిరస్కరించుటకుగానీ పురపాలక సంఘం వారు అధికారము కలిగియున్నారు.

(సం) శి. శివశంకర,
మునిసిపల్ కమీషనర్

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్

కృషి, అణుసంధాన్ భవన్, పూసా, న్యూఢిల్లీ-110012

1988-89 సం.నకు పోస్ట్ గ్రాడుయేట్ స్టడీ మరియు రిసెర్చ్‌నకు ఫెల్లో షిప్ ప్రోగ్రాం.

సవరణ

అగ్రికల్చరల్ మరియు అనుబంధ సైన్సెస్‌లో పిహెచ్‌డి తీగ్రికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ విద్యకై ఐసిఏఆర్ సీనియర్ ఫెల్లోషిప్ నిచ్చుటకు వర్తమానించిన ఈ దినపత్రికలో 22-7-89 నాడు ప్రచురించబడిన డిఏఏ 89/381నకు సవరణ.

ధరఖాస్తు పారం నమూనా, ఫెల్లోషిప్ నిచ్చుటకు సబ్జెక్టుల వివరాలు మరియు అవసరమైన అర్హతలు 22-7-89నాటి ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌కు బదులుగా 29-7-89నాటికి చూడవచ్చును.

ప్రకటనయొక్క అన్ని ఇతర వివరణలలో ఎటువంటి మార్పులేదు.

davp 788 (5) 89

సుగర్‌కేన్ బ్రీడింగ్ ఇనిస్టిట్యూట్ [ఐసిఏఆర్]

కోయంబత్తూరు-641007 [తమిళనాడు]

సవరణ

షెడ్యూలు తరగతి అర్హత్యర్థులకై ప్రత్యేక నియామక పథకం

ఈ దిన పత్రికలో 14-7-89 తేదీన ప్రచురించిన సూపరింటెండెంట్-ఒక ఉద్యోగం, ఆడిట్&అకౌంట్స్ మరియు అసిస్టెంట్-ఒక ఉద్యోగం' ప్రకటనకు సంబంధించి అని షెడ్యూలు తరగతికి మాత్రమే రిజర్వు చేయబడినవి. అర్హులైన షెడ్యూలు తరగతి అభ్యర్థులు ఇంతకుముందు తెలిపిన నిర్ణీత ప్రొఫార్మాలో పాదా కాగితంపైన "Application Post of-" అని వ్రాసి డైరెక్టర్, సుగర్‌కేన్ బ్రీడింగ్ ఇనిస్టిట్యూట్, కోయంబత్తూరు-తమిళనాడు - 641007 వారికి పంపవలెను. వయస్సు, విద్యార్హతలు, కులం మొ॥ వాటిని రుజువపరుచు సెర్టిఫికెట్లు కాపీలను ధరఖాస్తులో జతచేయవలెను.

ధరఖాస్తులు స్వీకరించు ఆఖరి తేది : 31.7.1989 కి బదులుగా 10.8.1989 వరకు పొడిగించబడినది.

ప్రకటన యొక్క అన్ని ఇతర వివరణలలో ఎలాంటి మార్పు లేదు.

davp 829(2) 89

ఆగ్నేయరైల్వే- టెండర్లు

వాల్తేరు డివిజనులో, కొత్తవలస- కిరండూల్ లైనుపై ఈ దిగువ పేర్కొన్న పనులకు సీల్డు టెండర్లు (Tender Notice No. 21/89/KK. II/Wat/Engg.) కోరబడుచున్నవి.

వ. నెం.	వివరం	టెండరుతో చెల్లించవలసిన ధరావతు రూ.	పని సుమారు విలువ రూ.
1.	ఈ దిగువ చూపిన కి.మీ. వద్దగల లెవల్ క్రాసింగులు వద్ద 75 మీటర్ల లోతున 100 ఎం.ఎం. వ్యాసం గల గొట్టపు బావులు దింపి, బిగించుటకు, 6టెండరు	6250/-	250000/-
	273/6- (KPRR-AGZ)		
	276/4- (-Do-)		
	290/2- (AGZ-JDB)		
	294/16- (-Do-)		
	297/18- (JDB-TPQ)		
	308/9- (JDB-TPQ)		

టెండరును 11-8-1989 సా. 3గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 3.30ని.లకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారాలు (ఇతరులకు మార్చుకొనరాదు) పూర్తి వివరాలను సెట్టు ఏకి రు. 50వంతున /తిరిగి యివ్వబడును.) డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్ /ఆగ్నేయ రైల్వే వారికి లేదా వాల్తేరు మినహా, మరియేదేని స్టేషను మాస్టరుకు చెల్లించిన రసీదును టెండరు ఫారంకోసం ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసులో దాఖలు చేసుకొని పొందవచ్చును. మని ఆర్డరు ద్వారా టెండరు ఫారం ఖరీదు అంగీకరించబడదు. టెండరుఫారంను గడువు తేదీకి 15రోజు ముందు తేది సా. 5గం. వరకు జారీ చేయుదురు.

డివిజనల్ రైల్వే మేనేజర్,
ఇంజనీరింగ్, వాల్తేరు

Engg. 230/25.7.89

పాల్వంచ మున్సిపాల్టీకి రు.40 లక్షలు నష్టం

న్యూ పాల్వంచ, ఆగస్టు 2 (నవవార్త) : పాల్వంచ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం అత్యంత తీవ్రమైన ఉద్రిక్త వాతావరణాలలో జరిగింది సమావేశము ప్రారంభం కాగానే తొలుత సి పి ఐ కౌన్సిలర్ శ్రీ ఖాదర్ బాబా లేచి వర్షా కాలం వచ్చినందువల్ల భారీగా వర్షాలు కురియటంతో పాల్వంచ లోని వార్డులన్నీ మురికి కూపాలుగా తయారవుతున్నాయని, వార్డులలో వీధిదీపాలు వెలగటం లేదని, కాలువలు అతి దారుణంగా తయారైనప్పటికి మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడ చేయటం లేదని, ఎన్నిమార్లు ఫిర్యాదులు చేసినప్పటికి అసలు పట్టించుకోవడం లేదని అనటంతో తెలుగు దేశం కౌన్సిలర్ శ్రీ కిలారు నాగేశ్వర రావు లేచి పాల్వంచ మున్సిపాలిటీ పంచాయితీ కంటే దారుణంగా తయారైందని అన్నారు దాంతో సమావేశంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది మరల ఖాదర్ బాబా లేచి వార్డులలోని గుంటలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని క్రిందటి సమావేశములో నిర్ణయించటం జరిగిందని, అమలులోకి వచ్చేవరకు కాగితాల వరకే పరిమితం అయ్యాయని అన్నారు ప్రస్తుతం పాల్వంచ రోడ్డు నడవడానికి వీలు లేకుండా పోయాయని కిలారు ఆరోపించారు దాంతో వైస్ చైర్మన్ శ్రీ వనమా లేచి సమాధాన మిస్తుండగా మరో కౌన్సిలర్ శ్రీమతి కమలమ్మ లేచి వెంగళరావు కాలనీలో ఇ ఎస్ ఐ స్కీమ్స్ క్రింద నిధుల్ని తీసుకొని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యవచ్చు గదా! ప్రశ్నించటంతో మరో కౌన్సిలర్ శ్రీ జాలే జానకి రెడ్డి లేచి మున్సిపాలిటికి రెండు ట్రాక్టర్లు ఉన్నాయని అవి ఏం పనులు చేస్తున్నాయో రికార్డు లేకుండ పోయిందని బల్బులు, ట్యూబులు, ట్రాన్స్‌ఫారంల లెక్క లేకుండాపోయిందని వాటికి కూడ రికార్డు పెట్టాలని ఆయన అన్నారు క్రితంలో విద్యుత్ పరికరాల మీద పెద్ద రభస జరిగింది దీనిపై ఒక కమీషను వేశారు అది ఎంతవరకు పని చేసిందో తమకు తెలియకుండ పోయిందని ప్రతిపక్ష సభ్యులు అన్నారు మున్సిపాలిటి అధికారులకు ప్రజా సమస్యల పట్ల అంతగా అవగాహన లేకుండ పోయిందని నేడు కౌన్సిలర్‌లు తమ తమ వార్డుల లోనికి వెళితే బూతులు తిడుతున్నారని ఆయన అన్నారు దాంతో వనమా లేచి భారీ వర్షాల కారణంగా మున్సిపాలిటికి భారీ నష్టం జరిగిందని, రోడ్లు దెబ్బ తిన్నాయి అని, కాలువలకు, చెరువులకు గండ్లు పడినాయని శేఖరం బంజర, ముర్రేడు పొంగడం వల్ల రోడ్లు కనిపించకుండ పోయాయని, వాటర్ లైన్‌కు కూడ నష్టం సంభవించిందని దాదాపు ఈ నష్టం 40 లక్షల వరకు వుంటుందని ఆ భారీ నష్ట విషయం జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సూర్యారావుకు వినతి పత్రాల ద్వారా తెలియ చేయటం జరిగిందని అన్నారు

కార్మిక ఐక్యత మూన్నాళ్ల ముచ్చట కాదు

న్యూపాల్వంచ, ఆగస్టు 2 (నవవార్త) : పాల్వంచలోని గుర్తింపు పొందిన మూడు యూనియన్లు ఒక ఫ్రంట్‌గా ఏర్పడ్డాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు శ్రీ జి చంద్రం ఈ మధ్యకాలంలో కొన్ని దిన పత్రికలలో (ఆంధ్ర పత్రిక కాదు) 1104 యూనియన్ చెందిన రాష్ట్ర నాయకులు శ్రీ జంగయ్య మూర్ఖపు ఫ్రంట్ అని అది కేవలం మూడునాళ్ళ ముచ్చటేనా అని అనటం చాల హాస్యాస్పదంగా యుందని అన్నారు ఈ ఫ్రంట్ కేవలం కార్మికులను మోసం చేసేందుకు వెలిసిందని ప్రకటనలు యిచ్చారని, కార్మికులను మోసం చేయటం ఎవరికి అలవాటో ఒకసారి ఆలోచించుకుంటే బాగుంటుందని శ్రీ చంద్రం కోరారు తమకు ఏ మాత్రం బలం లేక పోవడంతో అందునా గుర్తింపు పొందిన మూడు కార్మిక సంఘాలు ఏకం కావడంతో శ్రీ జంగయ్య గుండెల్లో గుబులు పుట్టుకొచ్చి తోచినట్లు మాట్లాడటం ఒక నాయకుడి లక్షణం కాదని, శ్రీ చంద్రం అన్నారు

మా కార్డులు మాకు ఇప్పించండి

తిరుమల, ఆగస్టు 2 (నవవార్త) : తిరుమలలో సూరాపురంలో మొత్తం 190 నివాస గృహాలు పడగొట్టి దేవస్థానం అధికార్లు స్వాధీనం చేసుకున్నారు వీరికి తిరుపతి తాటితోపులో ఇళ్ళు కట్టుకోడానికి స్థలాలు కేటాయించారు కొందరు ఇప్పటికే అక్కడ గృహాలు నిర్మించుకొని ఉంటున్నారు

వారి వద్ద ఉన్న రేషన్ కార్డులు ఎం ఆర్ ఓ స్వాధీనం చేసుకున్నారు ప్రస్తుతం రేషన్ కోసం గుడెసెపనులు చాలా ఇబ్బంది పడుతున్నారు

లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన తెలుగుదేశం, మిత్రపక్షాల సభ్యులు తిరుపతిలో ఊరేగుతున్న దృశ్యం.

ప్రధానిని నిందించడం ప్రజాస్వామ్యానికే మచ్చ

అద్దంకి, ఆగస్టు 2 (నవవార్త) : ప్రధాని శ్రీ రాజీవ్ గాంధిని దేశద్రోహి అని అనడం భారత ప్రజాస్వామ్యంలో తీవ్ర మచ్చగా ఏర్పడిందని దేశ ఔన్నత్యానికి భంగం వాటిల్లిందని ఈ విషయంలో ప్రజాస్వామ్య వాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి హనుమయ్య మాజీ శాసన సభ్యుడు శ్రీ దిరిశాల రాజగోపాలరెడ్డి, మాజీ సమితి అధ్యక్షులు శ్రీ మారెడ్డి రామచంద్రా రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు

ఉన్నత న్యాయస్థానాలు యన్ టి ఆర్‌కు వ్యతిరేకంగా ఎన్నోసార్లు తీర్పులిచ్చినప్పటికీనీ మానవత్వం లేక నైతిక విలువలు లేక ముఖ్యమంత్రి పదవిని నియంతృత్వ ధోరణిలో అంటిపెట్టుకుని ఉంటూ, రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టిస్తూ ఉన్న వ్యక్తి దేశ ప్రధానిని దేశ ద్రోహి అనడం సమంజసంగా లేదని, హాస్యాస్పదంగా ఉందని, వెంటనే ఈ వ్యాఖ్య ముఖ్యమంత్రి ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు

స్వాతంత్ర్య యోధుడు రామకృష్ణా రెడ్డిమృతి

అద్దంకి, ఆగస్టు 2 (నవవార్త) : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ కోరిశపాడు సమితి అధ్యక్షులు శ్రీ దండు రామకృష్ణా రెడ్డి (90) సోమవారం ఉదయం స్వగ్రామమైన కోరిశపాడులో కన్నుమూశారు

వరదనీటిలో ప్రజలు రాజకీయాల్లో నేతలు

వెంకటగిరి, ఆగస్టు 2 (నవవార్త) : నెల్లూరు జిల్లా పాదలకూరు మండలం కనుపూరు కాలువ పూడిపోయి నీరు నిలవక పైర్లకు నీటిపారుదల వసతి లేకుండా పోయిందని, లోగడ పూడికలు తీయడం జరుగుతుందని మంత్రుల హామీలు ఇచ్చారని, కానీ పనులు చేపట్టలేదని మాజీ మంత్రి, మాజీ పి సి సి అధ్యక్షుడు శ్రీ నేదురుమిల్లి జనార్దన రెడ్డి మా విలేఖరికి వాకాడు గ్రామంలో తెలిపారు

నీటిపారుదల శాఖ వారు ఇప్పటికైనా జోక్యం కల్పించుకొని కనుపూరు కాలువలో పూడిక తీయడానికి సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ రెడ్డి కోరారు

రాష్ట్రంలో నిజామాబాద్ ఉభయ గోదావరి కృష్ణ వరంగల్ కడప జిల్లాలలో వరద బాధితులు సతమతమవుతున్నారని ప్రాణ నష్టంతోపాటు ఆస్తి నష్టం కూడా సంభవించిందని, ప్రతిపక్ష ఎం పి లు రాజీనామాలు చేసి వరద బాధితులను పరామర్శించకుండా రాజకీయాలను ప్రచారం చేయడం శోచనీయమని శ్రీ జనార్దన రెడ్డి వ్యాఖ్యానించారు

కుటుంబ నియంత్రణా శిబిరం

వెంకటగిరి, ఆగస్టు 2 (నవవార్త) : నెల్లూరు జిల్లా వెంకటగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటగిరి టౌన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు 9నుండి సెప్టెంబరు 8 వరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరుగుతాయి

ఈ శిబిరాన్ని నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి శంకరరావు ప్రారంభిస్తారని శిబిర నిర్వాహకులు డాక్టర్ ఎన్ శేషునాయుడు లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి రవిచంద్రన్ తెలియచేశారు

వివాహిత యువతిపై అత్యాచార యత్నం

వెంకటగిరి, ఆగస్టు 2 (నవవార్త) : నెల్లూరు జిల్లా చిట్టమూరు మండలం - ముక్కిడిపాళెం గ్రామానికి చెందిన శ్రీ తోగూరు జంగయ్య (24 సం) అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక వివాహిత స్త్రీ పై జూలై 27న అత్యాచారం చేయ ప్రయత్నించినట్లు తెలిసింది జక్కవాడి కండ్రిగ గ్రామం నుండి ముక్కిడిపాళెం గ్రామం వస్తుండగా మార్గమధ్యంలో దారికాచి శ్రీ జంగయ్య ఆమెను పట్టుకొనడానికి ప్రయత్నించగా ఆమె అతని బారినుండి తప్పించుకొని పోలీసువారికి ఫిర్యాదు చేసింది చిట్టమూరు పోలీసు వారు దర్యాప్తు ప్రారంభించారు

గ్రామ కక్షలపై కలెక్టర్ ఆదేశం

గొల్లపల్లి గ్రామంలో హరిజనులు యితర కులస్థులు ఒకరికొకరు తగాదాలు పడి నిన్న మకాంచేసియున్న ప్రకాశం జిల్లా కలెక్టరుకు తమ గోడును విన్నవించుకొని రక్షణ కల్పించమని కోరగా కలెక్టరు మార్కాపురం ఆర్‌డి ఓ శ్రీ గోష్ణ నారాయణ, డి యస్ పి శ్రీ కె సత్యకీర్తిగార్లను విచారించి నివేదికను పంపవలసిందిగా కలెక్టరు ఆదేశించారు

మైసూరు మహారాజావారి జన్మదిన సందర్భంగా తిరుమల వీధులలో స్వామివారి ఊరేగింపు.

భార్యను కాపురానికి పంపని అత్త హత్య

న్యూ పాల్వంచ, ఆగస్టు 2 (నవవార్త) : భార్యను తనతో కాపురానికి పంపటం లేదన్న నెపంతో అత్తను హత్య చేసిన అల్లుడి ఉదంతం పాల్వంచకు సమీప గ్రామంలో జరిగింది.

పోలీసుల కథనం ప్రకారం ఇక్కడికి సమీపంలోని పాత సూరారం గ్రామానికి చెందిన బానోతు ధ్యాలి కూతురు లక్ష్మితో గగులోతు భద్యా అనే యువకునితో గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే రెండు సంవత్సరాలుగా భార్యను కాపురానికి పంపమని కోరగా అందుకు అత్త ధ్యాలి అభ్యంతరం చెబుతూ గొడవలు చేస్తుండేదట. దాంతో ఆగ్రహం చెందిన గగులోతు భద్యా గత నెల 30 న తన మిత్రుని సహాయంతో అర్ధరాత్రి ఇంట్లో అందరూ నిద్రపోతుండగా, భద్యా తనవద్దనున్న కత్తితో తన అత్త ధ్యాలి (50) ని పొడిచి హత్య చేశాడు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ధ్యాలి బంధువులకు అప్పగించటం జరిగిందని పోలీసులు తెలిపారు.

4 న బాలికల పాఠశాల ప్రారంభం

ఈనెల 4 న పాల్వంచలో తొలి బాలికోన్నత పాఠశాలను ప్రారంభించనున్నట్లు పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యతతో ఉండాలి

ఇంకొల్లు, ఆగస్టు 2 (నవవార్త) : ప్రకాశం జిల్లాలోని నాయకులను కార్యకర్తలను సమన్వయ పరచి తమ పార్టీ కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు కంకణం కట్టుకొన్నట్లు డి సి సి అధ్యక్షులు శ్రీ ఇరిగేని తిరుపతిరాయుడు చెప్పారు ఇంకొల్లులోని గెయిట్ జిన్నింగు మిల్లులో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశములో ఆయన ప్రసంగించారు మన ప్రాంతములో కాంగ్రెస్ బలంగా ఉన్నా తెలుగుదేశం ప్రభుత్వం అధికార దుర్వినియోగం ద్వారా ఓడించింది దీనిని ఒక సవాలుగా స్వీకరించి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు నడవాలని ఎలక్షను సమయములో ఒక్కొక్క బూత్‌కు 20 మంది వాలంటీర్లు కన్నువేసి ఉండాలని ఆయన కోరారు

బ్రిటిష్ పాలకులనే ఎదురించి పోరాడిన కాంగ్రెస్ వాలంటీరులు సమైక్యంగా నిలబడి కాంగ్రెస్ (ఐ) గెలుపుకై ముందుకు దూకాల్సిన సమయం ఆసన్నమయిందని స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పేర్ని సుబ్బారావు అన్నారు

ఈ సమావేశములో జరిగిన మండల కార్యవర్గ ఎన్నికలో మండల కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడుగా శ్రీ మండూరి శ్రీమన్నారాయణ (మాజీ గ్రామ సర్పంచ్ సూదివారిపాలెం)ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాజీవ్‌గాంధి ప్రవేశపెట్టిన రోజ్‌గార్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి చేయూత ఇచ్చుట ద్వారా బేంబేలు ఎత్తిన తెలుగుదేశం ప్రభుత్వం ఎలక్షనులో ఎన్ని అవాంఛనీయ సంఘటనలకైనా వెనుదీయబోదని మన కార్యకర్తలు బూత్‌లకు రక్షణ కవచంగా నిలవాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వేరేపల్లి మాలకొండయ్య హెచ్చరించారు

ఇన్నర్ వీల్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

బరంపురం, ఆగస్ట్ 2 (నవవార్త) : ఇన్నర్‌వీల్స్‌క్లబ్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకరణోత్సవం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో వైభవోపేతంగా జరిగింది సభకు శ్రీమతి సరిత పట్నాయికు అధ్యక్షత వహించారు శ్రీమతి అమృత వరదారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు క్రొత్త అధ్యక్షురాలు శ్రీమతి బి జయంతి పదవీ స్వీకరించి, తన కార్యవర్గ బృందాన్ని సభకు పరిచయం చేశారు. శ్రీమతి యిమ్మిడి శెట్టిఅరుణ క్రొత్తగా ఇన్నర్‌వీల్ సభ్యులను పరిచయం చేసి ప్రమాణం స్వీకరింపచేశారు

శ్రీమతి అమృత వరదా రెడ్డి, శ్రీమతి బి జయంతి ఈ ఏడాది తాము చేయదల్చుకున్న సాంఘిక సేవా కార్యక్రమాలను గూర్చి వివరించారు

నూతనకార్యవర్గ సభ్యులను డా॥ డి జె జె స్వామి, శ్రీమతి జె జయలక్ష్మి ప్రభృతులు అభినందించారు

భారత్ బంద్‌ను త్రిప్పికొట్టండి

సబ్బవరం, ఆగస్టు 2(నవవార్త) : ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు తలపెట్టిన భారత్ బంద్‌ను త్రిప్పికొట్టడానికి సిద్ధంగా వుండాలని ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి సేవాదళ్ లకు రాష్ట్ర భారత జాతీయ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కొయ్యా ప్రసాద్‌రెడ్డి విశాఖజిల్లా అధ్యక్షులు శ్రీ పి సతీష్‌వర్మ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ.అల్లూరు గోపి పిలుపు నిచ్చారు కాంగ్రెస్ పార్టీ ప్రాదుర్భవంతో రాజీవ్ గాంధీ ప్రవేశ పెట్టిన నెహ్రూ రోజ్‌గార్ పథకం, పంచాయితీ బిల్లులు బిజయవంతమయ్యాయని, అగ్నిక్షిపణి ప్రయోగం, మొదలగునవి ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రతిష్టను ఇనుమడింపచేశాయని, ఇది చూచి ఓర్వలేని ప్రతిపక్షాలు మూకుమ్మడి రాజీనామా చేసింది చాలక భారత్ బంద్‌ను ప్రకటించటం శోచనీయమని వారు ఆరోపించారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాగి కృష్ణమూర్తి రాజుపై తెలుగుదేశం పార్టీ ఎమ్ ఎల్ సి శ్రీ అయ్యన్నపాత్రుడు ఇటీవల చేసిన విమర్శను ప్రస్తావిస్తూ వారు కాంగ్రెస్ లో మురా తగాదాలు ఉన్నాయని పదేపదే చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీ ఒక్కసారి తమ పార్టీ పరిస్థితిని పరిశీలన చేసుకుంటే మంచిదని వారన్నారు శ్రీ సాగిన కృష్ణమూర్తి రాజు నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ చాలా బలపడటమే కాక, వచ్చే ఎన్నికల్లో, చింతకాయల అయ్యన్న పాత్రుడ్ని చిత్తుగా ఓడించడం తధ్యమని కూడ వారు హెచ్చరించారు శ్రీ సాగికి, పార్టీని గెలిపించగల సామర్థ్యం ఉన్నాయని వారు అన్నారు

కలరావ్యాధికి ముగ్గురు మృతి

యలమంచిలి,ఆగస్టు 2(నవవార్త): విశాఖజిల్లా అచ్యుతాపురం మండలంలోని పూడిమడక గ్రామంలో ఎం సత్తెమ, ఎం అప్పన్న, వి బాపనమ్మ కలరాసోకి మృతిచెందినట్లు స్థానిక శాసనసభ్యుడు శ్రీ పప్పల చలపతిరావు తెలిపారు ప్రస్తుతం గ్రామంలో కొందరు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నట్లు తెలిపారు ఈనెల 26న బుధవారం పూడిమడక గ్రామం సందర్శించి, మృతుల కుటుంబాన్ని పరామర్శించినట్లు ఆయన తెలియజేశారు అచ్యుతాపురం రెవిన్యూ అధికారి శ్రీ కె రాములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పూడిమడక గ్రామానికి కాలిపిన వైద్య సదుపాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు

బ్యాంకు పరీక్షలకు శిక్షణ

పార్వతిపురం, ఆగస్టు 2 : ఆగస్టు నెలలో జరుగనున్న బ్యాంకు ఉద్యోగుల పరీక్షలకు విజయనగరం జిల్లాలో గల గిరిజన అభ్యర్థులకు ఆగస్టు మొదటి తేదీ నుండి ఇరవై అయిదు రోజులు పాటు స్థానిక సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో, సమర్థులైన బ్యాంకు ఉద్యోగులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీ వాడ్రేవు చిన వీరభద్రుడు తెలిపారు

మట్టికరచిన మరోవసతిగృహం

పాలకొండ, ఆగస్ట్ 2 (నవవార్త) : సీతంపేట ఐ టి.డి.ఎ.వారుబూర్జీ మండలంలోని తోటవాడ గ్రామంలో నాలుగున్నర లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సంచార జాతుల, తెగల విద్యార్థుల వసతి గృహం కూలిపోయి రోజులుకూడా పూర్తికాకముందే సీతంపేట మండలంలోని పాల్గ్ గ్రామంలో 4.5 లక్షల వ్యయంతో షెడ్యూల్డు తెగల విద్యార్థుల కోసం నిర్మిస్తున్న వసతి గృహం కూడా కుప్పకూలింది ప్రాజెక్టు అధికారి డాక్టర్ ప్రేమ్‌చంద్ ప్రమాదస్థలాలను సందర్శించారు ఈ వార్త తెలిసిన వెంటనే విశాఖపట్నం నుండి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ బి రామచంద్రరావు హుటాహుటిన సీతంపేట చేరుకొని అక్కడి నుండి తోటవాడ, పాల్గ్రామాలు వెళ్ళి కూలిన హాస్టల్ భవనాలను పరిశీలించారు.

అనంతరం సీతంపేట ఐ టి.డి ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రామ చంద్ర మూర్తి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ బి రామ చంద్రరావ్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ రెండు భవనాలు కూలిపోవడానికి కారణాలను వివరించారు.

ఘర్షణ కేసులో 57 మంది అరెస్టు

వీరఘట్టం మండల కంచర గ్రామంలో ఇటీవల రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి 57 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎల్ జగన్నాధరావ్ తెలిపారు ఈ ఘర్షణలో గాయపడిన వారిని పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు కాగా ఈ గ్రామాన్ని డి ఎస్ పి. ఎస్ పద్మారావు, సి ఐ ఆర్ జగన్మోహనరావు ప్రభృతులు సందర్శించి శాంతి భద్రతలు పరయవేక్షించారు

ఇలా ఉండగా అరెస్టయిన వారికి పాలకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ నారాయణ రెడ్డి బెయిల్ మంజూరు చేశారని తెలిసింది.

ప్రభుత్వ దుర్నీతిని ఎదుర్కోవాలి

బరంపురం, ఆగస్టు 2: భారతీయ జనతాపార్టీ జిల్లా కమిటి ఆధ్వర్యాన స్థానిక రామలింగం చెరువు గట్టువద్ద పెద్ద బహిరంగ సభ జరిగింది ఈ సభకు జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ నందకిషోర్ సాకరు అధ్యక్షత వహించారు అఖిలభారత నాయకులు శ్రీ సుందర శ్రీ భండారీ, రాష్ట్ర బి జె పి అధ్యక్షులు డా॥ దేవేంద్ర పధాన్, రాష్ట్ర బి జె పి కార్యదర్శి శ్రీ దేవేంద్ర మహాపాత

మంగళవారం సాయంత్రం విజయవాడ గాంధి మున్సిపల్ స్కూలులో జరిగిన మిత్రపక్షాల బహిరంగసభలో ప్రసంగిస్తున్న మాజీ ఎం.పీ. లు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక గజపతిరాజు.

రాజీవ్ అవినీతి పై ప్రజలే తిరుగుబాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 2 : అవినీతికర రాజీవ్ పాలన పట్ల ప్రజాపార్లమెంటు తీర్పు ఇవ్వాలని, బోఫోర్సు వ్యవహారంపై పార్లమెంటులో పోరాడి, పోరాడి, సభ్యత్వాలకు రాజీనామా చేసి ప్రజల ముందుకు వచ్చిన వివిధ ప్రతిపక్షాల మాజీ పార్లమెంటు సభ్యులు ప్రజానీకానికి పిలుపు ఇచ్చారు.

'కాగ్' నివేదికపై ఏ చర్యా తీసుకొనకుండా చర్చపేరిట కాలయాపన చేస్తున్న రాజీవ్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాజీనామా చేసి, రాజీనామా చేయడానికి దారి తీసిన పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు తిరుపతిలో ప్రచారభేరి ప్రారంభించి, ద్వితీయ ఘట్టంగా మాజీ ఎం.పీ.ల బృందం మంగళవారం రాత్రి 9 గంటలకు ఇక్కడకు చేరుకొన్నది.

తిరుమలలో ఉదయం కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరిన బృందం మధ్యాహ్నం 1-20 గంటలకి ఇక్కడకు రావలసి వున్నప్పటికీ, మార్గ మధ్య అనుకూల, వ్యతిరేక ప్రదర్శనల కార్యకలాపాలకు విజయవాడకు ఇంత ఆలస్యంగా చేరుకోవలసి వచ్చింది.

మధ్యలో చీరాల మినహా తక్కిన అన్ని చోట్ల మాజీ ఎం.పీ.లకు మంచి ఆదరణ లభించింది.

విజయవాడలో 9 గంటలకి వచ్చిన ఈ బృందం 9-30కి పాతబస్తీలోని గాంధీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటైన బహిరంగ సభా స్థలికి చేరుకొన్నది. అర్ధరాత్రి దాటే వరకు ఉపన్యాసాలు సాగాయి. నిర్ణీత సమయంకంటే చాలా జాప్యం కావడంతో జనం వలచగానే వున్నారు.

మునిసిపల్ మంత్రి శ్రీ వడ్డి రంగారావు బహిరంగసభకు అధ్యక్షత వహించారు.

రాజీనామా చేసిన సర్వశ్రీ బెజవాడ పాపిరెడ్డి (ఒంగోలు), చుండ్రు శ్రీహరిరావు (రాజమండ్రి), జంగా రెడ్డి (బి.జె.పి. హనుమకొండ), భాట్టం శ్రీరామమూర్తి (విశాఖ), ఎం.రఘుమారెడ్డి (నల్గొండ), పి.మాధవరెడ్డి, ఎస్.జయపాల్ రెడ్డి (జనతాదళ్- మహబూబ్‌నగర్), ఎ.వి.పి. మహేశ్వరరావు (అమలాపురం), బి.భూపతి (పెద్దపల్లి), ఎన్. వెంకటరత్నం (తెనాలి), తులసీరామ్ (నాగర్‌కర్నూలు), మాణిక్ రెడ్డి (మెదక్), జి.విజయ రామారావు (సిద్దిపేట), చిమటా సాంబు (బావట్ల), కాటూరి నారాయణ స్వామి (నర్సరావుపేట), కె.రామచంద్రారెడ్డి (హిందూపురం), శ్రీమతి ఎన్.పి. రుక్మిణీలక్ష్మి (చిత్తూరు), శ్రీమతి టి.కల్పనా దేవి (వరంగల్లు), తోటగోపాలకృష్ణ (కాకినాడ), హెచ్. అప్పదు దొర (శ్రీకాకుళం), వి.శోభనాద్రీశ్వరరావు (విజయవాడ)లతోపాటు తెలుగుదేశం నాయకులు శ్రీ పి.అశోకగజపతిరాజు, శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు, బి.జె.పి.అధ్యక్షులు శ్రీ ఎం.వెంకయ్యనాయుడు ఇక్కడకు వచ్చారు. విద్యామంత్రి శ్రీమతి పీతాదేవి, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ వల్లభనేని బాబూరావు, సిటీ అధ్యక్షులు శ్రీ జాఫర్ షరీఫ్, కార్యదర్శి శ్రీ జయరాజ్ ఇంకా పలువురు వేదికపై వున్నారు.

లోక్‌సభలో మాజీ తెలుగుదేశం పక్ష నాయకుడు శ్రీ సి.మాధవరెడ్డి ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 32 మంది సహా 106 మంది పార్లమెంటుకు రాజీనామా చేసి, ప్రజా పార్లమెంటు ముందు నిలబడ్డామని, తప్పు ఒప్పులు నిర్ణయించాల్సింది ప్రజలేనని అన్నారు

రాజీవ్‌ను ఎన్నుకొని ప్రజలు మోసపోయారని అంటూ, అవినీతిలో కూరుకొని పోయిన ఆ ప్రభుత్వాన్ని పారద్రోలే కృషికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఏ మాత్రం అయినా బుద్ధివుంటే ఎన్నికలలోగానే రాజీవ్ రాజీనామా చేస్తే మంచిదని ఆయన అన్నారు.

బెజవాడ పాపిరెడ్డి ప్రసంగిస్తూ తాము చేసిన చిన్న త్యాగానికి ఎంతో గుర్తింపు లభించిందని అన్నారు.

పార్లమెంటులో అబద్ధం చెప్పడం మహానేరమని, అయితే రాజీవ్ నోరు విప్పితే అన్నీ అబద్ధాలేనని ఆయన అన్నారు. రాజీవ్ చేసే పనులు దేశద్రోహం కాదా, ఆ మాట అంటే తప్పు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ వడ్డేశోభనాద్రీశ్వరరావు ప్రసంగిస్తూ 12 పక్షాల చారిత్రక నిర్ణయానికి ఎంతో మద్దతు లభించింది అని అన్నారు. స్వీడిష్ రేడియో ప్రకటన నాటి నుంచి రెండేళ్ళుగా పార్లమెంటులోను, బయట రాజీవ్ ఎన్నో అబద్ధాలు చెప్పుకుంటూ వచ్చారని, ఏ ప్రధానీ గురికానంతటి అవినీతి ఆరోపణలకు రాజీవ్ గురయ్యారని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ సంస్కరణలపై తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చర్యలకంటే గొప్పది కాదు, ఇప్పుడు కేంద్రం తెచ్చిన బిల్లు అని ఆయన అన్నారు. బి.సి.లకు కేంద్ర బిల్లులో రిజర్వేషన్ లేదని ఆయన అన్నారు.

అవినీతి కుంభకోణాల నుంచి జనం దృష్టిని మళ్లించడానికి పంచాయతీరాజ్, జవహర్ రోజ్‌గార్ పథకాలను పదేపదే వల్లెవేస్తున్నారని ఆయన అన్నారు.

బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ పదవులను పట్టుకొని వ్రేలాడటంలో కాంగ్రెస్ వారు అందెవేసిన వారని, రాష్ట్రంలో మూడు సార్లు ఎం ఎల్.ఏ.లు రాజీనామా చేస్తామని అని బెదిరించారని అన్నారు. నీతి, నిజాయితీ, ధైర్యం వున్నవారే రాజీనామా చేయగలుగుతారని ఆయన అన్నారు.

చీరాలలో కాంగ్రెస్ వారు అడ్డగించడాన్ని ప్రస్తావిస్తూ ప్రతిపక్షాలు అలాగే చేస్తే రాజీవ్‌గాని, కాంగ్రెస్ నాయకులుగాని ఈ దేశంలో తిరగగలరా అని ఆయన ప్రశ్నించారు.

తెలుగుదేశాన్ని రాజకీయంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ వారు కులమతాల పేరిట జనంలో బేధాలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు.

ఎన్.టి.ఆర్. అధికారంలోనికి వచ్చాక ఒక కులానికి ఒరిగిందేమిటి అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కులం సంగతి చూడరని, కుర్చీ సంగతి చూసుకొంటారని, సంజీవరెడ్డికి పోటీగా బ్రహ్మానందరెడ్డి, ఎన్.టి.ఆర్.కు పోటీగా నాదెండ్ల వ్యవహరించారని ఆయన అన్నారు.

77లో ఎమర్జెన్సీ, 80లో జనతా అంతర్గత విభేదాలు, 84లో సానుభూతి అంశాలుగా ఎన్నికలు జరుగగా 89లో అవినీతి ప్రధాన అంశంగా ఎన్నిక జరగబోతున్నదని అంటూ, ఓటు వజ్రాయుధాన్ని రాజీవ్ పై ప్రయోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ పి. అశోక్‌గజపతిరాజు ప్రసంగిస్తూ కాంగ్రెస్ వారు ప్రజల ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించుకొనలేక ఫాసిస్టు ధోరణిలో పోతున్నారని అన్నారు.

రక్షణ పరికరాల కొనుగోలులో అవినీతి వుండరాదని, ప్రమాణాలను పాటించాలని అనడం దేశ ద్రోహమా అని ఆయన ప్రశ్నించారు. దేశ ద్రోహి ఎవరు, రాజీవా, లేక ఈ 12 పక్షాల నాయకులా, నిర్ణయించాల్సింది మీరే, మనం చెబుతోన్నది సంపాదించింది విదేశీ బ్యాంకుల్లో వుంచుకోవడం దేశ ద్రోహం కాదా అని శ్రీ రాజు అన్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (జనతా దళ్) ప్రసంగిస్తూ 75-77 తరువాత ఇంతటి రాజకీయ సంక్షోభాన్ని మనం ఎదుర్కొనలేదని అన్నారు

అబద్ధాలు అవకతవకలతో వ్యవహరించే రాజీవ్‌కు అధికారంలో కొనసాగ హక్కు లేదని ఆయన అన్నారు.

చెన్నారెడ్డి, వెంగళరావు, రోశయ్యలు తమ డబ్బు ఇక్కడ వుంచారు, వాళ్ళు రాడన్‌కంటే దేశభక్తులు అని చెప్పాలి, రాజీవ్ దేశభక్తి విషయంలో అధముడు అని ఆయన వ్యాఖ్యానించారు.

విదేశీ సంస్థల చేత బ్లాక్ మెయిలు చేయ బడుతున్న రాజీవ్ అధికారంలో కొనసాగడం ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు

భారత ప్రజలు ఈ అవినీతిని సహించజాలరని, కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తారని అంటూ, రాజీవ్ ప్రభుత్వానికి రోజులు చెల్లాయని ఆయన అన్నారు. ప్రజల తీర్పునకు రాజీవ్ సిద్ధం కావాలని ఆయన సవాలు చేసారు

బోఫోర్స్ అవినీతి గ్రామగ్రామానికి తెలియజేయాల్సి వుందని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 1983 కు ముందు ఆంధ్రరాష్ట్రం ఎలా వుందో, నేడు దేశంలో పరిస్థితులు అలా నెలకొని వున్నవని, దీనికి మన కర్తవ్యంగా మనదేశాన్ని మనం కాపాడుకోవాలని ఆయన ఉద్బోధించారు.

ఏటా వేల కోట్ల రూపాయలు రక్షణ బడ్జెట్‌కు ఖర్చుచేస్తూనే మన ప్రధాని తెలివలేని తనంతో మన సైనికులతో మన తమిళులనే చంపుకున్నామని శ్రీ నారా విమర్శించారు. నాసిరకం తుపాకులు మన జవాన్లకు సప్లయి చేస్తున్నామని ఆయన అన్నారు. సి.ఐ.జి. నివేదికలో ఇచ్చిన రిపోర్టుపై ఎవ్వరూ ఏ పదవిలోనూ ఉండరాదన్న నిబంధన ననుసరించైనా ప్రధాని రాజీనామా చేయాలని శ్రీ చంద్రబాబు అన్నారు.

దేశం సంక్షిష్టపరిస్థితుల్లో పడినప్పుడు ప్రజలే దేశాన్ని కాపాడుకున్నారని, 1984లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా తొలిగించినప్పుడు ప్రజలే తిరిగి పునఃప్రతిష్ఠింపజేశారని, ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న సంక్షోభంలో నుంచి కూడా ప్రజలే ముందుండి కాపాడుకోవాలని ఆయన ఉద్బోధించారు. శ్రీ రాజీవ్ గాంధీ రాజీనామా చేయకుండా ఉన్నందుకు నిరసనగా ప్రతిపక్షం ఎం.పి.లు 106 గురు రాజీనామా చేసి ప్రజల్లోకి వెళుతున్నామని, అవినీతికర కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ విధానాలు నుంచి దేశాన్ని కాపాడడానికి తాము రాష్ట్రమంతా పర్యటిస్తున్నామని శ్రీ బాబు వివరించారు

దేశాన్ని పాలించే అర్హత రాజీవ్ గాంధీ కోల్పోయాడని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని బహిరంగ సభలో ప్రవేశపెటిన తీర్మానం ఆమోదించింది.

అనంతరం 'రాజీవ్ గాంధీ రాజీనామా చేయాలి' అని నినాదాలు వేదిక మీద నుంచి సభికులతో ఆయన పలికించారు.

జనతాదళ్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీ వి.వి.నరసరాజు వందన సమర్పణ చేశారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల వారు తమకు వేర్వేరుగా ఉన్న ప్రత్యేక కారణాల దృష్ట్యా ప్రచార కార్యక్రమంలో పాల్గొనకపోగా, తెలుగుదేశం, బి.జె.పి., జనతాదళ్ పార్టీలు ఈ ప్రచార ఉద్యమాన్ని మాజీ ఎం.పి లకు అభినందనను చేపట్టాయి.

మాజీఎం.పి.ల పిలుపు

బోఫోర్స్ ముడుపులతో రోజ్‌గార్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 : బోఫోర్స్ సంస్థ తుపాకుల కొనుగోళ్లలో కొట్టేసిన కోట్లాది రూపాయల కమీషనులోని నిధులను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పంచాయితీలకు రోజ్‌గార్ పేరుతో పంచుతున్నారని, గ్రామాలలోని కరెంటు, టెలిఫోను స్థంభాలకు కాంగ్రెసు పార్టీ రంగులను పూయిస్తున్నారని, రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి నేడిక్కడ విమర్శించారు

మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో శ్రీ బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి వర్గంలో మంత్రిగా శ్రీ జలగం వెంగళరావు ప్రాతినిధ్యం వహించడం రాష్ట్రానికి పట్టిన దరిద్రమని, దౌర్భాగ్యమని ఆయన పేర్కొన్నారు. కనీస బాధ్యత సంస్కారం లేకుండా అసలు సి.ఐ.పి. అంటే ఏమిటో కూడా తెలియకుండా శ్రీ జలగం ప్రవర్తించడం ఆయన స్థాయికి తగిన మాటలుకావని శ్రీ చౌదరి విమర్శించారు.

ఎమర్జన్సీ హీరో జలగం

అత్యవసర పరిస్థితి కాలంలో హీరోగా ఒక వెలుగు వెలిగిన శ్రీ జలగం అధికాంలన్నింటిని తన చేతిలో ఉంచుకున్నారని, తన ఇష్టం వచ్చినట్లుగా పరిపాలించాలని, అలాంటిది ఆయనగారు ఈ రోజున పంచాయితీలను గురించి మాట్లాడేందుకు అర్హత ఉందా అంటు శ్రీ గోరంట్ల ప్రశ్నించారు.

రాజీవ్ కూడా ఏజంటే

విదేశీ సాంస్కృతిక సంస్థలు పిలిచే కార్యక్రమాలకు స్థానిక నాయకులు హాజరవ్వడం పరిపాటి అని, అదే విధంగా విదేశీ సాంస్కృతిక సంస్థల కార్యక్రమాలలో పాల్గొనేందుకు లాంఛనంగా విదేశీ అధికారులను కలిసినందుకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు అమెరికా ఏజెంటు అయితే కనుక ప్రతిరోజు ఏదోక విదేశీ దౌత్య వేత్తలను కలుసుకుంటున్న ప్రధాని ఎన్నెన్ని దేశాలకు ఏజెంటుగా పనిచేస్తున్నారో దేశప్రజలకు తెలియచెప్పారని శ్రీ చౌదరి కోరారు.

వక్రభాష్యాలు మానండి

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు అడుగడుగునా అడ్డుతగిలే కేంద్ర నాయకులు వక్రభాష్యాలకు స్వస్తి పలకాలని శ్రీ చౌదరి కోరారు. మహిళలకు, బలహీనవర్గాల వారికి తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తున్న అనేక రాయితీలను ఆయన పేర్కొన్నారు.

శ్రీ జలగం వారు వేసిన అనేక పునాదిరాళ్లకు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మోక్షం కల్పిస్తోందని శ్రీ బుచ్చయ్య చౌదరి తెలిపారు.

దూరదర్శన్ కాదిది దౌర్భాగ్యదర్శిని

భారత ప్రజల పాలిటి 'దౌర్భాగ్యదర్శిని' దూరదర్శన్ అని, తాము చేసే తప్పుడు వ్యవహారాలను ప్రజలకు తెలపకుండా కేవలం చౌకబారు ప్రచారం కోసం శ్రీ రాజీవ్ గాంధీ టి.వి.ని వాడుకుంటూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని శ్రీ చౌదరి ఆరోపించారు.

ప్రజలు టి.వి.లను చూసేందుకు ఎంతో అసహ్యాన్ని చూపుతున్నారని, రేడియో, టి.వి.లు ఈ విధంగా మారడం దేశప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

పత్రికల వారి స్వేచ్ఛను హరిస్తూ, న్యూస్‌ప్రింట్ కోటాపై అనేక ఆంక్షలు విధించిన కేంద్ర ప్రభుత్వం నిజాయితీగల పత్రికలవారిపై కక్ష కట్టిందన్నారు.

మన రాష్ట్రం నుంచి కేంద్రంలో పదవి వెలగపెడుతున్న శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర అభివృద్ధికి ఏమీ చెయ్యకపోగా ప్రపంచ బాంకు వారి రాష్ట్రంలో "సాంకేతిక విద్యా" అభివృద్ధి కోసం ఇచ్చే రు. 160 కోట్ల నిధుల మాతన పరపతి వినియోగించి మంజూరు చెయ్యకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

మంగళవారం సాయంత్రం మిత్రపక్షాల మాజీ ఎం.పి లకు స్వాగతం చెబుతున్న అభిమానులు

మాజీ ఎం.పి.లకు స్వాగతం

విజయవాడ, ఆగస్టు 2 : (నవవార్త): రాజీనామాలు సమర్పించిన ఎం.పి.ల కు స్వాగతం పలికే సంరంభంలో, ఆనందోత్సాహాలతో బి.జె.పి., తెలుగుదేశం, జనతాదళ్ కార్యకర్తలు 7న్నర గంటల రైలు ఆలస్యాన్ని భరించి, 9 గంటలకు విజయవాడ స్టేషన్‌కు చేరిన వెంటనే భోగీనుంచి దిగుతున్న నాయకులను పూలమాలలతో ముంచెత్తారు. విజయవాడ మాజీ ఎం.పి శ్రీ వడ్డి శోభనాద్రీశ్వరావును కొందరు కార్యకర్తలు లేవనెత్తి భుజాల మీద కూర్చోబెట్టుకొని నినాదాలు చేసుకుంటూ ప్లాట్‌ఫారం పైనే కొద్దిదూరం తీసుకెళ్లారు.

జనతాదళ్ నాయకులు శ్రీయుతులు శ్రీ ప. బాబుల్ రెడ్డి, శ్రీ జయపాల్ రెడ్డి, టి.డి.పి. నాయకులు శ్రీయుతులు నారా చంద్రబాబునాయుడు, అశోక్ గజపతిరాజు, కె.వి. నారాయణ, బి.జె.పి. నాయకులు శ్రీ వెంకయ్యనాయుడులతో పాటు రాజీనామాలు సమర్పించిన ఎం.పి లు శ్రీయుతులు వడ్డె శోభనాద్రీశ్వరరావు, చెమటా సాంబు తదుతరులు 23 మంది వచ్చారు వారందరూ స్టేషన్ బయటకి వచ్చే ముందు తెలుగు మహిళ కార్యకర్తలు హారతి ఇచ్చి, కుంకుమ బొట్టుపెట్టి ద్వారం వద్ద స్వాగతం పలికారు.

దాదాపు వెయ్యి మందికి పైగా ప్రజలు ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌కు 3 గంటలనుండే చేరుకున్నారు. మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ వడ్డి రంగారావు కూడా రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూసిన వారిలో వున్నారు. ఆయన సాయంత్రం 7 గంటలనుంచి స్టేషన్‌లోనే వున్నారు

రైల్వే స్టేషన్ నుంచి నేరుగా బహిరంగా సభా స్థలి గాంధీ మున్సిపల్ హైస్కూలుకు వీరందరినీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

6 గంటల నుంచి దేవినేని మురళి సేవ, నెహ్రూ సేవల కార్యక్రమాలు ప్లాట్‌ఫారాలన్ని తిరుగుతూ నినాదాలు చేశారు.

5 గంటల నుంచి బహిరంగసభ స్థలం గుంపులుగా ప్రజలు సమీకృతులవుతూ వచ్చారు.

ఆస్ట్రేలియా సిరీస్ కైవసం

మాంచెస్టర్, ఆగస్టు 2 : ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య మంగళవారం ఇక్కడ ముగిసిన 4వ క్రికెట్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించి 3-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకొంది.

6 వికెట్ల నష్టానికి 123 పరుగుల స్కోరుతో 5వ రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 264 పరుగులకు ఆల్‌అవుట్ అయ్యింది. విజయం సాధించేందుకు ఆస్ట్రేలియా 78 పరుగులు చేయవలసి ఉండగా కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఈ లక్ష్యం సాధించింది.

ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియా సిరీస్ గెలవడం ఇది మూడవ పర్యాయం, 1934 తరువాత మొట్టమొదటిసారి

7వ వికెట్ భాగస్వామ్యానికి జాన్ ఎంబ్యూరీ, వికెట్ కీపర్ రస్సెల్ 142 పరుగులు జోడించి ఇన్నింగ్స్ ఓటమి తప్పించి కొంత వరకూ ఆదుకున్నారు. నాల్గవరోజు ఆట ముగిసే సమయానికి 47 పరుగులతో నాటౌట్‌గా ఉన్న రస్సెల్ మంగళవారం అద్భుతంగా ఆడి పరుగులు చేసి అజేయంగా ఉండటం విశేషం. ఎంబ్యూరీ 64 పరుగులు చేసిన అనంతరం ఆల్డర్‌మన్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు.

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో మార్క్ 31 పరుగులు చేసి అవుట్‌అయ్యారు. మార్క్ వికెట్‌ను ఎంబ్యూరీ తీసుకున్నాడు. ఆట ముగిసే సమయానికి టేలర్ 37 పరుగులతోనూ, బూన్ 10 పరుగులతోనూ నాటౌట్‌గా మిగిలారు.

సిరీస్ కైవసం చేసుకోవడం పట్ల ఆస్ట్రేలియా, క్యాప్టెన్ బోర్డర్ సంతోషం వ్యక్తం చేసాడు. తమ జట్టు సభ్యులు సమిష్టి కృషే ఈ విజయానికి కారణమని బోర్డర్ వ్యాఖ్యానించాడు. రస్సెల్ ఎంబ్యూరీ బ్యాటింగ్‌ను కూడా బోర్డర్ మెచ్చుకున్నాడు.

పత్రికలలో తనపై వచ్చిన విమర్శలకు దడిసి క్యాప్టెన్‌గా పైదాంగే దిలేదని ఇంగ్లండ్ క్యాప్టెన్ డేవిడ్ గోవర్ పేర్కొన్నారు.

లక్నోకార్పొరేషన్‌లో బి.జె.పి. పైచేయి

లక్నో, ఆగస్టు 2 : లక్నో మున్సిపల్ కార్పొరేషన్‌కు గత ఆదివారం జరిగిన ఎన్నికలలో మంగళవారం సాయంత్రం వరకు ప్రకటించిన 46 స్థానాల ఫలితాలలో భారతీయ జనతాపార్టీ 19 స్థానాలను కైవసం చేసుకొని అగ్రస్థానంలో ఉంది. 14 మంది ఇండిపెండెంట్లు ఎన్నికయ్యారు. వీరిలో బి.జె.పి బలపరిచిన అభ్యర్థి ఒకరు కూడా ఉన్నారు.

జనతాదళ్ బలపరిచిన 5గురు అభ్యర్థులు ఎన్నికయ్యారు. కాగా ఇద్దరు సి.పి.ఐ. అభ్యర్థులు కూడా గెలుపొందారు. అలాగే కాంగ్రెస్ (ఐ) బలపరచిన 5గురు ఇండిపెండెంట్లు కూడా గెలుపొందిన వారిలో ఉన్నారు.

ఇక అలాహాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలలో ఇంతవరకూ 30 స్థానాల ఫలితాలు ప్రకటించగా ఇండిపెండెంట్లు 26 స్థానాలు కైవసం చేసుకున్నారు. మిగిలిన నాలుగు స్థానాలను బి.జె.పి. గెలుచుకుంది.

తమ్మిలేరుకు తిరిగి వరద

ఏలూరు, ఆగస్టు 2 : తమ్మిలేరుకు తిరిగి వరదనీరు వస్తుండటంతో ఇక్కడ తంగెళ్ళవూడి వంతెన మరమత్తు పని తాత్కాలికంగా నిల్చిపోయింది.

తమ్మిలేరు రిజర్వాయరునుండి ముందుగా తెలుపకుండా సోమవారంనీరు వదలడంవల్ల తంగెళ్ళవూడి వంతెనవద్ద రెండుఅడుగుల పైగా నీటి మట్టం పెరిగింది. మంగళవారం నాడుకూడా వరదనీరు ప్రవహిస్తూనే వున్నది. మంగళవారం ఉదయం రిజర్వాయరు వద్ద తమ్మిలేరు నీటి మట్టం 345 అడుగులున్నది. (ఏ)

వెయ్యిమంది కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 2 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పై ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చేసిన వ్యాఖ్యలకు నిరసన సూచకంగా ప్రదర్శన జరుపుతూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టేందుకు ప్రయత్నించిన సుమారు వెయ్యి మంది కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి ఆ తరువాత విడుదల చేసారు.

అరెస్టయిన వారిలో ప్రదర్శనకు నాయకత్వం వహించిన నగర శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి కూడా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా యిరుగు పొరుగు రాష్ట్రాలలో కూడా లక్షలాది పాఠకుల నంబర్ వన్ సెలెక్షన్!!

సినిమారంజని

(9-8-1989) తాజా సంచికలో

'శ్రీదేవి' వివాహం? - అసలు-సిసలు వివరాల కోసం వెంటనే తాజా సంచిక చదవండి?!

★ సెక్స్ సింబల్‌గా పేరుబడటం నాకిష్టంలేదు అంటుంది ఓ అందాల నటి!! - ఎవరా నటి?!
★ అలనాటి "లైలా-మజ్నూ"
- ఈనాటి పాఠకుల కోసం ప్రత్యేకం!!
★ "రాయల్ కసినో' జూదగృహానికి వెళ్లాను!"
- ఓ అందాల తార 'అమెరికా' కబుర్లు!
★ 'రష్యా'లో సుప్రీం సుందరుడు"- వర్ణచిత్రమాలిక!
★ 'మహేష్‌బాబు' టాప్ హీరో అవుతాడు!
- 'ఓ అగ్ర నిర్మాత అభిప్రాయం'
★ 'సినిమాలు బంద్' -అసలు కథ ఏమిటి?!
★ పాండిచ్చేరిలో 'కొండవీటి దొంగ'
★ చక్కని చుక్కకు సెక్స్ ఒక లెక్కా?! - ఎవరా చక్కని చుక్క?!



సరస మనోరంజని నాగార్జున శాంతిప్రియ (అగ్రిలో)

వారం, వారం మిమ్మల్ని అలరిస్తున్న శీర్షికలు, మజా వార్తలు, వర్ణచిత్రాలు యింకా ఎన్నో వున్నాయ్!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!



నగరంలో సిగ్నల్ లైట్లకు గ్రీన్ సిగ్నల్

విజయవాడ, ఆగస్టు 2 (నవవార్త) గత ఆరు నెలలుగా కళ్ళు పోగొట్టుకున్న నగర ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఇప్పుడిప్పుడే కాస్త తెరుస్తున్నాయి గత డిసెంబర్ 26న శ్రీ వి ఎమ్ రంగా హత్య సందర్భంగా జరిగిన విధ్వంసకాండతో ఇవి పూర్తిగా ధ్వంసమై వాహనాలకూ, బాటసారులకు ఎంతో ఇబ్బందికలిగింది అయితే ప్రస్తుతం ఆటోమేటిక్ సిగ్నల్ లైట్లు వేయక ప్రత్యామ్నాయంగా హ్యాండ్ ఆపరేటింగ్ లైట్లు వేశారు నగరంలో దాదాపు 80 శాతం పూర్తయ్యాయి ఇవి మొత్తం పూర్తైన తరువాత ఆటోమేటిక్ లైట్లు వేయడానికి ప్రయత్నిస్తామని ఉద్యోగులు చెబుతున్నారు ప్రస్తుతం అనేక చోట్ల గ్రీన్, రెడ్ లైట్లు దర్శనమిస్తున్నాయి

అస్సాంలో 15 లక్షల మంది నిరాశ్రయం

గౌహతి, ఆగస్టు 2 అస్సాంలోని బ్రహ్మపుత్ర, బరాక్, వాటి ఉపనదులు పొంగడంతో బుధవారంనాడుకూడా పరిస్థితిలో ఏమి మార్పు కనబడలేదు ఈ వరదలమూలంగా 15 లక్షల మంది ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు

రోడ్డు, రైలు, కమ్యూనికేషన్లకు అంతరాయం ఏర్పడటంతో మొత్తం ఈశాన్య ప్రాంతం మిగిలిన దేశంతో సంబంధాలు తెగిపోయాయి

కచార్ జిల్లాలో 6 5 లక్షల జనాభాగల 550 గ్రామాలు బరాక్, దాని ఉపనదులు పొంగడంవల్ల నీటిమునిగి ఉన్నాయి

ప్రభుత్వం ఏర్పాటుచేసిన 30 సహాయక శిబిరాల్లో 6 వేల మంది తలదాచుకొంటున్నారు సైన్యం సహాయక చర్యలు చేపట్టిందని అధికార వర్గాలు తెలిపాయి వరదలమూలంగా పంటలు పూర్తిగా నాశనమయ్యాయని చెబుతున్నారు

కరీంగంజ్ జిల్లాలో 3 లక్షల జనాభాగల 182 గ్రామాలను ఖుషియారా, లొంగాయ్, సింగారా నదులు ముంచివేసాయి బాధితులను 5 సహాయక శిబిరాల్లోకి తరలించినట్లు జిల్లా కమీషనర్ శ్రీ పి ఎల్. భుమానె తెలిపారు

అదేవిధంగా సిబ్‌సాగర్ జిల్లాలోని 2 లక్షల మంది ప్రస్తుత వరదల్లో తీవ్ర ఇబ్బందులకు గురైనారని, జిల్లాతో మిగతా దేశం సంబంధాలు తెగిపోయాయని అధికార్లు తెలియజేస్తున్నారు

ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే నష్టాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి కారణంగా, ఇటీవల సంభవించిన వరద బీభత్సానికి రాష్ట్రం అపారంగా నష్టపోయిందని భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ ఎ నారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీ కె విద్యాసాగర్‌రావులు ఆరోపించారు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, వరద దెబ్బతిన్న జిల్లాలో పంటలు నాశనమవడంతో, పెట్టుబడులు కోల్పోయిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు

పంటలు నష్టపోయిన రైతులకు రుణాలు మాఫీచేసి, తిరిగి రుణాలు మంజూరు చేయాలని, రైతు కమతాల ఆధారంగా పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలని, ఇటీవల జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు శ్రీ రెడ్డి తెలిపారు అదేవిధంగా విత్తనాలు పంపిణీ చేయాలని, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులను సబ్సిడీపై సరఫరా చేయాలని ఆయన కోరారు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు చెల్లించాల్సిన స్టాంపుడ్యూటీ నియమాన్ని తొలగించాలని, ఇతర రైతుల వాంఛాలం ఆధారంగా, ఇతరుల క్లెయిమ్‌లు దాఖలు చేయనిపక్షంలో సంబంధిత రైతు పాస్ పుస్తకాలకు అర్హుడుకాదని ఉన్న నియమం సరైనదికాదని వారు తీర్మానించారు

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 'షకీర్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు డా మర్రి చెన్నారెడ్డి అనంతపురం జిల్లాకు చెందిన మాజీ మంత్రి శ్రీ మహమ్మద్ షకీర్‌తోపాటు మరో 15 మంది సర్పంచులను, మాజీ సర్పంచులను కాంగ్రెస్ (ఐ) పార్టీలోకి చేర్చుకున్నట్లు పి సి సి (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ కోట పున్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు

మున్సిపల్ చట్టం....

(1వ పేజీ తరువాయి)

చునని మంత్రి శ్రీ వడ్డితెలిపారు

కొలాయిల విషయంలో అధికారం మున్సిపాలిటీలకే వుండాలన్న కోరికను మంత్రి తిరస్కరించారు దీనికి సంబంధించిన విషయంలో వాటర్‌వర్క్స్ ఎస్ ఇ కి సంపూర్ణంగా అవగాహన వుంటుంది గనుక ఆ అధికారం వారికే వుండాలని స్పష్టం చేశారు

వరదకు గురైన వారికి రేషన్, ఇళ్ళు నిర్మించుకోడానికి ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, ఆ విషయం జిల్లా కలెక్టర్‌తో చర్చించామని మంత్రి చెప్పారు వరద గురైన ప్రదేశాల్లో రోడ్డు కిరువక్కల ఇళ్ళను కూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లుగా గుర్తించి వారికి కూడా 200 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు

ప్రజా సమస్య వచ్చినప్పుడు రాజకీయ విభేదాలు మాని అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని కార్పొరేటర్లకు మంత్రి సూచించారు

ప్రజాస్వామ్య పవిత్రతను కాపాడి తద్వారా దేశాన్ని కాపాడాలని మంత్రి యువ కార్పొరేటర్లకు ఉద్బోధించారు

పార్టీలు వేరయిన భాష, సంస్కృతి చరిత్రలను విస్మరించరాదని, వాటిని కాపాడడం మన కర్తవ్యమని ఆయన అన్నారు

సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ కొణిజేటి కన్నయ్య అధ్యక్షత వహించారు

మంత్రికి సమర్పించిన వినతిపత్రంపై ప్రతిపక్ష కార్పొరేటర్లు శ్రీయుతులు కె సుబ్బరాజు, వి వి రామారావు, కోటిలింగంలు ప్రసంగిస్తూ నగరంలోని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు 23 మంది కార్పొరేటర్లు ప్రసంగించారు

సమావేశానికి ముందుగా కార్పొరేషన్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద మంత్రి శ్రీ వడ్డి రంగారావుకి డిప్యూటీ మేయర్ శ్రీ కె కన్నయ్య, స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ నరసరాజు, సభా నాయకులు శ్రీ మహాదేవు రామారావు పూలమాలలతో స్వాగతం పలికారు

పార్లమెంట్‌హాలులో 'మేడంకామా'

న్యూఢిల్లీ, ఆగస్ట్ 2 సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధురాలు భికాజీ రుస్తుంకామా చిత్ర పటాన్ని పార్లమెంట్ సెంట్రల్‌హాలులో భారత ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ బుధవారం ఆవిష్కరించారు శ్రీ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడం కామా జీవితం దేశభక్తులకు ఒక గొప్ప స్ఫూర్తి అని అన్నారు

పలు విధానానికి వ్యతిరేకంగా ఆమె ప్రపంచంలో మార్పును తీసుకురావడంలోనూ, భారతదేశానికి పరిపాలన నుండి విముక్తి కలిగించడానికి ఆమె గొప్ప కృషి చేసారు అని శ్రీ శర్మ అన్నారు

మేడం కామా తన ఆదర్శాలు, స్థిరమైన నిశ్చయాలతో కష్టాలను అధిగమిస్తూ, చక్రవర్తికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపించిందని స్వాతంత్ర్య సమరంలో ఆమె సంవత్సరాల తరబడి దేశ బహిష్కారం పొంది ఒంటరిగా జీవించారని ఆయన అన్నారు

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, లోక్‌సభ స్పీకర్ శ్రీ బలరాం జక్కర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్ కె ఎల్ భగత్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

1907లో జర్మనీలోని స్తుత్‌గార్ట్‌లో 7వ అంతర్జాతీయ కాంగ్రెస్ మహాసభలో మేడం కామా ప్రప్రథమంగా మూడు రంగుల జండాను ఆవిష్కరించారని, దానితో తరువాత కొన్ని మార్పులతో స్వాతంత్ర్య సంగ్రామంలో వాడడం జరిగిందని ఆయన అన్నారు

మేడం కామా భారత స్వాతంత్ర్యం గురించి స్పష్టంగా చెప్పారని, ప్రపంచంలో వలస వాదాన్ని నిర్మూలించాలని ఆమె అన్నారని శ్రీ శర్మ అన్నారు

విదేశీ పరిపాలన నుంచి స్వాతంత్ర్యం సంపాదించడానికి పోరాడిన మొట్టమొదటి మహిళ మేడం కామా అని శ్రీ జక్కర్ అన్నారు

ప్రస్తుతం ఆమె చిత్ర పటాన్ని ఆవిష్కరించుకోవడం ద్వారా మేడం కామాకు సరయిన స్థానం ఇచ్చినట్లు అవుతుందని ఆయన అన్నారు

ఎంతో విలాస వంతమైన జీవితం గడపగలిగి ఉండినప్పటికీ బాధితులకు సేవ చేయడానికి ఆమె వాటినన్నిటినీ త్యజించిందని శ్రీ జక్కర్ అన్నారు

కాంట్రాక్టు కార్మికుల రక్షణకు తనిఖీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 కాంట్రాక్టు కార్మికులలో అధిక సంఖ్యాకులు అసంఘటితులుగా దోపిడీకి గురౌతున్నందున వారికి రక్షణ కల్పించేందుకు చట్టం ప్రకారం తనిఖీలను అధికం చేసినట్లు కార్మిక శాఖ మంత్రి శ్రీ బిందేశ్వర్ దూబే తెలియజేశారు

కేంద్ర సలహామండలి సమావేశంలో మాట్లాడుతూ 4 వేలకు పైగా తనిఖీలుచేసి 60 వేల అవకతవకలను కనిపెట్టినట్లు చెప్పారు

జీతాల పెంపుకై ఎ.ఇ.ఇ.ల డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 2 (నవవార్త) 1974 నుంచి అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ప్రభుత్వం కేవలం రు 1380 మూలవేతనం మాత్రమే ఇస్తోందని, దాన్ని న్యాయబద్ధంగా రు 1810 మూల వేతనంగా జీతాలు ఇవ్వాలని, లేకపోతే తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అసోసియేషన్ హెచ్చరించింది

మంగళవారం ఆ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్ ఆర్ బ్రహ్మానందం, కార్యదర్శి శ్రీ వి. రామసుబ్బారెడ్డి పైవిధంగా పేర్కొన్నారు

ఐ టి ఐ చదివితే లభించే వేతనం రు 1010, ఎల్ పి ఇ. చదివితే రు 1330, కాగా బి ఇ డిగ్రీ పాసైనవారి జీతం కేవలం రు 1380 మాత్రమే ప్రభుత్వం ఇవ్వడం తీరని అన్యాయమని వారు అన్నారు

అయితే పై విద్యార్హుల జీతవ్యత్యాసాన్ని బట్టైనా తమకు న్యాయబద్ధంగా రు 1810 రావాలని వారు తెలిపారు

డాక్టర్, లెక్చరర్, కనీసం డిప్లమో చదివిన వారికి కూడా తమ కంటే ఎక్కువ జీతం వస్తుందని వారు వాపోయారు

ప్రభుత్వం ఎల్ పి ఇ కి ఇచ్చినంత ప్రోత్సాహం బి ఇ కి ఇవ్వడం లేదు ఒకవైపు ఈ పోస్టుకు బి ఇ అర్హత ఉండాలంటూనే మరోవైపు దానికి తగిన స్కేలు ఇవ్వకపోవడం ఇంజనీర్లను మోసం చేయటమేనని వారు విమర్శించారు

కర్ణాటకలో ఎ ఇ ఇ ల వేతనం రు 1900, తమిళనాడులో రు 1640, కేంద్ర ప్రభుత్వం ఇంజనీర్లకు రు 2000 ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రు 1380 మాత్రమే ఉండటం హాస్యాస్పదమని వారు విమర్శించారు

1974కు పూర్వం తమ జీతాలు బాగానే ఉండేవని, ఆ తర్వాతనే తమకు తీరని అన్యాయం జరుగుతోందని వారు విమర్శించారు

ఉక్కు పరిశ్రమలోని కార్మికుని జీతం రు 1550, బి డి ఎల్ ఉద్యోగి జీతం రు 1550, లొగ్గుగని కార్మికుని జీతం కూడా రు 1540 ఉండగా తమ జీతం మాత్రం రు 1380 ఉండటం అన్యాయమని వారు వివరించారు

తమ జీతం న్యాయబద్ధంగా రు 1810 చెయ్యకపోతే ఈనెల 15 నుంచి నిరవధిక నిరాహారదీక్షను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు

చైనాతో మళ్ళీ దోస్తి

షానాన్ (ఐర్లాండ్), ఆగస్టు 2 బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో ప్రజాస్వామ్య అనుకూల ప్రదర్శనలను చైనా సేనలు బల ప్రయోగంలో అణచివేసిన సుమారు రెండు నెలల అనంతరం అమెరికా, చైనాతో మళ్ళీ అత్యున్నత స్థాయిలో సంబంధం నెలకొల్పుకొన్నది కాంబోడియా భవితవ్యంపై పరిగణనీయమైన ఒక అంగీకారాన్నికూడా సాధించటం జరిగింది

పారిస్‌లో చైనా విదేశాంగ మంత్రి శ్రీ క్వియన్ క్విచెన్‌తో నిన్న సమావేశం కోరిన అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జేమ్స్ ఏబేకర్, చైనా చర్యలతో అమెరికా చాలా అసంతృప్తితో వుందనీ, యిదేరకంగా ధోరణి సాగితే చైనాతో దౌత్య సంబంధాలను త్రెంచివేసుకోవలసిన పరిస్థితికి దారితీయవచ్చనీ హెచ్చరించారు అని అమెరికా సీనియర్ అధికారి ఒకరు తెల్పారు

అమెరికా చైనా సహా 19 దేశాలు పాల్గొన్న కాంబోడియా సమావేశం జరిగిన హోటలుకు ప్రక్కగానేవున్న ఒక గదిలో వీరు ఉభయులూ 95 నిముషాలు సంభాషణలు జరిపారు



డెన్మార్క్‌లో స్కౌట్స్ సమావేశానికి శ్రీనివాస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 డెన్మార్క్ అల్బర్గ్‌లో ఆగస్టు నెల 6 నుంచి 12వతేదీ వరకు జరిగే "ది ఇండియన్ ఫెలోషిప్ ఆఫ్ పార్మర్ స్కౌట్స్ అండ్ గైడ్స్" సమావేశానికి ఈ ఎంపి రాష్ట్రానికి ఆర్య జి టి శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు ఎంపి అంతర్జాతీయ కార్యదర్శి శ్రీ జోర్ కె. దాస్ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస్ లండన్, పారిస్ రోమ్, ఫ్రాంక్‌ఫర్ట్, ఆమ్‌స్టర్‌డాం, జెనీవా నగరాలను సందర్శిస్తారు.

Printed and Published for Nageswara Rao Estates Ltd by S Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada 520 003, Editorial Adviser S Radhakrishna, Editor G Sreeramamurty, (Vijayawada), Phones Business 61247, 61248, Editorial 75667

వాజ్‌పేయికి పిల్లని చూడ్డురూ!

(1వ పేజీ తరువాయి)

నికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీలేదని మహిళాశాఖ సహాయ మంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా అన్నారు

ఇంతవరకు ఉల్లాసంగా సాగిన కార్యక్రమం శ్రీమతి జయంతి నటరాజన్ ప్రశ్నతో నవ్వులన్నీ ఎగిరిపోయాయి 'సతి'పై బి జె పి వైఖరి ఏమిటని ఆమె ప్రశ్నించారు

'సతి' ఆచారాన్ని బి జె పి నాయకురాలు శ్రీమతి విజయరాజె సింధియా బలపరిచినట్లు గతంలో వార్తలు వచ్చాయి

పత్రికా వార్తలనుబట్టి శ్రీమతి నటరాజన్ ఇలా ప్రశ్నించడం తగదని, శ్రీమతి సింధియా రాజ్యసభ సభ్యురాలని శ్రీ వాజ్‌పేయి అన్నారు శ్రీ ఎం జి రామచంద్రన్ చితిపై 'సతి' చేసుకోవాలన్న కోరికను ఎ డి ఎం కె నాయకురాలు జయలలిత వ్యక్తం చేశారని ఆయన అన్నారు

పరమదుష్టుడు లెనిన్

మాస్కో, ఆగస్టు 2

సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వాలిమిర్ లెనిన్‌ను ఒక విశ్వసనీయుడిగా అభివర్ణిస్తూ సోవియట్ నుండి వలసపోయిన ప్రముఖ రచయిత అలెగ్జాండర్ సోల్జెనిట్సిన్ ఇచ్చిన ఇంటర్వ్యూను ఒక సోవియట్ వార్తా సంస్థ ప్రచురించింది. అమెరికా వారపత్రిక 'టైమ్' ప్రచురించిన అనువాదాన్ని రష్యాభాషలోకి అనువదించి 'జా రుబి జామ్' అనే పత్రిక ప్రచురించింది. 1962 నుండి ఈ సంవత్సరం మార్చివరకు అలెగ్జాండర్ రచనలపై సోవియట్‌లో నిషేధం సాగినప్పటికీ ఇప్పుడు శిక్షపై అయన చేసిన విమర్శలు, అతని రచనల నుండి కొన్ని ఉదాహరణలూ ప్రచురించడం గమనార్హం.

అప్పటి నుండి సోవియట్ పత్రికలు అలెగ్జాండర్ వ్రాసిన రెండు వ్యాసాలను మాత్రమే ప్రచురించాయి. సోవియట్ రాజకీయ ఖైదీల శిబిరాల గురించి అలెగ్జాండర్ వ్రాసిన 'ది గులాగ్ ఆర్చి పెలాగో' అన్న రచనలోనుండి కొన్ని ప్రముఖ అంశాలను ప్రచురించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. టైమ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'లెనిన్ అసాధారణ క్రూరుడు' అని అలెగ్జాండర్ అభిప్రాయం వెల్లడించి దానిగురించి వివరించవలసిందిగా కోరగా 'దయ, మానవత్వం విమర్శకుల శిక్ష, తనను అనుసరించని వారిని విధ్వంసిస్తాడు' అంతంచేసే స్వభావ 'మని చెప్పారు.

'కుష్ఠు' కేవలం అంటు వ్యాధే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2 కుష్ఠు వ్యాధి వంశపారంపర్యంకాదని, కేవలం ఒక అంటు రోగం అని ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స చేయడం ద్వారా దీనిని పూర్తిగా నిర్మూలించవచ్చని లెప్రోసీ ఇండియా సంస్థ స్పష్టంచేసింది

ఈ సందర్భంగా ఈనెల ఒకటవ తేదీన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రిటన్ లెప్రోసీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఫ్రాంక్ బ్లాన్, భారత లెప్రోసీ కమిటీ చైర్మన్ డాక్టర్ దేశికాన్, భారత ఇంఛార్జి శ్రీ తిలక్ చౌహాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ ఆర్ ఎస్ మని, లెప్రో వైద్య విద్యాధికారి శ్రీ రూప్‌కుమార్‌లు ప్రసంగించారు

ఈ కుష్ఠు వ్యాధి ఏ వయసులో నయినా రావడానికి అవకాశముందని వ్యాధినివారణకు నేడు అత్యంత శక్తివంతమైన మందులను లెప్రో ఉచితంగా సరఫరా చేస్తోందని శ్రీ దేశికాన్ తెలిపారు ఈ వ్యాధి నివారణకు ప్రపంచ దేశాలలోని స్వచ్ఛంద సంస్థలు కృషిచేసి సహాయ సహకారాలు అందచేస్తున్నాయని ఆయన తెలిపారు

శ్రీ ఫ్రాంక్‌బ్లాన్ మాట్లాడుతూ ప్రపంచంలోని కుష్ఠు రోగులను గురించి వ్యాధివిరోధక చర్యలు తీసుకునే తమ సంస్థ 1989 సంవత్సరానికిగాను రు 1 కోటి 70 లక్షలు ఖర్చు చేసిందని గతంలో దక్షిణ అమెరికా, ఆఫ్రికా వంటి దేశాల్లో సైతం జాతీయ కుష్ఠు నివారణా కార్యక్రమాలను చేపట్టామని అన్నారు

ప్రస్తుతం భారతదేశంలో తాము చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాన్ని అందిస్తున్నాయని శ్రీ బ్లాన్ పేర్కొన్నారు

కుష్ఠు నివారణ పరిశోధనా శిక్షణా కార్యక్రమాలకై భారతదేశంలో ఇంతవరకు రు 13 మిలియన్లు బ్రిటన్ ఖర్చుచేసింది గత సంవత్సరం కుష్ఠు నివారణ పథకం క్రింద 4 లక్షల 58 వేల మందిపై సర్వే జరిపామని 1989లో ఇది 90 లక్షలకు చేరుకుందని అన్నారు

మల్టీ డ్రగ్ థెరపీ పథకం క్రింద దేశంలో కుష్ఠు వ్యాధి నివారణకు భారత ప్రభుత్వం అంగీకరించిందని ఈ సందర్భంగా కర్నాటకలోని బీదర్, ఆంధ్రలోని మెదక్, ఒరిస్సాలోని కోరాపుట్, కరీంనగర్, బోలంగిరి జిల్లాలో తాము నివారణ పథకాలను ప్రారంభిస్తున్నామని శ్రీ బ్లాన్ తెలిపారు మెదక్, కరీంనగర్ జిల్లాలలో ఈ కార్యక్రమాలను ఆగస్టు 2న ప్రారంభిస్తున్నామని అదే విధంగా పాత బస్తీలో కూడా ఈ కార్యక్రమాలని చేపట్టి సుమారు 7 లక్షల మందిని పరీక్షిస్తామని తెలిపారు ఈ పథకం క్రింద మెదక్ జిల్లాలో 18 వేల మందిని, కరీంనగర్ జిల్లాలో 14 వేల మందిని పరీక్షిస్తారు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 150 లక్షల మంది ప్రజలు కుష్ఠు వ్యాధితో బాధపడుతున్నారని ఈ సంఖ్య భారత్‌లో 40 లక్షలుకాగా రాష్ట్రంలో 7 లక్షల వరకు ఉంది

ఇంజనీర్ల నిరసన హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 2 (నవవార్త) గత 8రోజులుగా కొనసాగిస్తున్న తమ నిరాహార దీక్షను ప్రభుత్వం గుర్తించి తమ న్యాయమైన కోర్కెలను మన్నించకపోతే ఆగస్ట్ 15 నుంచి నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తామని రాష్ట్ర అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్ ఆర్ బ్రహ్మానందం ఒక ప్రకటనలో హెచ్చరించారు

బచావత్ సిఫార్సుల అమలుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 2 జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కొరకు ఏర్పాటైన బచావత్ వేతన సంఘం సిఫార్సులను అమలుపరిచే నోటిఫికేషన్లను వెంటనే జారీ చేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ పి ఆర్ కుమార్ మంగళం లోక్‌సభలో కోరారు

ఆయుధ వ్యాపారంలో చైనా ముందంజ

న్యూయార్క్, ఆగస్టు 2 మూడవ ప్రపంచదేశాలకు చైనా విక్రయించే ఆయుధాలలో 90 శాతం పాకిస్తాన్, ఇతర ఆసియా దేశాలు కొనుగోలు చేస్తున్నాయని ఒక అమెరికా పరిశోధనలో తేలింది ఈ దేశాలు చాలావరకు సోవియట్ రష్యా, అమెరికాలనుండి ఆయుధాలు కొనుగోలు చేస్తుండేవి

మూడవ ప్రపంచ దేశాలకు అమెరికా చేసిన ఆయుధ అమ్మకాలు గత ఏడాదిలో విపరీతంగా పెరిగిపోయి, దాదాపు సోవియట్ అమ్మకాలతో సమానమైందని న్యూయార్క్ టైమ్ పత్రిక తెలిపింది మూడవ ప్రపంచ దేశాలకు మాస్కో 99 బిలియన్ డాలర్ల విలువచేసే ఆయుధాలు అమ్మగా, వాషింగ్టన్ 92 బిలియన్ డాలర్ల విలువచేసే ఆయుధాలు, చైనా, ఫ్రాన్స్ దేశాలు ఒక్కొక్క దేశం 31 బిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాలు విక్రయించినట్లు ఆ పత్రిక తెలిపింది

సాంప్రదాయంగా కొనుగోలు చేస్తున్న దేశాలు కొత్తగా ఆర్డర్లు ఇవ్వడంవల్ల 19 బిలియన్ డాలర్ల విలువచేసే నలభై ఎఫ్ - 16 విమానాలను, క్షిపణులను కొనుగోలు చేయడానికి కువాట్‌తో ఒప్పందం కుదరటం వల్ల అమెరికా ఆయుధ అమ్మకాలు పెరిగాయని ఆ పత్రిక తెలిపింది

గత నాలుగు సంవత్సరాలలో మూడవ ప్రపంచదేశాలు కొనుగోలు చేసిన ఆయుధాలలో అధికభాగం పశ్చిమ ఆసియా కొనుగోలు చేసిందని ఆ పత్రిక వెల్లడించింది. మూడవ ప్రపంచదేశాలకు చైనా విక్రయించే ఆయుధాలలో 90 శాతం ఆయుధాలను ఇరాన్, ఇరాక్‌తోసహా పశ్చిమ ఆసియా, దక్షిణ ఆసియా దేశాలు కొనుగోలు చేస్తున్నాయి

ఆయుధ సరఫరాలో చైనా వేగం పుంజుకుంటున్నదని బ్రిటన్, ఇటలీ, పశ్చిమ జర్మనీ దేశాలు ఉమ్మడిగా 1985-88 మధ్య కాలంలో సరఫరా చేసిన ఆయుధాలకంటే ఎక్కువ ఆయుధాలను సరఫరా చేస్తోందని ఆ పత్రిక వెల్లడించింది.

ఆంధ్రపత్రిక వారి నవవనితా పక్షపత్రిక

కలువపూల జూలై 16-31

ఈ సంచికలో...

కథలు:-
- మా ఆవిడ రచయిత్రి
- సుందర సుందర కథ
- చదువు

సీరియల్స్:-
- నన్ను వెళ్ళిపోనీరా
- కడలి అంచున
- పవిత్ర

శీర్షికలు:-
- వెల్లుల్లి కాన్సర్‌ను నివారిస్తుంది
- చిన్నారి చిలిపి పనులు
- కొత్త కోడలు ఎలా వుండాలి?
- మహిళావికాసం
- ఇంటికి అందం పర్నిచర్
- రాగులతో కమ్మని రుచులు
- అందంగా అంటే ఎలా వుండాలి
- పెళ్ళికి తాళిబొట్టు అవసరమా?
- టి ఏ కబుర్లు
- రాజపలం

- గోడలకి అందాలు
- ప్రథమ ఫుట్‌బాల్ రిపోర్ట్
- అందంగా అంటే ఎలా వుండాలి (రు 250/-లు బహుమతి వ్యాసం)
- బరువు ఎత్తుల పట్టిక
- విద్యామంత్రి శ్రీమతి ఎర్నేని సీతాదేవితో యింటర్వ్యూ
- అందాల ఎర్రగులాబీ
- గర్భస్థ శిశువులపైతల్లి అలవాట్ల ప్రభావం
- తాపీమేస్త్రీ కొండపాటి కొండమ్మతో

చందా రేట్లు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
3 నెలలు	21-00	22-50
6 నెలలు	42-00	45-00
1సంవత్సరం	84-00	90-00



విద్యామంత్రి శ్రీతాదేవితో యింటర్వ్యూ

పెళ్ళికి తాళిబొట్టు అవసరమా?